జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 27 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 172 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షిణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:06 AM , సూర్యాస్తమయం : 06:41 PM. దిన ఆనందాది యోగము : వజ్ర యోగము , ఫలితము:దృఢ సంకల్పముతో కార్యజయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

కాళేశ్వరం కమిషన్‌పై చర్చించే అవకాశం

హైదరాబాద్,ఆగస్ట్26(ప్రజాజ్యోతి): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అంతకు ముందు రోజు అంటే 29వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో స్థానిక

మిగతా 12 లో..

పాఠకులకు, ప్రకటనకర్తలకు , శ్రేయోభిలాషులకు




నేడు వినాయక చవితి సందర్భంగా పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు(గురువారం) సంచిక వెలువడదు. పునర్దర్శనం శుక్రవారం.

## గవర్నర్లకు విచక్షణాధికారం

**ఆర్థిక బిల్లులను కూడా అడ్డుకోవచ్చు**
**ఇది సమస్యాత్మ అంశమని సుప్రీం అభిప్రాయం**

న్యూఢిల్లీ,ఆగస్ట్26 (ప్రజాజ్యోతి): గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ అంశం కొంత సమస్యాత్మకమనేనని

మిగతా 12 లో..

## స్థానిక ఎన్నికలపై కసరత్తు

**ఓటర్ల జాబితా విడుదలకు ఈసీ నోటిఫికేషన్**
**28లోపు ముసాయిదా జాబితా ప్రకటన**

హైదరాబాద్, ఆగస్ట్26(ప్రజాజ్యోతి): తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్

మిగతా 12 లో..

# భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు

## నేటి నుంచే అమల్లోకిరానున్న ట్రంప్ ఆదేశాలు

## సవాళ్లకు సిద్ధంగా ఉన్నామన్న ఆర్‌బిఐ



వాషింగ్టన్,ఆగస్ట్26(ప్రజాజ్యోతి): భారతీయ ఎగుమతులపై 50 శాతం సుంకాలు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ సర్కార్.. రష్యా చమురు కొనుగోళ్లను సాకుగా చూపి భారత్‌పై మరో 25 శాతం టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 6న ఈ ఎగ్జిటీవ్ ఆర్డర్‌పై 14329పై సంతకం చేసిన ట్రంప్..ఈ నెల 27 నుంచి 50 శాతం టారిఫ్‌లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. దీంతో తాజాగా 25 అదనపు సుంకాలపై అమెరికా అధికారికంగా బహిరంగ నోటీసులు జారీ చేసింది. భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై కొత్త సుంకాలు ఆగస్టు 27

మిగతా 2 లో..

# భాగ్యనగరంలో ఉత్సవాలకు ప్రత్యేకత

## ఖైరతాబాద్ గణపతికి పెరుగుతున్న ఆదరణ

## వేలంలో బాలాపూర్ లడ్డూ ప్రత్యేకం



హైదరాబాద్,ఆగస్ట్26(ప్రజాజ్యోతి): గణేశ్ ఉత్సవాల పేరెత్తగానే మహారాష్ట్ర తరవాత హైదరాబాదే గుర్తుకు వస్తుంది. హైదరాబాద్‌లో ఈ ఉత్సవాలకు అంతటి ఘనత ఉంది. భాగ్యనగర గణపతి నవరాత్రి ఉత్సవాలు నగర ప్రజల సామరస్య జీవనానికి, ఐకమత్యకు అద్దం పడతాయి. భాగ్యనగర గణపతి నవరాత్రి ఉత్సవాలు నగర ప్రజల సామరస్య జీవనానికి, ఐకమత్యకు అద్దం పడతాయి. ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించుకునేందుకు ఏటా లక్షల్లో జనం తరలి వస్తారు. ఇక్కడ ఏటా ఓ

మిగతా 2 లో..



## బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర

**పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు**

పాట్నా,ఆగస్ట్26(ప్రజాజ్యోతి): బీహార్ లో ఓటర్ అధికార యాత్ర తిరిగి ప్రారంభమైంది. మంగళవారం బీహార్ లోని సుపాల్ లో సాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కలసి ప్రియాంకగాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా

మిగతా 12 లో..

# కాశ్మీర్‌లో మరోమారు భారీ వర్షాలు

**క్లౌడ్ బరస్ట్‌తో నలుగురు మృతి**

## హిమాచల్‌లో మళ్లీ భారీ వర్షాలు

## ప్రమాదస్థాయిలో బియాస్ నది ప్రవాహం



శ్రీనగర్,ఆగస్ట్26(ప్రజాజ్యోతి): జమ్మూకశ్మీర్ ను భారీ వర్షాలు కుదిపేస్తున్నాయి. స్థానికంగా ఆకస్మిక వరదలు విరుచుకుపడుతున్నాయి. ఈ క్రమంలోనే దోడా జిల్లాలో క్లౌడ్‌బరస్ట్ కారణంగా నలుగురు మృతి చెందారు. కతువా, కిశ్త్‌వాడ్‌లోనూ ఇటువంటి విపత్తులు సంభవించాయి. జమ్మూ రీజియన్‌లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. కతువా, సాంబా, దోడా, జమ్మూ, రాంబన్, కిశ్త్‌వాడ్ జిల్లాల పౌరులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. విపత్కర వాతావరణ పరిస్థితుల కారణంగా విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. భారీ వర్షాలకుతోడు రాంబన్ జిల్లాలోని చందర్‌కోట్, కేలా మోర్, బ్యాటరీ చెష్మా

మిగతా 2 లో..

## ఎలక్ట్రిక్ వాహనరంగంలోకి మారుతి

- తొలి ఇవి- విటారా ఉత్పత్తి ప్రారంభం
- వంద దేశాలకు ఎగుమతి లక్ష్యంగా ఉత్పత్తులు
- గుజరాత్ హన్సల్‌పూర్ ప్లాంట్‌లో ప్రారంభించిన మోడీ



గాంధీనగర్,ఆగస్ట్26(ప్రజాజ్యోతి): భారత ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలకు అందిస్తున్న ప్రోత్సాహంతో అనేక కంపెనీలు భారత అవసరాలతో పాటు- విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఎలక్ట్రిక్ కార్లు, ఈవీ స్కూటర్లను తయారు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మారుతీ సుజుకీ కంపెనీ తయారు చేసిన తొలి మేడిన్ ఇండియా ఎలక్ట్రిక్ కారు విదేశాల్లోనే అమ్మకాలకు సిద్ధం అయ్యింది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతోంది. ఈక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్‌లోని హన్సల్‌పుర్ మారుతీసుజుకీ మోటార్ ప్లాంట్‌లో రెండు కీలక ప్రాజెక్టులు ప్రారంభించారు. మారుతీ సుజుకీ తొలికారు ఇ-విటారాతో పాటు- హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ ఉత్పత్తి చేసే తొలి ప్లాంట్‌కు జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జపాన్ రాయబారి కీచీ ఒనో పాల్గొన్నారు. భారత్ స్వావలంబన సాధించేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు

మిగతా 12 లో..

## ఫోక్సో కేసులో నల్లగొండ కోర్టు సంచలన తీర్పు

**హత్యాచార నిందితుడికి 51ఏళ్ల జైలుశిక్ష**

నల్గొండ,ఆగస్ట్26(ప్రజాజ్యోతి): బాలికపై అత్యాచారం కేసులో నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి 51 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి రోజారమణి తీర్పు వెలువరించారు. బాలికపై

మిగతా 2 లో..

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు**

హైదరాబాద్, ఆగస్ట్26(ప్రజాజ్యోతి): ఉపరితల ఆవర్తన ప్రభావంతో వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉపరితల ఆవర్తనం పశ్చిమ వాయువ్య

మిగతా 2 లో..

## కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల

**ఇచ్చిన హామీలు నిలుపుకోలేక నానా తంటాలు**

- ఓట్ చోరీ అంటూ ప్రజలను అవమానిస్తున్న కాంగ్రెస్
- ఓట్ చోరీ జరిగితే బిజెపి 16 సీట్లు గెలిచేది
- మాది నిజంగానే దేవుళ్ల పార్టీ
- పిసిసి చీఫ్ వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటర్



కరీంనగర్,ఆగస్ట్26(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాగ్దానాలు అమలుకాలేదని, మోసపూరిత హామీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఆ పార్టీకి మళ్లీ అధికారం కలేనని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలని బండి సవాల్ చేశారు. మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన

## సీఎం రేవంత్ రెడ్డిది బజారు భాష

**ప్రజలను మభ్య పెట్టేదకు ఎత్తులు**
**ప్రజలు ఛీత్కరించుకుంటున్నారని గుర్తించాలి**
**మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు మధుసూధనాచారి, జోగు**

హైదరాబాద్,ఆగస్ట్26(ప్రజాజ్యోతి): సీఎం రేవంత్ రెడ్డి బజారు భాషను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి అన్నారు. మంగళవారం తెలంగాణభవన్ లో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. ఫామ్‌హౌజ్‌లో మానవ మృగాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం తీవ్రమైన విషయమన్నారు. కేసీఆర్‌కు, తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని

మిగతా 2 లో..

# సంపాదకీయం

## ప్రకృతి ప్రేమే.. వినాయక పూజ !

భారతీయ సాంప్రదాయాలు, పండగలు అన్నీకూడా ప్రకృతితో ముడిపడి ఉన్నవే. ప్రకృతిని ఆరాధించడం మనజీవితంలో నిత్యకృత్యం. ప్రకృతితో ముడిపడి ఉన్న పంచభూతాలను ఆరాధించడం వేదకాలం నుంచే ఉంది. మట్టితో గణపతులను చేయడం, పూలూపత్రి పెట్టడం, అవన్నీ చెరువులో వేయడం వెనక ప్రకృతి పరమార్థం దాగివుంది. మన పండగలన్నీ ప్రకృతి ఆరాధనతో మమేకమై వుంటాయి. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. వినాయక పూజలో ఉపయోగించే పత్రిలో విశేష ఔషధ గుణాలు ఉన్నాయి. గోరంత పత్రి పెడితే చాలు కొండంత వరాలు గుప్పిస్తాడు. అందుకే వినాయక పూజ అంటే అందరికీ ఇష్టం. వారిని ప్రోత్సహించడం ద్వారా ప్రకృతికి పాటుపడేలా చేయాలి. ఉండ్రాళ్ళ నైవేద్యానికే మహదానందపడిపోతాడు విఘ్నేశ్వరుడు. ఒక్క వినాయకుడికే పత్రిపూజ ఎందుకు చేస్తాం? ఎందుకంటే ఆయన గజముఖుడు కదా! ఏనుగుకు ఇష్టమైనవి ఆకులే కదా! అందుకే ఈ పత్రి పూజ. ఏకవింశతి... అంటే ఇరవైఒక్క రకాల పత్రితో గణేశుణ్ణి పూజిస్తాం. గజాననుడని కీర్తించినా, మూషిక వాహనుడని మొక్కినా, సర్వవిఘ్నాలకు అధినాయకుడని శిరస్సు వంచినా తొలిపూజలు దక్కేదతనికే. అందుకే భాద్రపద శుక్ల చవితి రోజున భక్తి శ్రద్ధలతో వినాయక పూజ చేసుకోవడం పుణ్యప్రదం.. మోక్ష దాయకం! అయితే ప్రకృతిని ఆరాధిస్తున్న మనం..దాని విధ్వంసాన్ని పట్టించుకోవడం లేదు. ప్రకృతి పరిరక్షణ చర్యలను పెద్దగా గుర్తించడం లేదు. దీనినుంచి బయటపడే మార్గాలను ఆలోచించాలి. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. గణపతి అంటే ప్రకృతి ప్రియుడు. ఆయనకు మనం చేసే పూజ అంతా ప్రకృతి ఆరాధన కిందకే వస్తుంది. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్య రహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. మనం పూజించే మారేడు, ఉత్తరేణి వంటివి ఔషధ గుణాలు కలిగి ఉండడం వల్ల వీటిని కాలుష్యం నుంచి కాపాడుతాయి. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటుచేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతి ఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజ నిర్వహిస్తాం. ఇవన్నీ ప్రకృతికి దగ్గరగా ఉండేలా చూడాలి. అలాగే ప్రకృతి పరిరక్షణ ద్వారా పండగల పరమార్థం తెలుసుకోవాలి. గణపతి నవరాత్రుల కోసం ఖర్చు చేసే మొత్తాన్ని ప్రకృతి పరిరక్షణకు ఉపయో గిస్తే కరోనా లాంటి వైరస్‌లు మనలను ఏమీ చేయలేవు. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. నేత్ర, మూత్ర, చర్మ సంబంధమైన రోగాలతోపాటు మరికొన్ని ఇతర వ్యాధులకు మంచి మందుగా పనిచేస్తుందీ పత్రి. అంతేకాక ఆ పత్రి నుంచి వెలువడే సుగంధాన్ని పీల్చడం వల్ల కూడా స్వస్థత చేకూరుతుంది. పత్రిని మనం చేత్తో ముట్టుకోవడం వల్ల అందులో ఉండే వృక్ష సంబంధ రసాయన పదార్థాలు కావలసిన మోతాదులో చర్మం ద్వారా మన శరీరం లోకి శోషణం చెంది ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. తొమ్మిది రోజుల తర్వాత వినాయకుణ్ణి బావుల్లో, నదుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఇలా ఎందుకు చేయడం అంటే కలుషితమైన ఆ నీటిని శుభ్రం చేయడానికి ఈ 21 పత్రాలు ఉపయోగపడతాయట. అందుకే తొమ్మిది రోజుల పూజ తర్వాత విగ్రహంతో పాటు ఆకులను కూడా నీళ్లలో వదిలేసి వస్తారు. ఇవి ఇరవైమూడు గంటలయ్యాక తమలో ఉన్న ఔషధగుణాల ఆల్కలాయిడ్స్‌ని నీళ్లలోకి వదిలేస్తాయి. దాని వల్ల నీటిలో ఉండే బాక్టీరియా నిర్మూలన జరిగి నీళ్లల్లో ఆక్సిజన శాతం పెరుగుతుంది. వినాయక పూజ వల్ల మనకు విఘ్నాలు తొలగి అనుకున్న పనులన్నీ చక్కగా జరుగుతాయి. పిల్లలకు పత్రి సేకరణ వల్ల వృక్ష విజ్ఞానంతో పాటు వినోదం, పర్యావరణం పట్ల స్నేహభావం కలుగుతాయి. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్యరహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటు చేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతిఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. వీటిని మట్టితో తయారుచేస్తేనే మన పర్యావరణం కాపాడకున్నవారం అవుతాం. ఇటీవల కొంతకాలంగా విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ప్యారిస్, రసాయనాలు కలిగిన రంగులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. వినాయక నిమజ్జనంతో ఈ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చెరువులు, కుంటలు, తటాకాలు, బావులు, నదులకు పర్యావరణ నష్టం జరుగుతోంది. ఈ జలాల్లో నివసించే అనేక జీవకోటి మనుగడకు విఘాతం ఏర్పడుతోంది. అలాగే నీరు కలుషితం అవుతోంది. దీంతో మళ్లీ ఇది వాడడానికి వీలు లేకుండా హైదారాబాద్ హుస్సేన్ సాగర్‌లా కాలుష్య కాసారంగా మారుతున్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను వాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. మట్టి గణపతులను తయారుచేయడం ద్వారా కొంతయినా పర్యావరణం కాపాడుకోగలం. ఇంట్లో పూజించే చిన్న చిన్న వినాయక విగ్రహాలను పూర్తిగా మట్టితో తయారుచేస్తే అవి పర్యావరణహితంగా వుంటాయి. నీటిలో సులభంగా కరిగిపోతాయి. ఎలాంటి రంగులను వాడకపోవడంతో నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉండదు. ఇక వీధుల్లో ప్రతిష్టించే పెద్ద విగ్రహాల తయారీలోనూ మట్టినీ, పర్యావరణ హితమైన రంగుల్నీ వాడటం ద్వారా పర్యావరణానికి మేలు చేయొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఇటువంటి విగ్రహాల వల్ల నిమజ్జన సమయంలో జలాలు కలుషితం కావని చెబుతున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఈ వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా స్వచ్ఛమైన ప్రకృతి కోసం కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. పెద్ద పెద్ద చెరువులూ, తటాకాలూ, కుంటల్లో వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేసి పర్యావరణాన్ని దెబ్బతీయకుండా చేస్తే అంతకు మించిన పర్యావరణపరిరక్షణ మరోటి ఉండదు.

# భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు

మొదటిపేజీ తరువాయి..

తెల్లవారుజాము 12.01 గంటల నుంచే అమల్లోకి వస్తాయని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ద్వారా హోమ్‌లాండ్ ఆఫ్ సెక్యూరిటీ- విడుదల చేసిన నోటీసుల్లో పేర్కొంది. ఇదిలావుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన అధిక సుంకాల్లో మొత్తం ఎగుమతిదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతుంటే.. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాత్రం టారిఫ్‌ల ప్రభావంపై మాట్లాడారు. యుఎస్ విధించిన 50 శాతం టారిఫ్‌లు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. యుఎస్ టారిఫ్‌లు దేశీయ ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తే ఆర్‌బిఐ తగిన విధాన చర్యలతో స్పందిస్తుందన్నారు. మేము బ్యాంకింగ్ రంగానికి తగినంత నగదు లభ్యతను అందించాము. ముఖ్యంగా ఎక్కువగా ప్రభావితమైన రంగాలకు మద్దతును ఇవ్వడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము. ఆర్‌బిఐ ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తూనే మరోవైపు ఆర్థిక వృద్ధిపై దృష్టి కోల్పోలేదని మల్హోత్ర అన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిది బజారు భాష

మొదటిపేజీ తరువాయి..

మధుసూదనాచారి డిమాండ్ చేశారు. అహింస పద్ధతుల్లో తెలంగాణ తెచ్చిన మరో గాంధీ కేసీఆర్ అని అన్నారు. మృగత్వానికి ప్రతిరూపాలు కాంగ్రెస్ పాలకులే అని చెప్పారు. ఎమర్జెన్సీ పెట్టి ప్రజలతో హాహాకారాలు చేయించిన ఇందిరాగాంధీ మృగత్వానికి ప్రతీక అన్నారు. నాడు ఢిల్లీలో టర్క్‌మెన్ గేట్ దగ్గర వెలాది పేదల ఇండ్లు కూల్చిన మృగత్వం కాంగ్రెస్ పార్టీ సొంతమని విమర్శించారు. 1969 ఉద్యమంలో వందలాది మందిని పొట్టన పెట్టు-కున్న మృగత్వం కాంగ్రెస్ పార్టీదేనని, సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మృగత్వం ఆనవాళ్లను వంట పట్టించుకున్నారని మధుసూదనాచారి విమర్శించారు. హామీలను నెరవేర్చడం చేతగాకనే సీఎం రేవంత్ రెడ్డి పిచ్చి భాష మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణను సువర్ణ తెలంగాణగా మార్చిన కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు సహించరని హెచ్చరించారు. తెలంగాణలో ప్రధాన సమస్యలన్నింటిని కేసీఆర్ పరిష్కరించారని అన్నారు. సీఎం రేవంత్‌కు అధికారంతో ఒళ్ళు




కొవ్వెక్కిందని మధుసూదనాచారి ఆగ్రహం వ్యక్తంచేశారు. అందుకే బలుపు మాటలు మాట్లాడు తున్నారని విమర్శించారు. సీఎం మాటలకు విశ్వసనీయత లేదని అన్నారు. అది నోరా.. మోరా..? అని మండిపడ్డారు. యూరియా ఇవ్వని అసమర్థుడు రేవంత్ రెడ్డి అని చెప్పారు. గతంలో ఏ కాంగ్రెస్ సీఎం ఇంత నీచమైన భాష మాట్లాడలేదన్నారు. రేవంత్ రెడ్డి ఓయూను స్టాన్‌ఫర్డ్, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ-లు చేస్తాననడం హాస్యాస్పదమన్నారు. ప్రజలను క్షోభ పెడుతూ రేవంత్ మాయమాటలు చెబుతున్నారని మధుసూదనాచారి మండిపడ్డారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వంద సీట్లు- గెలుస్తామంటున్నాడని, ముందుగా పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి గెలిపించుకోవాలి సవాల్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోతే సీఎం రేవంత్ రెడ్డికి రాజకీయ సమాధి తప్పదని హెచ్చరించారు. ప్రగతి భవన్ కంచెలు తీశామని చెబుతూ ఓయూలో కంచెలు ఎందుకు ఏర్పాటు చేశావని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సీఎం పోస్టుకు గౌరవం పెంచేలా మాట్లాడాలని, పిచ్చి వాగుడు వాగితే ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రవర్తన ఏమాత్రం బాగలేదని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి జోగు రామన్న విమర్శించారు. రేవంత్ రెడ్డి ఎక్కడికి వెళ్లినా కాళేశ్వరం పాట పాడుతున్నారని మండిపడ్డారు. విద్యార్థుల దగ్గరకు వెళ్లి కూడా కేసీఆర్ గురించి మాట్లాడుతున్నారని, నిత్యం కేసీఆర్‌ను తలుచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ప్రవర్తన వల్ల రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటు-ందని జోగు రామన్న మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో కట్టిన భవనాలకు రేవంత్ రెడ్డి రిబ్బన్ కట్ చేస్తున్నారని, ఆయన కొత్తగా చేసిన అభివృద్ధి ఏమీ ఏమీ లేదని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా విఫలమయ్యారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

# కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల

మొదటిపేజీ తరువాయి..

సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఓట్ల చోరీ అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 30 ఏళ్లుగా తాను ప్రజాప్రతినిధిగా ఉన్నానని చెప్పారు. వార్డు మెంబర్ కానివాళ్లు కూడా విమర్శించడం సరికాదన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. దొంగ ఓట్లు- అంటూ కాంగ్రెస్ నేతలు చేసే దుష్ప్రచారం ప్రజలను అవమానించడమేనని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీలకు ఒక్క పైసా అయినా ఇచ్చిందా? కేంద్రం నిధులు ఇస్తుందనే ఇప్పుడు స్థానిక ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు రాత్రిపూట యాత్రలు చేయడం ఏమిటో అర్థం కావడం లేదు. కరీంనగర్‌లో ప్రతి ఓటూ పరిశీలించి దొంగ ఓట్ల తీసేయాలి. రెండు చోట్ల ఓటు- వేయడం ఎవరికైనా సాధ్యమా?అవగాహన లేకుండా ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. పీసీసీ అధ్యక్షుడు ఓట్ల చోరీ గురించి కాకుండా సీట్ల చోరీ గురించి మాట్లాడాలి. రొహింగ్యాల విషయంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు. దేశం ముఖ్యమా? ఓటు- బ్యాంకు ముఖ్యమా? అప్పుడు భారత రాష్ట్ర సమితి.. ఇప్పుడు కాంగ్రెస్.. రెండూ అదే తరహా రాజకీయాలు చేస్తున్నాయని బండి సంజయ్ విమర్శించారు. ప్రజలను కలవకుండా రాత్రి పూట యాత్రలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. టీ-పీసీసీ చీఫ్ ఒక గజినీ.. ఆయనను ఎవరైనా గుర్తు పడతారా అని ప్రశ్నించారు. మహేష్ గౌడ్ వార్డు మెంబర్‌గా కూడా గెలిచావా అని బండి సంజయ్ నిలదీశారు. తెలంగాణలో ఓటు- చోరీ జరిగితే.. కాంగ్రెస్ ఎనిమిది ఎంపీ సీట్లు కూడా తామే గెలిచే వాళ్లమని చెప్పుకొచ్చారు. ప్రజల ఓట్లతో మహేష్ గౌడ్ ఒక్కసారైనా గెలవాలని ఛాలెంజ్ చేశారు. కర్ణాటక, తెలంగాణలో మీరెలా గెలిచారని ప్రశ్నించారు. టీపీసీసీ చీఫ్ బీఆర్ఎస్ మనిషి అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆయనకు సెక్యూరిటీ- కావాలని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఓటు- చోరీ జరిగిందని ప్రజలను మహేష్ గౌడ్ అవమానిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలే ఓట్ల బిచ్చగాళ్లు అని విమర్శించారు. టోపీలు పెట్టుకుని ఓట్ల కోసం వెళ్లేది కాంగ్రెస్ నేతలే అని ఆక్షేపించారు. రోహింగ్యాలు వచ్చింది కాంగ్రెస్ హయాంలోనేనని బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కేంద్రం నిధుల కోసమే ఇప్పుడు స్థానిక ఎన్నికలు జరుగుతాయని బండిసంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పంచాయితీలకు ఒక్క పైసా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. 6 గ్యారెంటీలపై ప్రజలు కొట్టేట్లు ఉన్నారని, కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. కరీంనగర్ లో ఒక్కో మైనార్టీ ఇంట్లో 200 ఓట్లున్నాయని పేర్కొన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ లో అధికారం ఎలా వచ్చిందని బండి ప్రశ్నించారు. ఎన్నికలున్నా.. లేకున్నా హిందూ ధర్మం కోసం నిలబెడతాం అని స్పష్టం చేశారు. భైంసాలో హిందువుల ఇళ్లు తగలబెట్టినప్పుడు వాళ్లెక్కడికి వెళ్లారని నిలదీశారు. తమది దేవుళ్ల పార్టీ అని మీది బిచ్చపు బతుకు అని ఎద్దేవా చేశారు. సనాతన ధర్మం కోసం బిజెపి నిలబడుతుందని, యుపిఎ హయాంలోనే రోహింగ్యాలు దేశంలోకి వచ్చారని తెలిపారు. కరీంనగర్ లో హిందూ ఓటు- ద్వారానే గెలిచానని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# భాగ్యనగరంలో ఉత్సవాలకు ప్రత్యేకత

మొదటిపేజీ తరువాయి..

రకమైన వినాయకుడి ప్రతిమను తయారు చేస్తున్నారు. మట్టి గణపతికి ప్రాధాన్యం పెరిగింది. బాలాపూర్ లడ్డూ వేలానికి ప్రతీక. ఇలా అనేక ప్రత్యేకతలు వినాయక ఉత్సవాల్లో ఉన్నాయి. నిమజ్జనం కూడా జంటనగరాల్లో బహుళ ప్రాచుర్యం పొందింది. హైదరాబాద్‌లోని కొన్ని వినాయక మండపాలలో లంబోదరుడి లడ్డూ ప్రసాదాన్ని కొందరు ముస్లిం, క్రిష్టియన్లు వేలంపాట ద్వారా దక్కించుకోవడం అందుకు తార్కాణం. అంతేకాదు, చార్మినార్ తదితర ప్రాంతాలలో గణపతి శోభాయాత్ర సమయంలో కొందరు ముస్లింలు ఎదురెళ్లి భక్తులకు మంచినీరు అందించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టిన సందర్భాలెన్నో. రాజా బహద్దుర్ వేంకటరామారెడ్డి హైదరాబాద్ కొత్వాల్‌గా బాధ్యతలు నిర్వర్తి స్తున్న సమయంలో గణపతి శోభాయాత్రలో చిన్నపాటి సమస్య తలెత్తింది. ఆ సమయంలో ఒక ఉన్నత పోలీసు అధికారిగా ఆయన అనుసరించిన వ్యూహం నేటి పోలీసులకూ ఆదర్శనీయం. గణపతి నిమజ్జనం సమయంలో కొందరు పోలీసులే భక్తులతో గొడవపెట్టు కున్నారు. దాంతో, ఊరేగింపు నడిరోడ్డుపై నిలిచింది. భక్తులు వినాయకుడి శోభాయాత్ర పల్లకిని నడిరోడ్డుపై దింపేశారు. ఆ సంగతి తెలిసి హుటాహుటిన సంఘట నా స్థలానికి చేరుకున్న కొత్వాల్, సమస్యకు



కారణమైన పోలీసు జవానులను మందలించారు. అయినా భక్తులు వాదులాట ఆపలేదు. దాంతో వేంకటరామారెడ్డి స్వయంగా వినాయకుని ఊరేగింపు పల్లకిని భుజానికెత్తుకోబోయారు. అప్పుడుగానీ పరిస్థితి సద్దుమణగలేదు. నిమజ్జనం ప్రశాంతంగా సాగింది. ఆ సంఘటన తాలూకూ విషయాలు కొత్వాల్ వేంకటరామారెడ్డి జీవిత చరిత్ర ద్వారా తెలుస్తాయి. నగరంలో వినాయకచవితి జోష్ నెలకొంది. రోడ్ల నిండుగా విగ్రహాలు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. ఖైరతాబాద్ మహాగణపతి విగ్రహం వద్ద ఏర్పాట్లు పూర్తి కావచ్చాయి. భాగ్యనగరంలో గణేశ్ ఉత్సవాలు తొలిసారిగా పాతబస్తీలోని శాలిబండ ప్రాంతంలో ప్రారంభ మయ్యాయి. కులమతాలకతీతంగా అందరూ కలిసి గణపతి మండపాలను నెలకొల్పడం, తద్వారా రాజకీయ చర్చలు, స్వాతంత్య స్ఫూర్తిని యువతలో ప్రేరేపించే సభలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించే క్రతువుకు శ్రీకారం జరిగింది. పిల్లలు, పెద్దలు, మహిళలు, పురుషులు, ధనిక, పేద తేడా లేకుండా అందరూ ఆ కార్యక్రమాలు చూసేందుకు పెద్ద ఎత్తున మండపాల వైపు తరలి వస్తారు. ప్రారంభంలో శాలిబండ నుంచి నగరంలో మరికొన్ని ప్రాంతాలకు గణేశ్ ఉత్సవాలు విస్తృతమయ్యాయి. తొమ్మిది రోజుల పాటూ రోజూ సాయంత్రం వేళ సాంస్కృతిక కార్యక్రమాలు జరిపించేవారు.

# కాశ్మీర్‌లో మరోమారు భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

వద్ద కొండచరియలు విరిగిపడటంతో.. ముందు జాగ్రత్త చర్యగా జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను నిలిపేశారు. వరదల ధాటికి కిశ్త్‌వాడ్, డొడా, రాజౌరీ జిల్లాల్లో పలు ఇళ్లు ధ్వంసమయ్యాయి. చీనాబ్, తావి, రావి తదితర నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. ఈ నెల 27వరకు క్లౌడ్ బరస్ట్‌లు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ముప్పు పొంచి ఉన్న ప్రాంతాల్లో సహాయక బృందాలను అప్రమత్తం చేసినట్లు- తెలిపారు. జమ్మూకశ్మీర్ అంతటా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంగలు పొంగుతున్నాయి. తావి, రావి వంటి ప్రధాన నదులు ప్రమాదస్థాయికి మించి ప్రవహిస్తున్నాయి. దోడా జిల్లాలో మంగళవారం నాడు మెరుపు వరదల కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. పదికి పైగా ఇళ్లు దెబ్బతిన్నాయి. జమ్మూలోని కథువా, సాంబ, దోడా, జమ్మూ, రాంబాన్, కిష్త్వార్ జిల్లాలతో సహా పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. వాతావరణ ప్రతికూలత దృష్ట్యా జమ్మూ డివిజన్‌లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు- పాఠశాలలను మూసివేశారు. కొండచరియలు విరిగిపడుతుండటంతో ముందుజాగ్రత్త చర్యగా జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారి వెంబడి రాకపోకలను నిలిపివేశారు. దోదాలోని కీలకమైన రోడ్డు కొట్టు-కుపోయింది. తావి నది పొంగి పొర్లుతోంది. పలు నదులు ఇప్పటికే ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తున్నట్టు- అధికారులు తెలిపారు. జమ్మూ ప్రాంతంలో ఫ్లడ్ అలర్ట్ ప్రకటించారు. ప్రజలు నదీ ప్రవాహాలు, కొండచరియలు విరిగిపడే ప్రదేశాలకు దూరంగా ఉండాలని సూచించారు. కాగా, కథువా జిల్లాలో గత 24 గంటల్లో అత్యధికంగా 155.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దోడాలోని బదెర్వాహ్ 99.9 మి.మీ., జమ్మూలో 81.5 మి.మీ., కాత్రాలో 68.9 మి.మీ. వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ తెలిపింది. ఎత్తైన ప్రాంతాల్లో క్లౌడ్‌బరస్ట్‌లు, మెరుపు వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని అధికారులు



హెచ్చరికలు జారీ చేశారు. కశ్మీర్‌లోని సదరన్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతుండగా, జీలం నదిలో ప్రవాహం పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతానికి ఫ్లడ్ అలర్ట్ ప్రకటించలేదు. సెంట్రల్ కశ్మీర్‌లో చెదురుమదురు వర్షాలు పడుతుండగా, నార్త్ కశ్మీర్‌లో ఓ మోస్తరు వర్షాలు పడుతున్నాయి. ఈ క్రమంలో జమ్మూకశ్మీర్‌లో పలు నదుల్లో నీటిమట్టం పెరుగుతుండటంతో ప్రభుత్వ యంత్రాంగం పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. హెల్ప్‌లైన్ మెంబర్లను జారీ చేసింది. హిమాచల్ ప్రదేశ్ పై మళ్లీ ప్రకృతి తన ప్రకోపాన్ని చూపించింది. తీవ్ర స్థాయి వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడ్డాయి. భారీ వరదల వల్ల కిరాట్పూర్-మనాలీ జాతీయ హైవేపై నష్టం జరిగింది. దీంతో మండీ, మనాలీ లో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల .. బియాస్ నది ఉప్పొంగుతున్నది. దాని ఉప నదులు కూడా ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో అత్యవసర సహాయక చర్యలు చేపడుతున్నారు. జాతీయ రహదారి పలు ప్రదేశాల్లో బ్లాక్ అయ్యింది. మనాలీ సమీపంలో ఉన్న బిందు ధంక్ వద్ద బియాస్ నది వరద నీటికి జాతీయ హైవే కొట్టుకుపోయింది. దీంతో మనాలి పర్యాటక కేంద్రానికి రాకపోకలు తెగిపోయాయి. మనాలీలో నది సమీపంలో ఉన్న ఓ హోటల్.. ఆ వరదలో కొట్టుకుపోయింది. మండి, కులు ప్రాంతాల్లో డేంజర్ మార్క్ దాటి నది ప్రవాహిస్తున్నది. లోతట్టు- ప్రాంతాల్లో జీవిస్తున్న వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నది. బహంగ్, అలూ గ్రౌండ్ ప్రాంతాల నుంచి జనాలను తరలిస్తున్నారు. మరో 24 గంటల పాటు- నది సమీపానికి వెళ్లవద్దు అని పర్యాటకులకు అధికారులు హెచ్చరిక చేశారు.

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

మొదటిపేజీ తరువాయి..

దిశలో కదిలి ఉత్తర ఒడిశా దాని సమీపంలోని చత్తీస్‌గఢ్‌ల మీదుగా కదిలే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే రెండు రోజుల్లో అల్పపీడనం మరింత బలపడే అవకాశం ఉందని వివరించింది. తెలంగాణతో పాటు- ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు కురువనున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, విశాఖ, అల్లూరి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురువనున్నాయి. కాకినాడ, పోలవరం, ఏలూరులో భారీ వర్షాలు, ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

## ఫోక్సో కేసులో నల్లగొండ కోర్టు సంచలన తీర్పు

మొదటిపేజీ తరువాయి..

అత్యాచారానికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై 2021లో తిప్పర్తి పీఎస్‌లో మహ్మద్ ఖయ్యూమ్ అనే వ్యక్తిపై పోక్సో కేసు నమోదైంది. 2022 నుంచి జిల్లా కోర్టులో వాదనలు కొనసాగగా.. తాజాగా తీర్పు వెల్లడైంది. అంతేకాదు.. 85 వేలు జరిమానా విధిస్తూ బాధితురాలికి 7 లక్షల పరిహారం అందించాలని నల్గొండ జిల్లా కోర్టు ఆదేశించింది. నల్గొండ జిల్లా తిప్పర్తి మండలానికి చెందిన బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడు ఖయ్యూంకి ఈ కఠిన కారాగార శిక్షను కోర్టు విధించింది. తిప్పర్తి గ్రామం, మండలానికి చెందిన నిందితుడు ఖయ్యూంను ఎస్సీ ఎస్టీ కోర్ట్ జడ్జి రోజా రమణి దోషిగా తేల్చారు. నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో బలమైన సాక్ష్యాధారాలను తిప్పర్తి ఎస్ఐ శంకర్ దాఖలు చేశారు. జడ్జి రోజా రమణి ఈ తరహా తీర్పును వెలువరించడం ఈ నెలలో ఇది రెండోసారి. బాలికను అత్యాచారం చంపేసిన వ్యక్తికి నల్గొండ పోక్సో కోర్టు ఉరి శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 2013లో ఈ ఘటన జరిగింది. నల్గొండ హైదర్ఖాన్ గూడలోని ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న 11 ఏండ్ల బాలికపై మాన్యం చెల్కకు చెందిన మహ్మద్ ముక్రం అత్యాచారం చేశాడు. రేప్ చేసిన విషయం ఎక్కడ బయటపడుతుందో అన్న భయంతో బాలిక మెడకు చున్నీ బిగించి హత్య చేశాడు. తర్వాత డెడ్ బాడీని డ్రైనేజీలో పడేశాడు. ఈ ఘటన 2013, ఏప్రిల్ 28న జరిగింది. బాలిక కనిపించకపోవడంతో పేరెంట్స్ నల్గొండ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశాక విచారించిన పోలీసులు.. 2015లో చార్జిషీట్ దాఖలు చేశారు. పదేండ్ల పాటు- సుదీర్ఘ వాదనలు, వాయిదాలు కొనసాగాయి. నిందితుడు ముక్రంను పోక్సో కోర్టు దోషిగా తేల్చింది. దీంతో నిందితుడు ముక్రంకు ఉరిశిక్ష విధిస్తూ పోక్సో కోర్టు ఇన్ ఛార్జి జడ్జి జస్టిస్ రోజా రమణి తీర్పు వెలువరించారు. దీంతో పాటు- రూ.1.10 లక్షల జరిమానా విధించారు. బాలిక ఫ్యామిలీకి రూ.10 లక్షలు పరిహారం అందించాలని తీర్పులో పేర్కొన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎంపీడీవో



**జన్నారం, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి) :** జన్నారం మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఆశ్రమ పాఠశాలను మంగళ వారం రోజున ఎంపీడీవో ఉమర్ షరీఫ్ పొనకల్ పంచాయతీ కార్య దర్శి రేగొండ రాహుల్ గుప్తాతో కలిసి సందర్శించారు. వంట గదిని, భోజనాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించా లని, వంట గదిని శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వర్షాలు కురుస్తున్నందున పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా మదర్ థెరిస్సా 115వ జయంతి



**వాంకిడి, ఆగస్టు 26(ప్రజాజ్యోతి) :** వాంకిడి మండల కేంద్రంలోని మానవతావాది నోబెల్ శాంతి పురస్కార గ్రహీత, భారతరత్న మదర్ తెరిసా 115వ జయంతిని వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మదర్ థెరిస్సా భారత దేశంలోని నిస్సాయులకు చేసిన సేవలను కొనియాడారు.ఆమె సేవలను గుర్తించిన ప్రపంచ దేశాలు ఆమెకు 1979 సంవత్సరానికి గాను నోబెల్ శాంతి పురస్కారం అంద చేశాయని,అనంతరం భారత దేశంలో దేశ అత్యున్నత పురస్కారం అయినటువంటి భారతరత్న ను ఆమె అందుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కర్, బౌద్ధ మత గురు బంతే భరద్వాజ్, అంబేద్కర్ సంఘం కార్యదర్శి ప్రతాప్ రాంటెకే,సిద్ధార్థ యువజన సంఘం మాజీ అధ్యక్షులు దుర్గం దీపక్,దుర్గం మనోజ్, చునార్కర్ లడ్డు,స్వాగత్, దుర్గే,రమేష్ జాడే, ముంజం అన్నారావు, నూతన్,ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

## మితిమీరిన రాజకీయ జోక్యంతో ప్రమాదంలో సింగరేణి భవిష్యత్తు

- లాభాల్లో 35శాతం వాటాను వెంటనే చెల్లించాలి
- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య



**మంచిర్యాల, 26, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** మితిమీరిన రాజకీయ జోక్యంతో సింగరేణి భవిష్యత్తు ప్రమాదంలో పడిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు . సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మంగళవారం ఏరియాలోని ఎస్ ఆర్ పి - 3 గనిలో ఏర్పాటుచేసిన గేట్ మీటింగ్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ, గత రాష్ట్ర ప్రభుత్వం వల్ల సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని ఇప్పుడున్న ప్రభుత్వం కూడా రాజకీయ జోక్యాన్ని కొనసాగిస్తుందని, దీనివల్ల సింగరేణి సంస్థ యొక్క నిధులన్నీ దుర్వినియోగం అవుతున్నాయి అన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ జోక్యం వల్ల సింగరేణికి 27వేల కోట్ల రూపాయల బకాయిలు పడిందని, ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం అవి చెల్లించకపోగా అదనంగా మరో 15వేల కోట్ల రూపాయలు బకాయిలు చేసి రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకి దాదాపు 42 వేల కోట్ల రూపాయల బకాయిలు ఉంచుకున్నారు. ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం కూడా బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలనే అవలంబిస్తుందని దీనివల్ల సింగరేణి సంస్థకు తీవ్ర నష్టమన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘంగా గెలిచిన ఏఐటీయూసీ సమస్యలు పరిష్కారంలో వైఫల్యం చెందుతుందని ఆరోపిస్తున్న ఐఎన్టియుసి నాయకులు వారి ప్రభుత్వమే అని చెప్పుకొని తిరుగుతున్నారని,నిజంగా వారికి కార్మికులపై, సంస్థపై చిత్తశుద్ధి ఉంటే బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించేలా చెప్పించాలని ఎందుకు ప్రయత్నాలు చేయడం లేదని ప్రశ్నించారు. గత 5 సంవత్సరాలుగా సింగరేణిలో జరగని స్ట్రక్చర్ సమావేశాలను ఏఐటియుసి గెలిచిన తర్వాత ఎటువంటి అవినీతికి తావు లేకుండా కార్మికులకు సర్వేస్ జనరల్ మజ్దూర్ పోస్టులను ఇప్పించడం జరిగిందని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రెండు సార్లు స్ట్రక్చర్ సమావేశాలు జరిగాయని అందులో కొన్ని సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం అంగీకరించిందని, వాటికి సంబంధించిన సర్కులర్ లను కూడా జారీ చేయడం జరిగిందన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకై కృషి చేస్తున్నామని, ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు ఒక కోటి 20 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించడానికి ఒప్పించామని, కార్మికుల పిల్లల వయసు 35 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలకు ఉద్యోగాలు ఇప్పించుటకు యాజమాన్యాన్ని ఒప్పించామన్నారు. కార్పొరేట్ ఆసుపత్రిని సింగరేణి యాజమాన్యమే ఏర్పాటు చేసేలా , సొంత ఇంటి పథకం అమలు కొరకై స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించుటకై సిబిఎస్ ఈ సిలబస్ తో కూడిన పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని వచ్చే సంవత్సరం నాటికి శ్రీరాంపూర్ లో కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కోల్ ఇండియాలో కార్మికులకు చెల్లిస్తున్న పెర్క్స్ పై ఐటిని యాజమాన్యమే చెల్లించేలా స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావడం జరిగిందని త్వరలో అది అమలయ్యే విధంగా చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా ఈ ఆర్థిక సంవత్సరం సింగరేణి వచ్చిన లాభాలను వెంటనే ప్రకటించి లాభాలలో 35 శాతం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, జీఎం చర్చల కమిటీ ప్రతినిధులు ప్రసాద్ రెడ్డి, సంపత్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ట్రేడ్మెంట్స్ ఇంచార్జ్ సురేష్, పిట్ కార్యదర్శులు మురళీ చౌదరి, మోతే లచ్చన్న, ఆకుల లక్ష్మణ్ ,సోషల్ మీడియా ఇంచార్జ్ జాడి రాజ్ కుమార్, నాయకులు తొటం మల్లేష్, కారుకూరి నాగేష్, సాయిబాబా, కాసిపేట విక్కి, సురేష్, ప్రనిల్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో జాప్యం ఎందుకు?

ఖానాపూర్ మండల స్థాయి అధికారుల సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఐ గోవింద్





**ఖానాపూర్ ఆగస్టు 26(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదోళ్ల సంత ఇంటికలను నెరవేర్చడం కోసం ఇందిరమ్మ ఇళ్లను నియోజకవర్గానికి 3600 చొప్పున కేటాయించబడిం దని నిర్మాణంలోజాప్యం ఎందుకు జరుగుతుందో తెలపాలని ఖానాపూర్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఐ.గోవింద్ అన్నారు మంగళవారం ఖానాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఇద్దరమ్మా ఇళ్ల నిర్మాణ కోసం దశ దిశను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిక్యాల రత్నాకర్ రావు ఎమ్మార్వో సుజాత ఎంఈఓ సంధ్యారాణి మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ గృహ నిర్మాణ శాఖ పిడి రాజేశ్వర్ ఏఈ ఖయ్యూంతో పాటు మండల ప్రత్యేక అధికారి జీవరత్నం ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులనుఎల్ 1 ఎల్2 ఎల్త్రీలుగా విశదీకరించి ప్రభుత్వం ఎంపిక చేయడం జరిగిందని దీనికోసం ప్రత్యేకంగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి లబ్ధిదారుల ఎంపిక అనంతరం మార్కోట్లిచ్చి ఇళ్ల నిర్మాణానికి పూనుకున్నారని తెలిపారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారి తో పాటు ఎంపీడీవో ఎంఆర్ఓలు పట్టణ స్థాయిలో అయితే మున్సిపల్ కమిషనర్లను బాధ్యులుగా పర్యవేక్షించాలని ఆదేశించడం జరిగిందన్నారు అయినా నిర్మాణాల్లో జాప్యం ఎందుకు జరుగుతుంది ఇసుకన ఇటికన సిమెంట్ కంకర లేదా మేస్త్రీల వాళ్ళన ఎలాంటి ఇబ్బందులు తలెత్తి పనులు జరగడం లేదు సంబంధిత గ్రామ పంచాయతీల కార్యదర్శి మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు తెలుసుకొని నివేదిక అందజేయాలని ఆదేశించారు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని ఈ సమస్యల్ని సంబంధిత గృహ నిర్మాణ శాఖ అధికారులతో పాటు నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యేలకు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ప్రత్యేక అధికారి గోవింద్ తెలిపారు మొదటి విడతలో మంజూరైన లబ్ధిదారుల జాబితాలో ఎంతమంది ఉత్సాహంగా ఉన్నారు వివరాలు తెలుసుకొని వాళ్లను ప్రోత్సహించి ఇల్లు పూర్తి చేయడానికి పూనుకోవాలని కార్యదర్శులతో అన్నారు నిర్మాణానికి సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న మండల స్థాయి అధికారులకు తెలిపినట్లైతే వాళ్లు పర్యవేక్షించి లబ్ధిదారుల వెతలను తెలుసుకొని తమకు నివేదిస్తారని గ్రామస్థాయిలో ఇందిరమ్మ కమిటీలతో పాటు కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పనిచేసి ప్రజా ప్రభుత్వం తలపెట్టిన పేదింటి సొంత ఇంటి కళను సాకారం చేయాలని ఆదేశించారు.

# విద్యాభివృద్ధికి "షేర్ ది విజన్ ట్రస్ట్" సహకారం

**దండేపల్లి, ఆగస్టు 26 ప్రజాజ్యోతి :** నిరుపేద పిల్లల విద్యాభివృద్ధికి, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు షేర్ ది విజన్ ట్రస్ట్ చేస్తున్న సేవ అభినందనీయం అని ఎస్సై తహసీనుద్దీన్, ఎంఈఓ దుర్గం చిన్నయ్య అన్నారు. దండేపల్లి మండలంలోని తాళ్లపేట జడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పిల్లలకు స్కూల్ కిట్స్ పంపిణీ చేశారు. షేర్ ద విజన్ అధ్యక్షుడు నారాయణరావు 260 మంది విద్యార్థులకు రూ.1 లక్ష విలువైన స్కూల్ కిట్స్ పంపిణీ చేశారు. సమాజంలో అందరికీ చదువుకునే అవకాశం ఉండాలని అన్నారు. పేదరికం మూలంగా, ఆదరించే వారు లేకపోవడంతో చాలామంది చదువుకు దూరం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాము సంపాదించిన దాంట్లో కొంత పోగుచేసి పేదల విద్యాభివృద్ధికి సహకారం అందించాలని షేర్ ద విజన్ సంస్థను స్థాపించామని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం



అందించాలని కోరారు. చదువుకున్న సమాజంతోనే కుటుంబం దేశం అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఎస్సై తహసినొద్దీన్, %ఖజాం% చిన్నయ్య, డాక్టర్ గుమ్మడి కిరణ్ కుమార్, హెచ్ఎంలు సుదర్శన్, ప్రభాకర్, యూత్ సభ్యులు మహేందర్, రవీందర్, శ్రీనివాస్, అంజి పాల్గొన్నారు.

# ప్రజలందరు సరి అయిన వైద్య చికిత్సల పట్ల అవగాహన కలిగిఉండాలి

- మంచిర్యాల హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ సర్జన్ డాక్టర్ ప్రకాష్
- కొమరం భీమ్ ఆసిఫాబాద్ కు చెందిన 24 ఏళ్ల రోగి ఎలుములకు పవన్ కుమార్ విజయవంతంగా సయాటిక నరాల శాస్త్ర చికిత్స
- సంక్రిష్టమైన సయాటిక నరాల శాస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించి పనికి రావన్న కాళ్ళకు స్పర్శను అందించి నడక వచ్చేల చేసిన అరుదైన సంఘటన






**మంచిర్యాల, 26, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** ప్రజలందరు సరి అయిన వైద్య చికిత్సల పట్ల అవగాహన కలిగిఉండాలని , హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ లో సంక్రిష్టమైన సయాటిక నరాల శాస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించి యువకుడికి స్పర్శాందించి తిరిగి నడిపించేలా చేసినట్లు హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ సర్జన్ డాక్టర్ ప్రకాష్ తెలిపారు . మంగళవారం జిల్లా కేంద్రంలో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేసి యశోద హాస్పిటల్స్ ద్వారా అందిస్తున్న వైద్య చికిత్సల గురంచి, యువకుడికి స్పర్శ వచ్చేల చేసిన అరుదైన వైద్య సంఘటన గురించి తెలిపారు .మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్ కు దాదాపు పది నెలల క్రితం ట్రామాటిక్, ఎసి టాబులమ్ ఫ్రాక్చర్ సర్జరీ తర్వాత తీవ్రమైన సయాటిక్ నరాల గాయం ఫుట్ డ్రాప్ తో బాధపడుతున్న కొమరం భీమ్ ఆసిఫాబాద్ కు చెందిన 24 ఏళ్ల రోగి ఎలుముల పవన్ కుమార్ కు విజయవంతంగా చికిత్స అందించారు. రోడ్డు ప్రమాదానికి గురైన ఈ పేషంటు 9 నెలలుగా ఎలాంటి మెరుగుదల లేకుండా నిరంతరంగా వివిధ లక్షణాలతో బాధపడుతూ ఉన్నాడు. తీవ్రమైన న్యూరోపతిక్ నొప్పి కారణంగా అతను కూర్చోలేకపోయాడు. కష్టంగా అడుగులు వేస్తూ నడవాల్సి వచ్చింది ఇది అతనికి దైవందిన జీవితాన్ని గణనీయంగా ప్రభావితం చేసింది. పేషెంట్ నిరంతరం నొప్పి, సంచలనం కోల్పోవడం, ఫుట్ డ్రాప్ మరియు టెండో ఆచి ల్లేస్ స్నాయువు యొక్క తీవ్రమైన సంకోచంతో బాధపడుతుండేవాడు. సర్జరీ పూర్తి అయిన తర్వాత కొన్ని నెలల పాటు ఫిజియోథెరపిని అందించినప్పటికీ అతని పరిస్థితి మెరుగుపడలేదు. క్షుణ్ణంగా పరీక్షలు చేసిన తర్వాత ప్లాస్టిక్ అండ్ పునర్నిర్మాణ శాస్త్ర చికిత్స విభాగం 25 మార్చి 20 25న సంక్లిష్టమైన సయాటిక్ నరాల న్యూరోలిసిస్ మరియు టెండో అచి లెస్ లెగ్నేనింగు సర్జరీని నిర్వహించారు. ఈ శస్త్ర చికిత్స సమయంలో లో గత శస్త్ర చికిత్స ఇంప్లాంటుల చుట్టూ ఉన్న మచ్చ కణజాలంలో సయాటిక్ నరం చిక్కుకున్నట్లు వైద్యులు కనుగొన్నారు. నాడిని జాగ్రత్తగా విడుదల చేసి న్యూరోలైసిస్ చేసి వైద్యమును ప్రోత్సహించడానికి హైడ్రో కార్టి సోన్ ఇచ్చారు. అదనంగా పాదం యొక్క డోర్సి ఫ్లెక్షన్ను పునరుద్ధరించడానికి టెండో ఆచిలెస్ స్నాయువు యొక్క జడ్ - ప్లాస్టి లెగ్నేనింగ్ నిర్వహించారు. శస్త్ర చికిత్స తర్వాత రోగికి గణనీయంగా స్పర్శ తెలియడం పాదాల పనితీరు మెరుగుపడింది. రోగికి ఆపరేషన్ ప్రదేశంలో హిమటోమా అభివృద్ధి చెందినప్పటికీ వెంటనే నిర్వహించి 26 మార్చి 20 25న డిశ్చార్జ్ చేయాలని నిర్ణయించారు. తర్వాత తరచుగా అతని ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తూ ఉన్నారు. హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ ప్లాస్టిక్ అండ్ పునర్నిర్మాణ సర్జన్ డాక్టర్ ప్రకాష్ విజయవంతమైన ప్రక్రియ సర్జరీ గురించి మాట్లాడుతూ, ఫుడ్ డ్రాప్ తో సయాటిక్ నరాల గాయాలు చాలా ఆసక్తితను కలిగిస్తాయని, తరచుగా రోగాలను దీర్ఘకాలిక కదలలేని పరిస్థితికి తీసుకువస్తాయని ఈ సందర్భంలో ఖచ్చితంగా నరాల విడుదల నాయకుడవుతో సకాలంలో శస్త్ర చికిత్స పనితీరును పునరుద్ధరించడంలో కీలకమన్నారు. రోగి కోల్పోవడం పట్ల తాము సంతోషంగా ఉన్నామని, అతని ప్రస్తుత ప్రయాణం గురించి ఆశావాదంతో ఉన్నామని ఈ విజయం యశోద ఆసుపత్రులలోని అందుబాటులో ఉన్న ఆదనాతన రీ కంస్ట్రక్టివ్ సామర్థ్యాలను ప్రదర్శిస్తుందన్నారు. హైటెక్ సిటీ లోని యశోద హాస్పిటల్స్ ప్లాస్టిక్ కన్సెక్టివ్ మైక్రో సర్జరీలలో ప్రపంచ స్థాయి నైపుణ్యాన్ని అందిస్తూ ఉన్నదని దీనికి ఆధునాతన ,సాంకేతిక మరియు రోగి సంరక్షణకు బహుళ విభాగ బృందం విధానం మద్దతిస్తుందన్నారు. హైటెక్ సిటీ లోని యశోద హాస్పిటల్స్ గత 30 సంవత్సరాలుగా హైదరాబాదులోని యశోద హాస్పిటల్కి ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నాలుగు బ్రాంచీలు అనగా సికింద్రాబాద్ సోమాజిగూడ-మలక్పేట హైటెక్ సిటీ లలో నాలుగువేల పడకల కలిగి ఉన్న అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అన్నారు. వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవం వైద్యులతో ఆధునాతన సాంకేతికలతో ఇప్పుడు అందరికీ చేరువలో కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తుందన్నారు. బలమైన నిర్వహణ, వైద్య సికిత్సలో అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలను అందించే అత్యుత్తమ కేంద్రంగా యశోద గ్రూప్ హాస్పిటల్స్ అభివృద్ధి చెందినట్లు తెలిపారు పేషెంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గ నిర్దేశం చేయబడుతుందని అరుదైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతిక ద్వారా చికిత్సలను అందిస్తుందన్నారు. యశోద గ్రూప్ మెడిసిన్స్ , సర్జరీకి సంబంధించిన ప్రతి స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీలలో ఆధునాతన , రోగ నిర్ధారణ చికిత్స సంరక్షణను అందించడం ద్వారా వైద్యాన్ని నైపుణ్యం ఆదునాతన విధానాలను నిర్వహిస్తుందని తెలిపారు భారతదేశంలోని అతిపెద్ద వైద్య సదుపాలలో ఒకటిగా భావిస్తున్న తెలంగాణలోని హైదరాబాదులో 4వేల పడకల సామర్థ్యం తో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉందని సరసమైన ఖర్చులతో యశోద హాస్పిటల్కి ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తున్నట్లు సర్జన్ డాక్టర్ ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా పేషంటు ఎలుముల పవన్ కుమార్ కూడా మాట్లాడారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడినతాను ప్రమాదం జరిగిన తర్వాత వైద్య కోసం చెన్నై, ఢిల్లీ లాంటి కార్పొరేట్ హాస్పిటల్కు వెళ్లినా కూడా తనకు సరైన చికిత్స అందలేదని, గాయపడిన తనకు కాళ్ళు రావని తెలిపారని, నరకవేదన అనుబవిన్చినట్లు తెలిపారు. యశోద హాస్పిటల్లో చేసిన చికిత్స వల్ల తాను కోల్పోగలుగుతున్నానని నడవగలుగుతున్నానని తెలిపారు. పవన్ కుమార్ తండ్రి కూడా ఈ సందర్భంగా తన కుమారునికి పునర్జన్మ కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ పి ప్రకాష్ యశోద హాస్పిటల్ లో ఇలాంటి ఘోరమైన ప్రమాదాలలో గాయపడి కాళ్లు చేతులు పోగొట్టుకున్న వారికి ఎలాంటి సర్జరీ చేస్తారో ఎలాంటి చికిత్స అందిస్తారో కంప్యూటర్ ద్వారా ప్రొజెక్టర్ చేసి ఆ దృశ్యాలను వివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అసిస్టెంట్ మేనేజర్ (మార్కెంటింగ్) పి.నవీన్ కుమార్ కూడా పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఐ.గోవింద్



**ఖానాపూర్ ఆగస్టు 26 (ప్రజాజ్యోతి) :** రానున్న రోజుల్లో జరగనున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలకు గాను ఖానాపూర్ పట్టణంలో గల ప్రభుత్వ హైస్కూల్ జూనియర్ కళాశాలలో గల స్ట్రాంగ్ రూమ్ ఎన్నికల కౌంటింగ్ రూములను నియోజకవర్గ ప్రత్యేక అధికారి జిల్లా పరిషత్ అధికారి ఐగోవిందు మండల ప్రత్యేక అధికారి జీవరత్నం ఎంపీడీవో చిక్యాల రత్నాకర్ రావులు మంగళవారం పరిశీలించారు భవనాల్లో గల కౌంటింగ్ హాల్ కు సంబంధించిన సామాగ్రి తో పాటు స్ట్రాంగ్ రూములను ప్రత్యేకంగా సమీక్షించారు.

## సగ్గం వర్షిని ఆదర్శంగా తీసుకొని విద్యలో ఆటల్లో రాణించాలి



**ఖానాపూర్ రూరల్ ఆగస్టు 26(ప్రజాజ్యోతి) :** వైట్ లిఫ్టింగ్ పోటీల్లో జాతీయ స్థాయికి ఎదిగినసగ్గం వర్షిని ఆదర్శంగా తీసుకొని చదువు తో పాటు ఆటపాటల్లో రాణించాలని నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు అన్నారు. నిర్మల్ జిల్లా నుంచి జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు హాజరైన బీరవెల్లి సగ్గం వర్షిణి సోమవారం మస్కాపూర్ ఉన్నత పాఠశాలను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆటల్లో జాతీయస్తాయి కి ఎదగాలన్నారు. వైట్లిఫ్టర్ సగ్గం వర్షిణి మాట్లాడుతూ వైట్లిఫ్టింగ్ లో రాణించాలంటే కఠిన శారీరక శ్రమ చేయాలన్నారు. చిన్నప్పటి నుండే బరువులను ఎత్తుతూ మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. తాను ఏ విధంగా శ్రమ పడి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో గోల్డ్మెడల్,సిఎం కప్ లో గోల్డ్మెడల్ సాధించిందో విద్యార్థులకు వివరించించారు. అనంతరం పాఠశాల తరపున వర్షిణికి,ఆమె తండ్రి కృష్ణకు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, పిడి షేక్ ఇమ్రాన్, కుర్ర శేఖర్, జాడి శ్రీనివాస్, వెన్నం అంజయ్య,గడప దీప్తి,రాపర్తి కిషన్ ప్రసాద్, పుప్పాల స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## సాదా బై నామాలకు తొలగిన కోర్టు చిక్కులు ఆశావాహుల్లో ఆనందం

**ఖానాపూర్, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి) :** గత ప్రభుత్వంలో ధరణి ద్వారా స్వీకరించిన సాదా బైనమాల కోర్టు చిక్కులు తొలగిపోవడంతో నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలోని ఆశావాహుల్లో ఆనందం నెలకొంది గత ఆరు సంవత్సరాల క్రితం సాదా బైనమాల ద్వారా కొనుగోలు అమ్మకాలు చేసిన భూములను రెగ్యులర్ చేసేందుకు స్వీకరించారు అయితే న్యాయాచిక్కుల వల్ల గత ఆరేళ్లగా ఆగిపోయింది దీంతో మీ సేవలో దరఖాస్తు చేసుకున్న భూ క్రయవిక్రయ దరఖాస్తుదారులు నిరాశ నిస్సహాల్లో ఉండిపోగా తాజాగా మంగళవారం హైకోర్టు వెల్లడించిన దాంతోభూముల క్లియరెన్స్ అవుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈ మేరకు నియోజకవర్గంలోని ముఖ్యంగా ఖానాపూర్ కడెం దాస్తురా బాద్ పెంబి మండలలో పెండింగ్లో ఉన్న దరఖాస్తుదారులతోపాటు జన్నారం మండలంలోని అధిక సంఖ్యలో గల దరఖాస్తులు భూ పరిష్కారానికి గ్రీన్ సిగ్నల్ రావడంతో ఇక మండల తాసిల్దార్లను ఆశ్రయించనున్నారు ధరణిలో కానీ పరిష్కారం కొత్త ప్రజా ప్రభుత్వం ధరణి రద్దుచేసి ఆ స్థానంలో భూభారతి ఏర్పాటు చేయగా ఇప్పటికే పలు భూ సమస్యల పట్ల దరఖాస్తులు స్వీకరించిన ఆయా తాసిల్దార్లు పెండింగ్ లో ఉన్న సాదా పై నామాలు సైతం లైన్ లోకి రావడంతో రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా పరిష్కారానికి సిద్ధంగా దరఖాస్తుదారులు తమ పెండింగ్లో ఉన్న క్రయవిక్రయ భూములను క్లియర్ చేసుకునేందుకు దరఖాస్తు చేసుకొని దాచుకున్న పత్రాలను దుల్పి తాసిల్దార్ కార్యాలయం ముందు బార్లు తీరే అవకాశం లేకపోలేదు ఏది ఏమైనా ప్రభుత్వం తాజా సాదా బై నామాలకు కోర్టు ద్వారా గ్రీన్ సిగ్నల్ లు రావడం పట్ల ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతుంది దీని కనుక్కునంగా మండల స్థాయి తహశీల్దార్ లు కూడా ఇంత వరకు ఎదురుచూసిన దరఖాస్తుదారులను నిరుత్సాహపరచకుండా క్రమ పద్ధతుల వారిగా పరిష్కరించాలని కోరుతున్నారు.

## వాంకిడి నూతన సిఐ, ఎస్ఐలను సన్మానించిన బౌద్ధ సంఘం నాయకులు




**వాంకిడి,ఆగస్టు 26, (ప్రజాజ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం భారతీయ బౌద్ధ మహాసభ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సంఘం నాయకులు మంగళ వారం వాంకిడి మండల సిఐ సత్య నారాయణ, ఎస్ఐ దుర్గం మహేందర్ లను సన్మానించారు. వాంకిడి మండల సి. ఐ సత్యనారాయణ బాధ్యతలు చేపట్టి నప్పటి నుండి ప్రజలతో మామేకై అనేక కేసుల్లో తనదైన శైలిలో పరిష్కరించేందుకు గాను సన్మానించినట్లు భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కర్ అన్నారు.అదేవిధంగా వాంకిడి మండల నూతన ఎస్ ఐ గా బాధ్యతలు స్వీకరించిన దుర్గం మహేందర్ ను సైతం కలిసి స్వాగతం పలికి సన్మానించడం జరిగినది ఆయన పేర్కొన్నారు.వాంకిడి మండలంలో అధిక శాతం గిరిజనులు,దళితులు,వెనుకబడిన తరగతుల చెందిన ప్రజలు నివసిస్తారని,ఆర్థికంగా,విద్యా పరంగా వెనుక బడిన వారు ఉన్నందున వారి సమస్యలను మానవతా దృక్పథంతో సానుకూలంగా పరిష్కరించాల కోరడమైనది. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభకు చెందిన బౌద్ధ గురూ బంతే భరద్వాజ్, మండల భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి, సంయుక్త కార్యదర్శి రోషన్ ఉప్రే, బౌద్ధ సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే,బౌద్ధ ఉపాసకులు పాండుజి జాడే, సిద్ధార్థ యువజన సంఘం నాయకులు ప్రశాంత్ జాడే, అన్నారావు ముంజం. తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్ జ్యోతిరావు పూలే హాస్టల్‌లో ఎలుకలు సంచారం

- ఎలుకలు కరచడంతో ముగ్గురు విద్యార్థులకు చికిత్స
- 20 మంది విద్యార్థులకు వైరల్ ఫీవర్ - కొద్ది రోజుల క్రితం సరైన వసతులు లేవని విద్యార్థులు రోడ్డు ఎక్కిన విషయం మరువకుండే మరో ఘటన



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 26:** జోగులంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తాలో ఉన్నటువంటి మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్లో ఎలుకలు సంచారంతో ముగ్గురు విద్యార్థులకు ఎలుకలు కరవడంతో చికిత్స కొరకు గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించడం జరిగింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన గురుకుల పాఠశాలలో వైరల్ ఫీవర్ తో అస్వస్థకు గురైన 20 మంది విద్యార్థులు గత కొద్ది రోజుల క్రితం హాస్టల్లో కనీస వసతులు లేవు అని రోడ్డెక్కిన విద్యార్థులు అట్టి విషయం తెలిసిందే.గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ హాస్టలను పరిశీలించి ఇద్దరు అధికారులను సస్పెండ్ చేసి ముగ్గురికి మెమో జారీ చేయడం జరిగింది.అట్టి విషయం మరువకముందే మరో సంఘటన హాస్టల్లో జరగడం జరిగింది.అట్టి విషయం పై "హాస్టల్ ప్రిన్సిపాల్"ను వివరణ కోరగా ప్రిన్సిపల్ రామకృష్ణ మాట్లాడుతూ,హాస్టల్లో ఎలాంటి ఎలుకలు ఎవరికి కరవలేదు,ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితుల్లో వాతావరణాన్ని బట్టి విద్యార్థులకు వైరాల్ ఫీవర్ వస్తూ ఉన్నాయి తప్ప ఎలాంటి ఎలుకలు కరచడం జరగలేదు అని ప్రిన్సిపాల్ తెలపడం జరిగింది.

# రైతులకు అవసరం మేరకే యూరియా ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):** జిల్లాలో యూరియా కోసం వచ్చే రైతులకు అవసరం మేరకే ఇవ్వాలని అదనంగా ఇవ్వదానికి వీలులేదని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం నాగవరం శివారులో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా నిల్వ ఎంత ఉంది? రైతులకు ఎంత మేర సరఫరా చేస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా కోసం వచ్చే రైతులకు అవసరం మేరకే ఇవ్వాలని అదనంగా ఇవ్వడానికి వీల్లేదని సూచించారు. ఎకరానికి కేవలం ఒక బస్తా మాత్రమే ఇవ్వాలని, అది కూడా పట్టాదార్ పాస్ పుస్తకం తనిఖీ చేసిన తర్వాతే ఇవ్వాలని అదనంగా ఇస్తే చర్యలు తప్పవని సూచించారు. రైతులు ఎక్కువమంది వచ్చి లైన్లో ఉంటే వారికి మొదటిసారి ఎంత ఇచ్చారు అనే వివరాలను చెక్ చేయాలని సూచించారు. ఏఈవోలు దగ్గర ఉండి పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిఏసిఎస్ లో యూరియా నిల్వకు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేశారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కొత్తకోట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, ఇతర సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల 3 కేసులు నమోదైన నేపథ్యంలో సంబంధిత ప్రాంతాల్లో యాంటీ లార్వా, ఇతర కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రాట్ పరీక్షలను నిర్వహించి రోగులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. డెంగ్యూ కు సంబంధించిన మందులు అందుబాటులో ఉన్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీల సంఖ్య పెంచాలని సిబ్బందికి సూచించారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ప్రోగ్రామ్ ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, ఇతర వైద్యాధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# విద్య అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే జీఎంఆర్





**దేవరకద్ర ఆగస్టు 26 ప్రజా జ్యోతి** విద్య అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో జరిగిన బ్యానర్ సమావేశంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖ ను గాలికి వదిలేసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దనే ఉంచుకుని, విద్యపై అధిక దృష్టిని కేంద్రీకరించి, విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేశారని, అంతేకాక అడిగిందే తడవుగా పల్లమరి వద్ద ఐటిఐ (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) కాలేజ్ ను మంజూరు చేశారని, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి డిగ్రీ కాలేజీ తీసుకువచ్చామని, చిన్నచింతకుంట మండల కేంద్రానికి జూనియర్ కాలేజ్ ను తీసుకు వచ్చామని, గత పదేళ్లలో బిఆర్ఎస్ చేయలేనిది 18 నెలల కాలంలో చేసి చూపించామని ఆయన అన్నారు. తదనంతరం రాష్ట్ర ప్రభుత్వం -వెటర్నరీ శాఖ ఆధ్వర్యంలో యానిమల్స్ కు పి పి ఆర్ వ్యాధి నివారణ కు టీకా లు వేసే ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో ప్రతిఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటాలి

- జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్





**గద్వాల ఆగస్టు26(ప్రజా జ్యోతి ప్రతినిధి):** విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తూ, భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన పర్యావరణాన్ని అందించడం మనందరి బాధ్యతని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆవరణలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తో కలిసి మొక్కలు నాటి అందరిలో స్ఫూర్తిని నింపారు.ఈ సందర్భంగా గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ,వాతావరణ సమతుల్యాన్ని కాపాడి భావితరాలకు స్వచ్ఛమైన గాలి అందించేందుకు ప్రభుత్వం వనమహోత్సవం ద్వారా పచ్చదనాన్ని పెంపొందిస్తోందని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు.జిల్లాలో అటవీ విస్తీర్ణం చాలా తక్కువగా ఉన్నందున భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలన్నారు.జిల్లాలో అటవీ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకొని పచ్చదనాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు.గ్రామ స్థాయిలోనూ మొక్కలు పెంపకంపై కచ్చితమైన పర్యవేక్షణ ఉండాలని సూచించారు.ఇది ఒక కార్యక్రమం కాదని,మన సమాజ బాధ్యతగా భావించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.గద్వాల జిల్లా అటవీ విస్తీర్ణం తక్కువగా ఉండటంతో, అందరూ జిల్లాలో పచ్చదనం పెంపొందించి ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు.పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడానికి ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.ఇది ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రజల ఉద్యమంగా మారాలని,అందరూ సమిష్టిగా ముందుకు రావాలని కోరారు.ప్రతి ఒక్కరు కనీసం పది మందికి చెట్లు నాటమని చెప్పాలని,ఆ పది మంది మరికొందరికి చెప్పాలని,ఈ విధంగా అవగాహన విస్తరించి భావితరాలకు శుభ్రమైన గాలి,ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలని అన్నారు. జిల్లాకు కేటాయించిన 15 లక్షల మొక్కల లక్ష్యంలో ఇప్పటి వరకు 88 శాతం పూర్తి అయిందని తెలిపారు.జూలై%-%సెప్టెంబర్ నెలల్లో సమృద్ధిగా వర్షాలు ఉండే ఈ సమయంలో అన్ని శాఖలు తమ లక్ష్యాలను పూర్తిగా సాధించి,నాటిన ప్రతి మొక్కను బాధ్యతగా సంరక్షించాలని కలెక్టర్ సూచించారు.జిల్లా అటవీ అధికారి కె.వి.వి.ఎస్.ప్రసాద్ రెడ్డి, ఐ.ఎఫ్.ఎస్.మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించిందని తెలిపారు.గద్వాల జిల్లాలో భాగంగా గ్రామీణ అభివృద్ధి శాఖకు 6.8 లక్షలు,హార్టికల్చర్ శాఖకు 2 లక్షలు, పంచాయతీ రాజ్ శాఖకు 3.6లక్షలు,మున్సిపాలిటీలకు 6 లక్షల మొక్కల లక్ష్యాలు కేటాయించబడ్డాయని వివరించారు.ఇప్పటికే జిల్లాలో గణనీయమైన లక్ష్య సాధన జరిగిందని తెలిపారు.ఈ రోజు మెడికల్ కళాశాల ఆవరణలో 100 చెట్లు నాటుతున్నట్లు తెలిపారు. గద్వాల్ అటవీ ప్రాంతం తక్కువ విస్తీర్ణంలో ఉన్నందున,నాటిన ప్రతి మొక్కను ప్రాణంలా భావించి కాపాడుకోవాలని సూచించారు.ప్రజలు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,మార్కెట్ యార్డ్ చైర్మన్ నల్ల హనుమంతు,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పర్వేజ్ అహ్మద్,గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ మహబూబ్ ఖాన్,హాస్పిటల్ సూపరింటెండెంట్ ఇందిరా,కళాశాల సూపరింటెండెంట్ నాగేశ్వర్ రావు,ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు

# మట్టి వినాయకుడి విగ్రహాలను వినియోగించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



**గద్వాల ఆగస్టు26(ప్రజా జ్యోతి ప్రతినిధి):** పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను వినియోగించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ అన్నారు. మంగళవారం ఐ.డి.ఓ.సి ఆవరణలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి తయారు చేసిన 2000 మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాల వినియోగం ఎంతో ముఖ్యమని అన్నారు.సాధారణంగా,ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను నదులు లేదా చెరువుల్లో వేయడం ద్వారా వాటిలోని రసాయన పదార్థాలు నీటిని కలుషితం చేస్తాయని తెలిపారు.మట్టి విగ్రహాలు సహజంగా కరిగి పోతాయని, వాటి వినియోగం పర్యావరణానికి ఎటువంటి హానీ కలిగించదని వివరించారు. పట్టణాలతో పాటు గ్రామాలలో కూడా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని,గణేష్ చతుర్థి పర్యావరణహిత పండుగగా జరుపుకోవాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టరేట్లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఏఓ భూపాల్ రెడ్డి,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నిశిత,బిసి సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా,పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ విమల,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులను ప్రోత్సహించి

# పర్యావరణాన్ని కాపాడండి: మండల విద్యాధికారి సురేష్



**మల్దకల్ ఆగస్టు 26(ప్రజా జ్యోతి డివిజన్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నేడు ఎకో ఫ్రెండ్లీ గణపతి పేరుతో మట్టి వినాయకులను తయారు చేయడం అయినది పర్యావరణ పరిరక్షణ, కాలుష్య రహిత నీటి పరిరక్షణ విషయాలను దృష్టి యందు ఉంచుకొని విద్యార్థులచే విద్యార్థులచే మట్టి వినాయకులను తయారు చేయించి,పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించడం అయినది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జి సురేష్ మాట్లాడుతూ, విద్యార్థులు మట్టి వినాయకులను ప్రోత్సహించాలని పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మహిళలు ర్యాంప్ ప్రోగ్రాం ద్వారా

### లభించే అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు





**గద్వాల ఆగస్టు26(ప్రజా జ్యోతి ప్రతినిధి):** మహిళలు ర్యాంప్ ప్రోగ్రాం ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అన్నారు.మంగళవారం ఐడీఓసీ సమావేశ హాల్ నందు వీ హబ్ ఆధ్వర్యంలో మహిళా పారిశ్రామికవేత్తలకు "ర్యాంప్ ఉమెన్ అక్సెలరేషన్ ప్రోగ్రాం"పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,మహిళలు వ్యాపార రంగంలో ముందుకు రావడానికి వి హబ్ ఒక బలమైన వేదికగా పనిచేస్తోందని అన్నారు.ర్యాంప్ కార్యక్రమం ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీలు,రుణాలు,శిక్షణ సదుపాయాలు, మెంటార్షిప్ అవకాశాలపై మహిళలకు అవగాహన కల్పించబడుతోందని తెలిపారు. ఈ బూట్‌క్యాంప్ ద్వారా ప్రోగ్రాం పై అవగాహన కల్పించి, మహిళా పారిశ్రామికవేత్తల నుంచి దరఖాస్తులు స్వీకరించబడ్డాయని తెలిపారు. టెక్స్టైల్, ఫుడ్ ప్రాసెసింగ్, మాన్యుఫాక్చరింగ్, హస్తకళల వంటి రంగాల్లో వ్యాపారాలకు బిజినెస్ నైపుణ్యాల శిక్షణ,ప్రొడక్ట్ డెవలప్మెంట్ %&% డైవర్సిఫికేషన్, బ్రాండింగ్ %&% మార్కెట్ యాక్సెస్, క్రెడిట్ లింకేజ్, ఎక్స్పర్ట్ మెంటరింగ్ మద్దతులు అందించబడతాయని తెలిపారు. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ ప్రోగ్రాం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన మహిళా పారిశ్రామికవేత్తలకు తమ వ్యాపార అభివృద్ధికి వేగవంతం చేసి ఆదాయాన్ని పెంచుకునే అవకాశముందని తెలిపారు.అనంతరం మహిళా పారిశ్రామికవేత్తలు తమ అనుభవాలను పంచుకోవడంతో పాటు,భవిష్యత్తులో తాము చేపట్టదలచిన వ్యాపారాలపై అధికారుల నుంచి స్పష్టతలు పొందారు.ఈ కార్యక్రమంలో వీ హబ్ - సోషల్ ఇంపాక్ట్ %&% ఎంట్రప్రెన్యూర్‌షిప్ డైరెక్టర్ జాహిద్ షేక్,వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఉషా, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయి రామ్, జి.ఎం.ఇండస్ట్రీస్ రామలింగేశ్వర్, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఎం అరుణమ్మ, మెప్మ డిఎంసి వెంకటేశ్వర్లు, తదితరులు, పాల్గొన్నారు.

# వినాయక చవితి సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక తనిఖీలు

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 26.** జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆమె ఒక ప్రకటనలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజల భద్రత శాంతి భద్రతల పరిరక్షణ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు అన్నారు.ఈ క్రమంలో జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రదేశాలైన బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ క్లాక్ టవర్ కూడలి,మెట్టుగడ్డ కూడలి ఇతర రద్దీ ప్రాంతాలలో బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ బి డి ఎస్ డాగ్ స్క్వాడ్ బృందాలతో సమగ్ర తనిఖీలు నిర్వహించబడ్డాయి. ఈ తనిఖీలలో పబ్లిక్ ప్లేసులు వాహనాలు లగేజీలు మరియు అనుమానాస్పద వస్తువులను పరిశీలించడం జరిగింది.వినాయక చవితి





జిల్లాలో శాంతి భద్రతలు కాపాడటం మా ప్రాధాన్యత ప్రజలు పండుగను ఆనందంగా జరుపుకోవడమే ప్రతి విభాగం సమన్వయంతో పనిచేస్తోంది. రద్దీ ప్రదేశాలు,పండుగ ప్రాంగణాలు, ముఖ్య కూడళ్ల వంటి ప్రాంతాల్లో పోలీస్ పికెటింగ్ మొబైల్ పెట్రోలింగ్ సీసీ కెమెరా మానిటరింగ్ వంటి చర్యలు చేపట్టబడ్డాయి.ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలి. చిన్నపాటి నిర్లక్ష్యం పెద్ద సమస్యలకు దారితీయవచ్చు అందువల్ల ప్రతి ఒక్కరూ భద్రతా చర్యలకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. పండుగను శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవడానికి జిల్లా పోలీసులు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నారని ఆమె తెలిపారు.

### బీచుపల్లి ఘాట్‌ను సందర్శించిన ఎస్ఐ

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 26:** అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం బీచుపల్లి వినాయక నిమజ్జన ఘాట్ ను సందర్శించి అక్కడ కావాల్సిన ఏర్పాట్లను, బారికేడ్స్, లైటింగ్ ఘాట్ కు వెళ్లే రోడ్డు గురించి సంబంధిత అధికారులతో కలిసి వాటి ఏర్పాట్లను పరిశీలించిన ఇటిక్యాల ఎస్ ఐ కె.రవి, వారి సిబ్బంది.



## బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం



**నడికూడ ఆగస్టు 26, (ప్రజాజ్యోతి) :** పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నర్సక్క పల్లి, నడికూడ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య శ్రేణులతో సమావేశం నిర్వహించి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మన బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని, అదే విధంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్కటి పూర్తిగా నెరవేర్చకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం మొదలు పెట్టిన ఏ ఒక్క అభివృద్ధి పనులను పూర్తి చేయకుండా పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకులకి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను నీలదీయాలి అని నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి (చందు) పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మేడిపల్లి శోభన్, సమన్వయ కమిటీ సభ్యులు నందికొండ జైపాల్ రెడ్డి, మచ్చ రవీందర్, తిప్పర్తి సాంబశివ రెడ్డి, మండల యూత్ నాయకులు ముస్కే రాము, ప్రజా ప్రతినిధులు, కార్యదర్శిలు, యూత్ నాయకులు, స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరీసాకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నాయిని



**హన్మకొండ జిల్లా ప్రజాజ్యోతి, ఆగస్టు 26, (ప్రజాజ్యోతి) :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మదర్ థెరీసా జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "మదర్ తెరిసా తన జీవితాన్ని సేవకే అంకితం చేసిన మహానీయురాలు. పేదలు, నిరుపేదలు, అనాథలు, రోగులు ఎవరికైనా తల్లిలా తోడుగా నిలిచి, మానవత్వానికి ప్రతీకగా నిలిచారు. ఇలాంటి మహనీయుల ఆలోచనలు మనందరికీ ప్రేరణగా నిలవాలి. సేవా మార్గంలో మదర్ తెరిసా చూపిన దారిలో నడుస్తూ సమాజానికి అండగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం





**పరకాల, ఆగస్టు 26, (ప్రజాజ్యోతి) :** పరకాల మండలంలోని కామారెడ్డి పల్లి, అలియాబాద్, పోచారం గ్రామాలలో పరకాల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు గ్రామాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ చిలువేరు మొగిలి, పిఎసిఎస్ పరకాల సొసైటీ చైర్మన్ గుండెబోయిని నాగయ్య, గంట సమిరెడ్డి, ఆముదాలపెల్లి అశోక్, కోరే రమేష్, శాతారశి సనత్ కుమార్, ఎరుకొండ శ్రీనివాస్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిట్స్ స్కూల్ ఆధ్వర్యంలో వినాయక ప్రతిమల ర్యాలీ




**పరకాల, ఆగస్టు 26,(ప్రజాజ్యోతి) :** స్థానిక పరకాల పట్టణంలోని బిట్స్ పాఠశాలలో ప్రిన్సిపల్ పిండి యుగేందర్ ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకొని విద్యార్థులందరితో మట్టి వినాయక ప్రతిమలతో పరకాల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో భాగంగా మట్టి వినాయకులను స్థానిక ప్రజలకు పంచుతూ మట్టి గణపతినే పూజిద్దాం, నీటి కాలుష్యాన్ని అరికట్టుదాం మట్టి విగ్రహాలతో పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని రంగుల విగ్రహాలను మానేద్దామని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా. రాజేంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ కూడా కాలుష్య రహిత వినాయక ప్రతిమలను పూజించాలని జల,ధ్వని కాలుష్యాలని అరికట్టాలని ఈ విషయం ప్రతి ఒక విద్యార్థి తమ చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. తర్వాత మట్టి గణపతి విగ్రహాలను తీసుకువచ్చిన విద్యార్థులందరినీ అభినందించి వారికి తగిన బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్. ఏ. రాజేంద్రప్రసాద్ రెడ్డి, సెక్రటరీ రాజేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ యుగంధర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతే రాజు... భారతదేశానికి వెన్నుముక...

**రాష్ట్ర ప్రధానకార్యదర్శి చెప్యాల ప్రకాష్**



**భీమదేవరపల్లి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి) :** రైతులకు వెంటనే యూరియా సరిపడా పంపిణీ చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘ ప్రధాన కార్యదర్శి చెట్యాల ప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ప్రకాష్ విలేకరులతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతులు యూరియా కోసం అర్ధరాత్రి నుంచే గోదాముల వద్ద, ఆగ్రో సెంటర్లో నిలిచి ఉండడం వందలాది మంది క్యూలైన్లలో నిలుచుండి యూరియా కోసం ఇబ్బందులు పడడం చాలా బాధాకరం. కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలలో రైతులకు యూరియా అందుబాటులో ఉంచకుండా రైతులను చాలా ఇబ్బందులకు గురిచేస్తుంది ఒక రైతుకు ఒక యూరియా బస్తా ఇవ్వడం జరుగుతుంది. ఒక ఎకరానికి ఒక యూరియా బస్తా రైతుకు సరిపోయే పరిస్థితి లేదు. గత కొద్ది రోజుల నుండి రైతులు యూరియా కోసం వృద్ధులు, వికలాంగులు, చిన్నపిల్లలను వేసుకొని సైతం బ్యాంకుల వద్ద బారులు తీరిన జనం గత కొన్ని రోజుల నుండి పేపర్లలో, టీవీలలో రైతులు యూరియా కోసం ఏ విధంగా పడిగాపులు కాస్తున్నారో, కొంతమంది సొమ్మసిల్లిపోయి బిపి పేషెంట్లు షుగర్ పేషెంట్లు చాలామంది సమస్యలతో కొట్టుమిట్టాడుతూ యూరియా కోసం పడికాపులు కాయడం బాధాకరం ప్రభుత్వం రైతే రాజు అని చెప్పుకోవడం ఎందుకు... కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా రైతులకు తక్షణమే యూరియా అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నాం ఇంకా ఎన్ని రోజులు రైతులు యూరియా కోసం ఇబ్బందులకు గురి అయితే వారికి యూరియాను అందుబాటులోకి తెప్పిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు ఒకరోజు కాదు రెండు రోజులు కాదు గత కొద్ది నెలల నుంచి రైతులు ఇబ్బంది పడడం మరి ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం యూరియాను అందుబాటులో ఉంచాలి అని అన్నారు. పిండి బస్తాలకు, పిచికారి మందులకు,కూలివాళ్లకు,వడ్ల బస్తాలకు రేట్లు పెరగడం అందులో పెరి గిన కష్టమో, నష్టమో వ్యవసాయం చేయాలని చెప్పి చేస్తున్న రైతులను ఆవుకోవాల్సింది పోయి ఇబ్బంది పెట్టడం బాధాకరం, రైతులను దృష్టిలో పెట్టుకొని వారి సమస్యలను పరిష్కరించి దేశ వ్యాప్తంగా మట్టినే నమ్ముకున్న రైతుకు యూరియా తక్షణమే కేంద్ర ప్రభుత్వం అందించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం పక్షాన ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాము పర్యావరణాన్ని పరిరక్షిద్దాం





**కరస్పాండెంట్ రవిచంద్ర**

**రాయపర్తి ఆగస్టు 26 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్, రాయపర్తి పాఠశాలలో కరస్పాండెంట్ తంగేళ్ల రవిచంద్ర అధ్యక్షతన, తంగేళ్ళ ఉమాదేవి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలపై అవగాహన సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశమును ఉద్దేశించి లహరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ తంగేళ్ళ రవిచంద్ర మాట్లాడుతూ ప్రకృతి నుంచి తీసిన మట్టిని మళ్లీ ప్రకృతిలోనే కలిపేటట్లుగా మట్టి వినాయకులను తయారుచేసి పూజించాలని, సహజసిద్ధమైన రంగులనే వాడాలని, నీరు కాలుష్యం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని, కృత్రిమ రంగుల వినాయక విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేయడం ద్వారా విష పూరితమైన రసాయనిక పదార్థాలు కలిసి చెరువులోని సకల జీవరాసులు మరియు పర్యావరణానికి ప్రమాదం ఏర్పడుతుందని సూచించారు. తదు పరి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన మట్టి వినాయకులను పరిశీలించి వారిని నవ్య శ్రీ, సాత్విక్, వర్షిత, రిత్విక్, సాద్విన్, రిషిత, సుశాంత్, త్రిపురేశ్వరీ, సిద్ధార్థ్, నిత్యశ్రీ, రిషి, తేజశ్రీ, దేవాంష్,దీక్షిత, తనుశ్రీ, రిషిక, వేదశ్రీ ,సహస్ర ,స్నితిక, మేఘన, సోనియా, రియానిక, నిత్యశ్రీ, రస్మిత, రిత్విక్, మొదలైన వారిని అభినందించి వారికి బహుమతులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాఠశాల కరస్పాండెంట్ టీ రవిచంద్ర, ప్రధానోపాధ్యాయురాలు తంగేళ్ల ఉమారాణి, ఉపాధ్యాయులు సబిత, భాగ్యలక్ష్మి, జ్యోతి, శృతి, స్వాతి, అన్నపూర్ణ, స్రవంతి, స్వర్ణలత, రవళి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# డీజే సౌండ్స్ ఓనర్లకు ఎస్ఐ రాజేందర్ కౌన్సిలింగ్






**రాయపర్తి ఆగస్టు 26, ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన డిజె సౌండ్స్ యజమానులకు ఎస్సై రాజేందర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గ్రామాలలో నిర్వహిస్తున్న వినాయక చవితి మండపాలలో నవరాత్రులలో భాగంగా డీజే సాంగ్స్ బాగా పెట్టి ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం డీజే యజమానులకు నోటీసులు ఇవ్వడం జరిగిందని శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ప్రయత్నించవద్దని గ్రామాలలో దీర్ఘకాల వ్యాధుల బారిన పడిన ప్రజలు, హృద్రోగులు ఇబ్బందులు పడకుండా డీజేల సౌండ్‌లను నియంత్రించాలని ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామాలలో ఎట్టి పరిస్థితుల్లో డీజేలను వాడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీజేలను సీజ్ చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా గణపతిని నిమజ్జనం రోజు డిజె సౌండ్స్ పెట్టవద్దు అని కాలుష్యాన్ని సృష్టించవద్దని ఆయన నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన డీ జే నిర్వహకులు పోలీసులు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

**- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు - ఏన గందుల శ్యాంసుందర్**




**రాయపర్తి, ఆగస్టు 26 ప్రజాజ్యోతి :** తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల సంఘం (ఫోరం)మండల అధ్యక్షులు శ్యాంసుందర్ డిమాండ్ చేశారు. మంగళవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఎనగందుల శ్యాంసుందర్ అధ్యక్షతన మంగళవారం సమావేశము ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల విషయమై కేంద్ర ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ సమక్షమునకు పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టడం జరిగినది. ఇందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు రజినీకాంత్ అడ్వకేటు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వారు ఇచ్చిన ఎన్నికల హామీలు 250 చదరపు గజముల ఇంటి స్థలము, జార్ఖండ్ తరహాలో రూపాయలు 25,000 పెన్షన్ సౌకర్యము. ఉద్యమకారులతో ప్రత్యేక కమిటీని ఏర్పరిచి, రూపాయలు పదివేల కోట్ల తో సంక్షేమ నిధిని ఏర్పరచాలని ఉద్యమకారులకు గుర్తింపు కార్డులను ఇచ్చి బస్సు ,రైలు ప్రయాణంలో ఉచిత సౌకర్యం కల్పించాలని ప్రభుత్వము ఇస్తున్న ప్రజా సంక్షేమ పతకాలలో ఉద్యమకారులకు 20 శాతం వాటా కల్పించాలని కోరినారు అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంధ్యారెడ్డి రాష్ట్ర మహిళా కో కన్వీనర్, పూలమ్మ జిల్లా కమిటీ సభ్యురాలు, జిల్లా అధికార ప్రతినిధి చల్ల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడాగాని రాజీరు, జిల్లా ఉపాధ్యక్షులు సుదగాని వెంకటేశ్వర్లు, తొర్రూరు మండల అధ్యక్షులు తాళ్ల మల్లయ్య, నెక్కొండ మండల అధ్యక్షులు కొత్త సంపత్ రెడ్డి, జిల్లా ఆర్ఎంపీల అధ్యక్షులు జలగం రమేష్, తొర్రూరు మండల నాయకులైన అన్నపురం వెంకన్న గౌడ్, కొండ వెంకన్న, ఉద్యమకారులు కోరుకొండ యాకయ్య, సమ్మయ్య గౌడు, రాయపర్తి నుండి మండల ప్రధాన కార్యదర్శి నాగండ్ల భాస్కర్, ఉపాధ్యక్షులు అపావత్ పంతులు, మునావత్ సేవిలాల్, మునావత్ బి కు నాయక్, చిలుముల యాకయ్య, బోడ పట్ల నారాయణ, మంద యాకూబ్ రెడ్డి, కును సోతు నందియా, కొండి రమేష్, ఎస్ రెడ్డి మోహన్ రెడ్డి, భూక్య బిక్షం, బర్ల రామచంద్ర, పనికేర శ్రీనివాస్, అలుగోజు వెంకటేశ్వర్లు, గారలు పాల్గొన్నారు.

## సిఐటియులో చేరిన అంగన్వాడీలు

**అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి**



**పరకాల, ఆగస్టు 26, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ & హెల్పర్స్ యూనియన్ సిఐటియులో 70 మంది నాగారం, ఊరుకొండ సెక్టార్లకు సంబంధించిన టీచర్లు, హెల్పర్స్ మంగళవారం సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ సమక్షంలో చేరారు. మంగళవారం పరకాల లోని అమరధామము లో అంగన్వాడీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ అంగన్వాడీలను కేంద్ర ప్రభుత్వం 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ కు కేంద్ర ప్రభుత్వం క్రమంగా నిధులను తగ్గించి ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేయాలని చూస్తుందని ఆయన విమర్శించారు. ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీవిద్య ను ఐసిడిఎస్ సెంటర్ల ద్వారానే నిర్వహించాలని కోరారు. అంగన్వాడీల చేత అదనపు పనులు చేయించరాదని కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అంగన్వాడి యూనియన్ నాయకులు కాసం లీలావతి, దుర్గం రజిత, ఎస్ కోమల, బి భాగ్యలక్ష్మి, కే కోమల, జి సుజాత, జి విజయ, కే కొమురమ్మ, జి నిర్మల తో పాటు టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుని పరామర్శించిన నాగుర్ల



**పరకాల, ఆగస్టు 26,(ప్రజా జ్యోతి) :** నడికూడ మండలం నర్సక్క పల్లి గ్రామానికి చెందిన వరికల దేవరావు ద్విచక్ర వాహన ప్రమాదానికి గురికాగా నర్సక్క పల్లి గ్రామంలో దేవరావు నివాసంలో ఆయనను పరామర్శించిన రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు. ప్రమాద సంఘటన గురించి వివరాలు తెలుసుకొని ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వీరి వెంట బిఆర్ఎస్ జిల్లా నాయకులు నాగూర్ల సంతోష్, వరికెల కిషన్ రావు, లోనే సతీష్, మొకిడి రాజయ్య, మోడే మోహన్ రావు, సురావు రాజయ్య, మూర్తల దేవేందర్, గ్రామ కమిటి అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు పోషక ఆహార కిట్లు పంపిణీ



**భీమదేవరపల్లి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి) :** జిల్లా వైద్యాధికారి డా. అల్లెం అప్పయ్య, జిల్లా క్షయ నివారణ అధికారిని డా.హిమబిందు చొరవతో హనుమకొండ జిల్లాలోని కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాల సహకారంతో జిల్లాలోని క్షయ వ్యాధిగ్రస్తులకు పోషక ఆహార కిట్లు పంపిణీ చేశారు.ఇందులో భాగంగా ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న క్షయ వ్యాధిగ్రస్తులకు కూడా పోషక ఆహార కిట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డా.ప్రదీప్ రెడ్డి, నర్సింగ్ ఆఫీసర్ మల్లీశ్వరి, ఫార్మసీ ఆఫీసర్ జ్యోతి, సూపర్వైజర్స్ రాజయ్య, రత్న భారతి, రాజు, సురేందర్జీ, మహేందర్, సిస్టర్స్ వనజ సత్యవేద తదితరులులు పాల్గొన్నారు.

## అరులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

- తాసిల్దార్‌కు వినతి పత్రం అందించిన బిజెపి శ్రేణులు
- సింగిల్ ఫేస్ కరెంటును అప్గ్రేడ్ చేయాలి
- మిగిలి పోయిన డబల్ బెడ్ రూమ్ నిరుపేదలకేటాయించాలి
- గ్రామాలలో తాగునీటి సమస్య తొలగించాలి
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి



**రాయపర్తి, ఆగస్టు 26, ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లారాయపర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్‌కు మంగళవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రాంమోహన్ రెడ్డి పాల్గొని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి. మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే ఇల్లు లేని నిరుపేదలకు కేటాయించాలి. రైతులకు ఇబ్బందింగా మారిన సింగిల్ ఫేజ్ కరెంట్ సరఫరా ను అప్గ్రేడ్ చేయాలి. గ్రామాల్లో సి సి రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలి అని గ్రామాల్లో తాగునీటి సమస్య తొలగించాలి అన్ని గ్రామాల్లో మురుగు కాలువల నిర్మాణం చేపట్టి పారిశుద్ధ్యం పై స్థానిక సిబ్బంది శ్రద్ధ వహించాలి ప్రతి గ్రామానికి ప్రజా రవాణా వ్యవస్థ ను మెరుగుపరిచే దిశగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి అని అన్నారు .ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమన్, జిల్లా కౌన్సిల్ నెంబర్ వడ్లకొండ రవి, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్, మండల ప్రధాన కార్యదర్శులు నిమ్మల అనిల్, మందపురి రాజు, యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్, మండల ఉపాధ్యక్షులు చిర నాగరాజు, మునవతు బద్రు నాయక్, యువమోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ ,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గారే అశోక్, బిజెపి మండల నాయకులు మెరుగు శీను ,బండారి దినేష్ ,సోడియ సురేష్, మునవతు సంతోష్ ,నేతవత్తు నరేష్ యువ మోర్చా నాయకులు రాసాల రాకేష్ ,జక్కుల సందీప్ ,సంతోష్ ,భాస్కర్ సిద్దు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని దద్దమ్మ పాలన చేస్తుంది

నార్కట్ పల్లి, ఆగస్టు 26 ( ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో యూరియా సరఫరా లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ నకరికల్లు మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య రైతుల పక్షాన నిలబడి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ.. యూరియా కోసం రైతుల ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కేంద్రం యూరియా సరఫరా లో నిర్లక్ష్యం వహిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా నిల్వలు లేవని, చేతులు ఎత్తివేయడం,కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని దద్దమ్మ పాలన కొనసాగిస్తుందని ప్రభుత్వంపై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూ, గద్దెనికి కూర్చున్నదని, రైతులు లైన్లో నిలబడి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆనాటి రోజులు తెస్తామన్నట్టే తెచ్చి చూపిస్తుందన్నారు. సోమవారం యూరియా కోసం లైన్ లో నిలబడి చెప్పులు పెట్టే దుర్మార్గపు పాలన తెచ్చింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో మంత్రులు ఒక్కొక్కరు ఒక్కోలా మాట్లాడుతున్నారన్నారు. ఒక మంత్రి యూరియా కొరత లేదని చెబుతుంటే మరో మంత్రి నిల్వలు లేవని ఒప్పుకుంటున్నారన్నారు. ఈ గందరగోళం వల్ల రైతుల రోడ్లపై పడుతున్నారంటే ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యం అని, రైతులు ఇబ్బందులు పడుతుంటే సీఎంకు అస్సలు స్పందన లేదా అని, రైతుల సమస్యలపై ఒక మాట కూడా మాట్లాడకపోవడం దారుణం అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం లో ఒక రైతు కూడా యూరియా కొరత లేదని, 24 గంటలు కరెంటు ఇచ్చి రైతుల పండుగ నిలిచిన ఘనత బి ఆర్ యస్ ప్రభుత్వానిదే అన్నారు. అధికారులు, మంత్రులు వెంటనే స్పందించి యూరియా కోసం ప్రత్యన్మయ ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, యానాల అశోక్ రెడ్డి, దుబ్బాక శ్రీధర్ యాదవ్, అలుగుబెల్లి నర్సిరెడ్డి, కర్నాటి ఉపేందర్, ఎడమ మల్లేష్, రైతులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికి 1 రోజు జైలు శిక్ష

### ఆరుగురికి జరిమానా

సూర్యాపేట టౌన్,ఆగస్టు 26(ప్రజాజ్యోతి):




మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలోని పలు ప్రాంతంలో వాహనాల తనిఖీలు చేపట్టారు.ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ ఎనిమిది మంది (08) పట్టుబడినట్లు ఎస్సై సాయిరాం తెలిపారు.పట్టుబడిన వారిని ఈరోజు 26-08-2025 నాడు కోర్టులో హాజరు పరచగా సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి బి.వి.రమణ ఇద్దరికి ఒక్క రోజు జైలు శిక్ష మరియు రూ.2,000/- జరిమానా,అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన మిగతా ఆరుగురికి (06) కలిపి రూ.11,000/- జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు.

## తురక, కాశ లను ప్రభుత్వం ఆదుకోవాలి

**అతి పేదరికంలో తురక కాశలు జీవిస్తున్నారు**

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతి**

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 26, (ప్రజాజ్యోతి) : కడు పేద జీవితాలను గడుపుతున్న తురక కాశ కార్మికుల సమస్యలను



రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని తుర్కకాశ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ కే బడే సాబ్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కోరారు. మంగళవారం ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. అనేక సంవత్సరాలుగా రాష్ట్రాభివృద్ధిలో తురక కాషా కార్మికులు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అనేకమంది పేదరికంలో జీవిస్తున్నారని ఇండ్లు, విద్యా, ఉపాధి ,పెన్షన్ వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. గుట్టలలో జీవిస్తూ రాళ్లు కంకర తయారు చేస్తూ పేదరికంతో జీవిస్తున్నారన్నారు. 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాలని, ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, పిల్లలకు గురుకుల పాఠశాలలో చదువుకునే అవకాశం కల్పించాలని, ఉచిత వైద్యం అందించాలని, ఉపాధి సంక్షేమ పథకాలను ప్రత్యేకంగా ఇవ్వాలని కోరారు. తమ సమస్యలను అసెంబ్లీలో వినిపించి ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తప్పనిసరిగా ప్రభుత్వంతో మాట్లాడి మీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కరీం, జిల్లా నాయకులు మహమ్మద్ మజహార్, షేక్ మౌలానా, మహమ్మద్ యాకూబ్, సయ్యద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకై మట్టి వినాయకుడిని పూజిద్దాం...!

### ఎమ్మెల్యే బిఎల్ఆర్ - మున్సిపాలిటీలో మట్టి ప్రతిమల పంపిణీ

మిర్యాలగూడ, ఆగస్టు 26,( ప్రజాజ్యోతి ): జి.శ్రీనివాసులతో కలిసి మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా





భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకుడిని పూజించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో డిఎస్పీ రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాసులతో కలిసి మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న పట్టణంతోపాటు కాలుష్యం పెరిగిపోతుందని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వాడటం వలన నీటి కాలుష్యం పెరిగిపోతుందని దీనివలన మానవ మనుగడతో పాటు జలచరాల పరిస్థితి ఇబ్బందికరంగా మారుతుంది అన్నారు. సాంప్రదాయ రీతిలో మట్టి విగ్రహాలను వినియోగించడం వలన కాలుష్య నివారణకు దోహదం చేసిన వారమవుతామని అన్నారు. మండపాల వద్ద ధ్వని కాలుష్యం లేకుండా చూడాలని, తక్కువ సౌండ్ తో భక్తి పాటలు మాత్రమే ఆలపించాలని కోరారు. ప్రతిరోజు పారిశుధ్య కార్మికులు మండపాల వద్ద శుభ్రం చేయాలని, వీధి దీపాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. పరమత సహనం పాటిస్తూ, శాంతి సామరస్యాల మధ్య గణపతి నవరాత్రులను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ వెంకన్న, టిపి సోమేష్, మెప్మా అధికారి బక్కయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, గోదాల జానకిరామ్ రెడ్డి, పాతూరి శరత్ తదితరులు పాల్గొన్నారు.

## షీటీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన

కోదాడ టౌన్, ఆగస్టు 26(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో షీ టీమ్ ఎస్ ఐ మల్లేష్ సూచనలతోకోదాడ పట్టణం లోని తేజ టాలెంట్ స్కూల్లో షీ టీమ్స్ , సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై విద్యార్థి మరియు విద్యార్థినులకు లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ కవిత మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా ఎస్పీ అధ్వర్యంలో షీ టీమ్స్, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో కళాశాలలో, వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వలలో పడి మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎంకార్డ్ వివరాలు, ఓటిపివివరాలు ఇతరులకు




తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపైడయల్ 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైనపాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు మహిళల రక్షణ పై పటిష్టంగా పనిచేస్తున్నామని, ఆకతాయిలా ఆటలు సాగవని, మహిళలను ఆడపిల్లలను గౌరవించాలని తెలియజేశారు అదేవిధంగా ఆత్మ రక్షణ కొరకు మెలుకువలు నేర్చుకోవాలన్నారు. ఎవరైనా మీ ఆత్మగౌరవాన్ని భంగపరిచినట్లయితే షీ టీం నెంబర్ 8712686056 కు సమాచార తెలియజేయవచ్చు అన్నారుటీ సేఫ్ యాప్ గురించి విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమం నందు తేజ టాలెంట్ పాఠశాల ప్రిన్సిపల్ బి.సోమా నాయక్, షి టీమ్ మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి, నాగేంద్రబాబు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మాడుగులపల్లిలో అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు

### 1350 గ్రాముల గంజాయి,22 గంజాయి చాక్లెట్లు,3 బైకులు స్వాధీనం

మిర్యాలగూడ, ఆగస్టు 26,( ప్రజాజ్యోతి ): గంజాయి వ్యసనానికి బానిసలై, ఈజీ మనీ కోసం మరికొందరిని గంజాయి కి అలవాటు చేస్తూ, ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర గంజాయి అక్రమ రవాణా నిందితులు 11 మందిని మాడుగులపల్లి మండల కేంద్రం శివారు పాత రైల్వే క్వార్టర్స్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 1350 గ్రాముల గంజాయి, 22 గంజాయి చాక్లెట్లను, మూడు మోటార్ సైకిల్ లను, 8 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. మిర్యాలగూడ పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిందితులను హాజరు పరిచి, వివరాలను డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు వెల్లడించారు. బీహార్ రాష్ట్రానికి చెందిన రాజ్ కుమార్ పటేల్ మిర్యాలగూడ సమీపంలోని వైష్ణవి రైస్ మిల్లు హమాలీగా పనిచేస్తున్నాడు, పట్టణానికి చెందిన షేక్ సమీర్ తో కలిసి గంజాయి సేవిస్తూ ఉండేవాడని, గంజాయి అక్రమ రవాణా చేసి డబ్బులు సంపాదన సంపాదించాలనే ఆలోచనతో వారికి పరిచయం ఉన్న బీహార్ రాష్ట్రానికి చెందిన సికిందర్ వద్ద తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి తీసుకువచ్చి మాడుగుల పల్లి మండలం పూసలపాడు గ్రామానికి చెందిన కొండేటి యశ్వంత్, కోడెల శివ, బొల్లంపల్లి విష్ణు, బుర్రి లోకేష్, దైద సందీప్, గుండెబోయిన వంశీ, హిందువుల గ్రామానికి చెందిన పందిరి చరణ్ తేజ, మిరియాల వివేకానంద రెడ్డి, దాచారం గ్రామానికి చెందిన



బుర్రి నవీన్ లకు గంజాయి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. ఇదే క్రమంలో ఈనెల 25న నిందితులకు గంజాయి అందుతుందన్న సమాచారంతో సిబ్బంది తో దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద సరుకును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిలో ప్రధాన నిందితులు సికిందర్ షేక్ సమీర్ లు పరారీలో ఉండగా మిగిలిన నిందితులందరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ సంఘటనలో నిందితులపై కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆపరేషన్ పరివర్తనలో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు కేసును చాకచక్యంగా ఛేదించిన మిర్యాలగూడ రూరల్ సీఐ పి. నాగదుర్గ ప్రసాద్, మాడుగులపల్లి ఎస్సై ఎస్ కృష్ణయ్య, ఏఎస్ఐ లు నరసింహారావు,జాఫర్, వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు ఎస్.సైదులు, ఏం సైదిరెడ్డి, పి అనిల్, ఎస్ ఆంజనేయులు వై యాదయ్య జి నరేష్, బి సైదులు,వి. శ్రీను నాయక్, సురేష్ లను డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గంజాయి సేవించిన విక్రయాలు జరిపిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పై నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలని కోరారు.

## స్థానిక ప్రాథమిక ఆసుపత్రి పునరుద్ధరించాలి

**పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ఆర్డిఓకి వినతిపత్రం అందజేత**

**చండూరు ఆగస్టు 26 ( ప్రజా జ్యోతి):** చండూర్ మున్సిపల్ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి శిథిలావస్థలోకు వచ్చి కృంగిపోయి కోల్పోయే ప్రమాదంలో ఉన్నది. మొత్తం పగుళ్లతో



నిండి పాములు విషపురుగులకు నిలియంగా మారింది. ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ భవనాన్ని గౌరవ జిల్లా కలెక్టర్ పరిశీలించి తక్షణమే మార్చాలని కూడా చెప్పారు. అయినా ప్రక్షాళన లేదు. కావున ప్రజలు ఇబ్బందుల రిత్య ప్రజా ప్రయోజనాల కోసం తక్షణమే వేరే చోట మార్పు చేసి ఉన్న చోటనే భవనాన్ని కూల్చివేసి 30 పడకల ఆసుపత్రి గా పునరుద్ధరణ చేయాలని. పలువురు బీజేపీ నాయకులు వ్యక్తం చేశారు. అలాగే ఆస్పత్రి సిబ్బంది కూడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా మంచిగా చూడాలని తమరి ద్వారా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు



శ్రీహరి, సింగిల్ విండో డైరెక్టర్ బోడా ఆంజనేయులు, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి అన్నపర్తి యాదగిరి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి సామ వెంకటరెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి ఇరిగి ఆంజనేయులు, జిల్లా నాయకులు కళ్లెం సురేందర్ రెడ్డి, తడకమల్ల శ్రీధర్, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, ఉపాధ్యక్షులు కోమటి ఓంకారం, చేనగోని శేఖర్, పార్టీ కోశాధికారి మంచుకొండ సాగర్, పార్టీ కార్యదర్శులు ముష్టిపల్లి జీవన్ బూత్ అధ్యక్షులు తోకల రవీందర్, చిట్టిపోల వెంకట తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి

నలుగుపిండి నుండి పార్వతి అమ్మ ఊపిరి
పోయగ అవతరించినావు
తల్లి మాటను శిరసావహించి
మహాదేవుడుని ఎదిరించినావు

పల్లె పట్నం జనులంద నిను
కొనియాడుతూ
స్వాగతం సుస్వాగతం పలుకుతున్నారు
దివి నుండి బువికి రావయ్య ఓ గౌరీ
తనయా
పూలు మామిడి తోరణాలతో అలంకరించి
కుడుములు ఉండ్రాళ్లు నైవేద్యముగా
పెట్టామయ్యా రావయ్య ఓ గణపయ్య

విఘ్నలకు అధిపతివి నీవయ్యా
అవిఘ్నమనే ఆశేస్సుల నియ్యవయ్యా
భక్తి శ్రద్ధ లతో చేసిన పూజలు అందుకొని
పర్యావరణాన్ని పరిరక్షించుకునే బుద్ధి
నియ్యవయ్య



తల్లిదండ్రుల కంటే
మించిన
పుణ్యక్షేత్రాలు ఏమీ
లేవు అని భావించి
వారి చుట్టూ
ప్రదక్షిణలు చేసి

గణనాథుడవయినావుజి
కుంజరము వక్త్రము తెచ్చి పెట్టగ నీవు
గజాననుడవయినావు

మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని
పరిరక్షిద్దాం
ఆదిపూజ్యుడికి అభివందనం
పార్వతీనందనుడికి ప్రియవందనం చేస్తూ
మీకు మీ కుటుంబ సభ్యులకు వినాయక
చవితి శుభాకాంక్షలు

రచన..
మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ
డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218

## గణేష్ ఉత్సవాల నిర్వహణ కమిటీ వారు కచ్చితంగా పోలీస్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలి

మఠంపల్లి ఆగస్టు 26 ప్రజా జ్యోతి మఠంపల్లి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు వినాయక చవితి సందర్భంగా పోలీసు వారి సూచనలు చేశారు.ప్రతి గ్రామంలోని గణేష్ కమిటీ ఆర్గనైజర్స్ వారు పోలీస్ ఆన్లైన్ పోర్టల్ వివరాలు నమోదు



చేసుకోవాలిని,గణేష్ మండపం పెట్టిన ప్రదేశాన్ని పోలీసు వారి సహకారంతో జియో టాకింగ్ చేసుకోవాలి,విగ్రహం ప్రతిష్టించిన దగ్గర నుండి నిమజ్జనం వరకు కూడా కమిటీ సభ్యులు మండపంలోని పడుకోవాలి, మండపంలో స్వామివారి లడ్డును జాగ్రత్తగా కమిటీ వారు చూసుకోవాలి,ఎట్టి పరిస్థితుల్లో కూడా మండపం దగ్గర డిజెలు పెట్టి శబ్ద కాలుష్యం చేయవద్దు అని,గాలివానకు మండపం పడిపోకుండా జాగ్రత్తగా చూసుకోవాలని,మండపం వైపు విగ్రహం దగ్గరికి పశువులు రాకుండా చూసుకోవాలి మండపం దగ్గరికి గుర్తు తెలియని వ్యక్తులు అనుమానితులు ఎవరు వచ్చిన కూడా వెంటనే పోలీసువారికి తెలియజేయాలని మండపం కట్టిన దగ్గర ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గంగా ప్రక్కదారి చూపించాలి మరియు ఏర్పాటు చేసుకోవాలి కమిటీ వారు స్వామి వారి ప్రతిష్ట దగ్గర నుండి నిమజ్జనం వరకు కూడా నిష్ఠతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలి పూజలకు వచ్చేటువంటి మహిళలకు భక్తులకు ఎలాంటి అవాంఛనీయ ఇబ్బందులు జరగకుండా కమిటీ వారు జాగ్రత్తగా ఏర్పాట్లు చూసుకోవాలి అని అన్నారు.అంతేకాకుండా ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరిగినా కూడా వెంటనే మఠంపల్లి పోలీస్ వారికి తెలియజేయాలని ఎస్సై బాబు అన్నారు.

## జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలకు
# నిజామాబాద్ జిల్లా క్రీడా కారులు ఎంపిక



**ఆగస్టు 26 ప్రజా జ్యోతి నిజామాబాద్:** ఈనెల అదిలాబాద్ జిల్లాలో 5%ష్ట% సీనియర్ మహిళల మరియు పురుషుల బేస్ బాల్ పోటీలు నిర్వహించడం జరిగింది ఈ టోర్నమెంట్లో బాలికలకు ప్రథమ స్థానం నిలిచినందున జట్టు విజయానికి ముందుండి నడిపించినటువంటి సౌమ్యారాణి ఆర్మూర్ టీఎస్ డబుల్ ఆర్ ఎస్ డిగ్రీ కళాశాల శృతి జీజీ కాలేజ్ నిజామాబాద్ అనూష శరణ్య టీఎస్ డబుల్ ఆర్ ఎస్ సుద్దపల్లి పురుషుల విభాగంలో సాయికుమార్ జి జి కాలేజ్ ఈ క్రీడాకారులు 28 నుండి 31 వరకు మహారాష్ట్ర అమరావతిలో జరగబోయే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలంగాణా రాష్ట్ర బేస్ బల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్వేతా మేడం తెలిపారు ఈ క్రీడాకారులను జిల్లా అధ్యక్షులు ఎల్ మధుసూదన్ రెడ్డి జిల్లా సెక్రటరీ సొప్పరి వినోద్ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష ప్రభాకర్ రెడ్డి కార్యదర్శులు మరకంటి గంగామోహన్ జిల్లా సాఫ్ట్ బల్ అకాడమీ కోచ్ నరేష్ మౌనిక పీఈటీలు జోష్ణ నర్మద మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు

## కమ్మర్‌పల్లి మండల అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు

**కమ్మర్‌పల్లి ఆగస్ట్ 26, (ప్రజా జ్యోతి)** కమ్మర్ పల్లి మండలంలో అంతరపాఠశాలల క్రీడల గురించి మండల విద్యాధికారి నేర ఆంధ్రయ్య ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల హెడ్మాస్టర్లు, ఫిజికల్ డైరెక్టర్లు, ఫిజికల్ ఎడ్యుకేష్ టీచర్లు,కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో అమీర్ నగర్ గ్రామస్తులు ఈ క్రీడా పోటీలు నిర్వహించడానికి స్వచ్ఛందంగా ముందుకు రావడం జరిగింది. అందరు మండల పాఠశాలల క్రీడా పోటీల తేదీలపై చర్చించారు. అందరిలో ఒప్పుకొని ఈ ఏడాది క్రీడా పోటీలను సెప్టెంబర్ 8 ,9 ,10 తేదీలలో నిర్వహించాలని నిర్ణయించారు. మండల స్థాయి క్రీడలకు క్రీడల నిర్వహణ పాఠశాల హెడ్మాస్టర్ కన్వీనర్ గా మరియు పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్ సెక్రటరీగా నాగేష్ పీడీ, కో - ఆర్గనైజింగ్ సెక్రటరీ గా రాజేందర్ వ్యవహరిస్తారని తెలియజేశారు. ఈ క్రీడా పోటీలకు గ్రామ వీడిసి ఆమోదం కూడా అందిందని అలాగే ఈ పోటీలు అమీర్ నగర్ గ్రామంలో నిర్వహిస్తామని వెల్లడించారు.

## డయల్ 100 మిస్ యూస్, మూడు రోజుల జైలు శిక్ష



**కమ్మర్‌పల్లి ఆగస్టు 26,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో డయల్ 100 కు ఫోన్ చేసి మిస్ యూస్ చేస్తూ న్యూసెన్స్ చేసి పోలీసుల సమయాన్ని వృధా చేసిన కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన తన్నీరు వెంకటేష్ కు మూడు రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు కమ్మర్ పల్లి ఎస్సై జి అనిల్ రెడ్డి తెలిపారు. 100కు అనవసరంగా పలుమార్లు ఫోన్ చేసి న్యూసెన్స్ క్రియేట్ చేసిన తన్నీరు వెంకటేష్ పై తొలుత కేసు నమోదు చేసినట్లు తదుపరి ఆ వ్యక్తిని ఆర్మూర్ కోర్టులో హాజరుపరచగా ఆర్మూర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ మూడు రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు, తెలిపారు. డయల్ 100 ప్రజల అత్యవసర అవసరాల కోసం ఏర్పాటు చేసిన సదుపాయం. ఇబ్బందుల్లో ఉన్నవారు సహాయం కోసం ఈ నంబరుకు కాల్ చేస్తే పోలీసులు తక్షణమే స్పందిస్తారు. అలాంటి సదుపాయాన్ని దుర్వినియోగం చేస్తే తప్పక కఠిన చర్యలు తీసుకుంటాం అని కమ్మర్పల్లి ఎస్సై జి. అనిల్ రెడ్డి తెలిపారు.

# మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

– చత్రపతి శివాజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా పెరమండ్ల



**మాచారెడ్డి ఆగస్టు 26.(ప్రజా జ్యోతి)** మాచారెడ్డి మండల కేంద్రంలో చత్రపతి శివాజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. యం. పెరమాండ్లు సౌజన్యంతో.. మండల కేంద్రంలో వందకు పైగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది.. అనంతరం నిర్వాహకులు సురేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం... చత్రపతి శివాజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. ఎం పెరమాండ్లు సౌజన్యంతో దాదాపు 12 సంవత్సరాలుగా లక్షకు పైగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారని ఈ సంవత్సరం మాచారెడ్డి మండలం కేంద్రంలో ఫౌండేషన్ వారు మట్టి వినాయకులను పంపిణీ చేయడం సంతోషంగా ఉందని. అందరూ మట్టి వినాయకులనే పూజించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు బుస సురేష్ జనరల్ సెక్రటరీ కిషన్ గౌడ్ సుతారి రవి, నర్సింలు అనిల్, హనుమండ్లు, స్వామి గౌడ్, దేవరాజ్ గౌడ్ తదిరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో ఆదర్శ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**గాంధారి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ విద్యార్థులు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో రాణించారు. కామారెడ్డి లోని ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన ఈ పోటీలలో విద్యార్థులు ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. ఈ విజయంపై పాఠశాల ప్రిన్సిపల్ మహేందర్ మాట్లాడుతూ, "మా విద్యార్థులు క్రీడలలో కూడా ప్రతిభ కనబరచడం గర్వకారణం. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాం" అని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ మహేందర్‌తో పాటు ఉపాధ్యాయుల బృందం విద్యార్థులను అభినందించరు.

# మా దరఖాస్తుల సంగతేంటి.?

తహసీల్దార్ రేణుక చౌహన్‌ను నిలదీసిన లబ్ధిదారులు

**గాంధారి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు మంగళవారం రోజు దళితులు, గిరిజనులు ఆందోళనకు దిగారు. భూభారతి పథకంలో దరఖాస్తులు పెట్టుకున్న తమ ఫైళ్ళు ఏ స్థితిలో ఉన్నాయో తెలియజేయాలని వారు తహసీల్దార్ రేణుక చౌహన్ ను నిలదీశారు. మతుసంగం శివారులోని సర్వే నంబర్లు 119, 175లో 60 ఎకరాల భూమిను గత పదిహేనేళ్లుగా 45 మంది కుటుంబాలు సాగు చేసుకుంటున్నారని వారు వివరించారు. అయితే అక్కడి భూస్వాములు అక్రమంగా భూమిని కబ్జా చేసి పామాయిల్, వరి పంటలు వేసుకుంటున్నారని ఆరోపించారు. మేము కాస్తులో ఉన్నామని చెప్పుకోవడం కోసం ఇది ఒక కొత్త డ్రామా ఆడుతున్నారు. ప్రభుత్వ అధికారులు కూడా భూస్వాములకే తోడవుతున్నారు. దళిత%-%గిరిజనులను మాత్రం పక్కనబెడుతున్నారు" అని సిపిఎం నాయకులు విమర్శించారు. సర్వే చేయాలంటే భూమి సాగు చేసుకుంటున్న దళితులను పిలవకుండా, భూస్వాములకే నోటీసులు పంపడం అన్యాయమని వారు మండిపడ్డారు. "భూమి ఉన్న వారికి భూమి అంటున్నారు. కానీ భూమిలేని దళిత%-%గిరిజనులకు మాత్రం ఏ సాయం అందడం లేదు" అని అన్నారు. తక్షణమే పూర్తి స్థాయి సర్వే చేసి మా భూములు మాకు అప్పగించాలి" అని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోతిరాం నాయక్, గిరిజన సంఘ జిల్లా కార్యదర్శి ప్రకాష్, మధు, కిషన్ రావు, రాములు, సాయిలు, చందర్, సంఘవ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో వినాయక ఉత్సవాల హంగామా



**మోర్తాడ్ ఆగస్టు 26(ప్రజాజ్యోతి)** అత్యంత వైభవోపేతంగా ప్రతి ఏట జరిగే వినాయక నవరాత్రి ఉత్సవాలకు గ్రామాలలో హంగామా కనిపిస్తోంది. వినాయక చవితిని బుధవారం పురస్కరించుకుని ప్రారంభమయ్యే ఉత్సవాలు 9 రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించేందుకు గణేష్ మండళ్లు సిద్ధమవుతున్నాయి. గడిచిన వారం రోజులుగా భాజా భజన్త్రీలు భజనలతో వినాయక విగ్రహాలను గణేష్ మండళ్లు గ్రామాలకు తరలించాయి. జాతీయ రహదారులపై గ్రామీణ రహదారులపై ఎటు చూసినా శోభాయాత్రల దృశ్యాలే కనిపించాయి. ఈసారి ఎక్కువగా గ్రామాలలో భారీ గణేష్ ని విగ్రహాలే దర్శనమిస్తున్నాయి. భారీ మండపాలను ఏర్పాటు చేసిన గణేష్ మండళ్లు విద్యుత్ దీపాలు రంగురంగుల కాగితాలు పూలతో అందంగా అలంకరిస్తున్నారు. 6 నుండి 25 ఫీట్ల ఎత్తు వరకు గణేష్ విగ్రహాలు వస్తుండడంతో ట్రాన్స్కో అధికారులు దగ్గరుండి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ఏర్పాటు చేస్తున్నారు. అన్ని మండల కేంద్రాల్లోనూ గ్రామాల్లోనూ పోలీస్ శాఖ రెవిన్యూ శాఖ అధికారులు శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించి వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణం లో నిర్వహించాలని సూచించింది. దానికి తోడు ఆన్లైన్లో గణేష్ మండపాల వివరాలను నమోదు చేయించడంతో బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీస్ శాఖకు మార్గం సుగమమైంది.

**తొమ్మిది రోజులే ఉత్సవాలు**

ఇదిలా ఉండగా ఈసారి వినాయక నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజులు మాత్రమే నిర్వహించుకోవాలని వేద పండితులు గ్రామ పౌరోహితులు సూచిస్తున్నారు. ఈనెల 27న ప్రారంభమయ్యే వినాయక నవరాత్రి ఉత్సవాలు సెప్టెంబర్ 5 ఐదవ తేదీన నిమజ్జనం చేయాల్సి ఉంటుందని, ఇప్పటికే ప్రకటనలు జారీ చేశారు. వాస్తవానికి ప్రతి ఏటా వినాక నవరాత్రి ఉత్సవాలను గ్రామాలలో 11 రోజులపాటు నిర్వహించుకుంటూ వస్తున్నారు. అయితే ఈసారి సెప్టెంబర్ 7న చంద్రగ్రహణం వస్తున్న నేపథ్యంలో అంతకుముందే వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం పూర్తి కావాలని స్పష్టం చేస్తున్నారు. డీజే ల కోసమో మరి ఇతర అవసరాల కోసమో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని వాయిదా వేయవద్దని స్పష్టం చేస్తున్నారు. అయితే ఈసారి డీజే లకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదని, పోలీస్ శాఖ ఇప్పటికే గట్టిగా స్పష్టం చేసింది. ఈ నిర్ణయం పట్ల ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం కూడా ఇలాగే ప్రకటన జారీ చేసినప్పటికిని చివరి క్షణంలో డీజే లకు అనుమతినివ్వడం జరిగిందని ఈసారి మాత్రం అలాంటి అవకాశాలు ఇవ్వవద్దని వారు కోరుతున్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని, భజనలు అర్చనలు గణపతి హోమాలు నిర్వహించుకోవడం ద్వారా ఆశించిన ఫలితాలు పొందవచ్చని, అన్ని విఘ్నాలను అధిగమించే శక్తిని స్వామి ప్రసాదిస్తాడని వేద పండితులు స్పష్టం చేస్తున్నారు.

# ప్రజాసేవలో ద్రోణవల్లి సతీష్

– కార్యకర్త స్థాయి నుండి నియోజక వర్గ స్థాయి వరకు – పదవిలో ఉన్న లేకపోయినా క్యాడర్ ఆయన వెంటే – పదవులు ముఖ్యం కాదు ప్రజల్లో ఉండాలి



**బాన్సువాడ ఆర్ సి 26 ఆగస్టు (ప్రజా జ్యోతి )** రాజకీయ రంగంలో పదవుల కోసం పోరాడేవారు అనేకమంది ఉంటారు. పదవులు లేకున్నా ప్రజా సేవతో గుర్తింపు పొందిన వ్యక్తుల సంఖ్య చాల తక్కువే. అలాంటి వారిలో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన ద్రోణవల్లి సతీష్ పేరు ప్రత్యేకంగా వినిపిస్తుంది. సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి..సతీష్ జీవితంలో "చేతికి ఎముకలేదన్నట్లు" సహాయం అందించడం ఆయనకు అలవాటు. గ్రామాల్లో ఆలయాల అభివృద్ధికి సహాయం చేయడం, విద్యార్థులకు ప్రోత్సాహం ఇవ్వడం, నిరుపేదలకు అండగా నిలవడం ఆయన నిత్యకృత్యమే. రాజకీయ రంగంలో పదవిలో ఉన్నా లేకపోయినా, ప్రజా సేవే తన అసలు పిలుపు అని ఆయన నిరూపిస్తున్నారు. రాజకీయ ప్రస్థానం..1992లో సాధారణ టిడిపి కార్యకర్తగా రాజకీయాల్లో అడుగుపెట్టిన సతీష్, క్రమ క్రమంగా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించు కున్నారు. 1993లో మండల తెలుగు యువత కార్యదర్శి, ఎన్నికల కమిటీ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టారు. 1994లో బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పనిచేసి ఆయన సామర్థ్యాన్ని చాటుకున్నారు. 2001లో బీర్కూర్ జడ్పీటీసీగా ఎన్నికై ప్రజలకు మరింత చేరువయ్యారు.

పోచారం తో సన్నిహిత్యం.. దూరందీర్ఘకాలం పాటు మాజీ మంత్రి, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడిగా, పెద్ద కుమారుడిగా ఉన్న సతీష్ ఆయనకు కఠిన సమయాల్లో బలంగా నిలిచారు. అయితే,గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఆ బంధం దూరమైంది. తరువాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ శెట్కర్ విజయానికి కృషి చేయడం ద్వారా సతీష్ తన దిశను మార్చుకున్నారు.

**కాంగ్రెస్ వైపు అడుగులు..**

ప్రస్తుతం ఆయన కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండి, బాన్సువాడ కాంగ్రెస్ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డితో దగ్గరగా ఉంటున్నారు. పార్టీనీ బలపరిచే పనిలోనూ ఆయన పాత్ర ప్రస్తావనీయమే. బలమైన స్థానిక క్యాడర్,నమ్మకమైన వర్గం ఆయన బలం.ప్రత్యేకత ఏమిటి?సతీష్ రాజకీయ జీవితంలో ముఖ్యమైన విషయం,పదవుల కోసం ఎప్పుడూ పాకులాడలేదు. తనకు నమ్మకంగా ఉన్న నాయకుల కోసం కష్టపడటమే ఆయన ధోరణి. ఇది ఆయనను మిగతా నాయకులకన్నా ప్రత్యేకంగా నిలబెడుతోంది.

**భవిష్యత్ అవకాశాలు..**

.బాన్సువాడలో కాంగ్రెస్ శక్తివంతంగా నిలబడాలంటే ద్రోణవల్లి సతీష్ వంటి నేతల పాత్ర కీలకం కానుంది. గ్రామ స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు బలమైన అనుబంధాలు కలిగి ఉండడం,నిష్పక్షపాత సేవలతో గుర్తింపు పొందడం ఆయన భవిష్యత్ రాజకీయాల్లో పెద్ద ప్లస్‌గా మారే అవకాశం ఉందనీ నియోజక ప్రజలు చర్చించుకుంటున్నారు.

## గాంధారిలో 42 సీసీ కెమెరాల ప్రారంభం: జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర







**గాంధారి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలో మంగళవారం రోజు నూతనంగా ఏర్పాటు చేసిన 42 సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ప్రారంభించారు. నేరాలను అరికట్టడంలో, నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసుల పనిని చేస్తుంది. ఇవి ప్రజలకు భద్రతా భావన కలిగించడమే కాకుండా, నేరాలను నియంత్రించడంలో అత్యంత సహాయపడతాయి," అని ఎస్పీ అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వ్యాపారవేత్తలు, సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్ సంజీవ్, మాజీ ఎంపీటీసీలు తూర్పు రాజు, శ్రీనివాస్, వీడీసీ నాయకులు మల్లేష్, సాయిలు, సాయికుమార్, బెజుగం సంతోష్, సత్యం లకు అభినందనలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో ముఖ్యపాత్ర పోషించిన ఎస్సై ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ రవి, సంజయ్ లను ప్రత్యేకంగా సన్మానించారు. గాంధారి మండల ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, ప్రధాన చౌరస్తాలు, గ్రామంలోని కీలక ప్రదేశాల్లో ఈ సీసీ కెమెరాలు అమర్చబడ్డాయి. వీటిని జియోట్యాగింగ్ ద్వారా కామారెడ్డి కమాండ్ కంట్రోల్‌కు, అనంతరం హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయనున్నారు. నేరస్తుడు ఎక్కడ దాక్కున్నా, సీసీ కెమెరా చూపిస్తే తప్పించుకోలేడు. నేరస్తులు సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతాల్లో నేరం చేయడానికి భయపడతారు," అని ఎస్పీ అన్నారు. ప్రతి ఇంటి ఆవరణలోనూ, ప్రతి వ్యాపార కేంద్రంలోనూ కెమెరాలు ఉండాలని సూచించారు. "దొంగతనాలు, అనుకోని ఘటనలు జరిగినా సీసీ కెమెరాల ద్వారా నేరస్తులను పట్టుకోవడం సులభం అవుతుంది. వ్యాపారులు లక్షల రూపాయలు పెట్టి షాపులు పెడుతున్నారు. కేవలం 20%-%30 వేల రూపాయలతో కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అత్యంత అవసరం," అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కే. నర్సింహారెడ్డి, డీఎస్పీ ఎస్. శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, గాంధారి ఎస్సై ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలపను స్వాధీనం



**కమ్మర్‌పల్లి. ఆగస్టు 26,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం కొనసమందర్ గ్రామ అడవి పరిధిలోని శివారులో అక్రమంగా నరికివేసిన కలపను ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవీందర్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేశారు. అక్కడ గుర్తుతెలియని వ్యక్తులు వదిలిపెట్టి పారిపోయిన కలపను అధికారులు స్వాధీనం చేసుకొని ఫారెస్ట్ కార్యాలయానికి తరలించారు.

## అడ్లూర్ ఎల్లారెడ్డిలో మట్టి వినాయకుల పంపిణీ



**సదాశివనగర్ ఆగస్టు 26 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ ఆవరణలో మట్టి వినాయక విగ్రహాలను సీనియర్ జర్నలిస్ట్ రాంశెట్టి భూపతి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారీస్ ఆధ్వర్యంలో 500 వినాయక ప్రతిమలను గ్రామస్తులకు అందించారు. మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసినందుకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి సిడిసి చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్, అడ్లూర్ ఎల్లారెడ్డి సోసైటీ చైర్మన్ సదాశివ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోలిపెల్లి మహేందర్ రెడ్డి, వీడిసి అధ్యక్షులు మదాం సత్యం, వ్యాపారవేత్త పైడి సంతోష్ రెడ్డి, నాయకులు పైడి జనార్దన్, శ్రీనివాస్ శర్మ పంతులు, చక్రధర్ గౌడ్, గడ్డం రాజ్ కుమార్, ఆకుల కృష్ణ, సురేష్ రెడ్డి, గంగాధర్, సంగారెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

– శాంతి యుతంగా వినాయక చవితి సంబరాలు జరుపుకోవాలి – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు



**మెదక్ ప్రజాజ్యోతి 26 ఆగస్టు :** పర్యావరణాన్ని పరిరక్షించడంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు.మంగళవారం జిల్లా కలెక్టరెట్ కార్యాలయం లో కలెక్టర్ 2000 మట్టి గణపతి ప్రతిమలు పాత్రికేయులకు, జిల్లా అధికారులకు మట్టి విగ్రహాల పంపిణీ చేశారు.ప ర్యావరణ కాలుష్య రహిత వినాయక ప్రతిమలను ఉ పయోగించి సాంప్రదాయ బద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులుప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఈ సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.పోలీస్ వారి సలహాలు సూచనలతో శాంతియుతంగా పండుగ నిర్వహించుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా శాంతియు తంగా మతసామరస్యాలకు ప్రతీకగా వినాయక పండుగను జరుపుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సహకారంతో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో ఉచిత మట్టి గణపతుల కలెక్టర్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొని కలెక్టరేట్లో పని చేసే అన్ని శాఖల సిబ్బందికి ఇతర ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.. జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు వినాయక చవితి ప్రాముఖ్యతను వివరిస్తూ వినాయక మండప నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సూచనలు సలహాలు అందించారు. సర్వ విఘ్నాలకు అధిపతి వినాయకుడని వినాయక చవితి పండుగను ప్రజలందరూ అత్యంత భక్తి పారవశ్యంతో జరుపుకోవా లని ఉద్దేశంతో జిల్లా పాలన యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేసిందన్నారు. విద్యుత్ లైన్లేదా ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర మండపాలు వేయకూడదని సూచించారు. మండపాలు ఏర్పాటు చేసుకునేవారు పోలీస్ వారి అనుమతి తప్పనిసరి అని సూచించారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా మండపాలు ఏర్పాటు చేయు ప్రదేశంలో తప్పనిసరిగా డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. భద్రత దృశ్య మండపాలలో ఎలక్ట్రిసిటీ, పోలీస్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, అధికారుల ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా పొందుపరచాల న్నారు.మండపాల నిర్మాణ పనులు నిపుణులకు అప్పగించండి. విద్యుత్ పనులు సొంతంగా చేయొద్దు. అని సూచించారు.మండపాల కోసం రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయొద్దు. ప్రజలకు అసౌకర్యం కలిగించొద్దు. అని అన్నారు.డీజేలకు అస్సలు అనుమతి లేదని రాత్రి 10గంటల తర్వాత మైక్ వాడొద్దు.అన్నారు.మైక్లు వాడేటప్పుడు సౌండ్ లెవెల్స్ ప్రభుత్వ నిబంధనల మేరకే ఉండాలన్నారు.మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల న్నారు.వర్షాలను దృష్టిలో పెట్టుకొని మండపాలు, ఇతర ఏర్పాట్లు చేయాలి.భక్తుల తాకిడికి తగినట్లుగా మండపాల వద్ద ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. విగ్రహాల తరలింపులో కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.ట్రాఫిక్ ఎక్కువగా ఉండే సమయంలో విగ్రహాలు తరలించొద్దు. రద్దీ తక్కువగా ఉండే సమయంలోనే తరలించండి. విగ్రహం ఎత్తుని బట్టి ముందుగానే రూట్ ఎంచుకోండి. నిపుణులైన డ్రైవర్లను నియమించుకోండి. చిన్న వాహనాల్లో భారీ విగ్రహాలు తరలించ వద్దన్నారు. ఏదైనా సమస్యలుంటే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1912 లేదా ఏ ఈ/లైన్మన్‌లను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, బీసీ సంక్షేమ అధికారి జగదీష్, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పంపిణీ చేసిన రామకోటి రామరాజు దంపతులు

- 2000 వేల మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన రామకోటి సంస్థ
- గత వారం రోజుల నుండి గణపతులను తయారిలో రామకోటి







**రాయపోల్/ గజ్వేల్ ఆగస్టు 26 ప్రజా జ్యోతి** వినాయక చవితికి పండుగ పర్వదినాన్న మట్టి గణపతులనే వాడాలని ప్లాస్టరప్ తో జీవారసులకు ముప్పు వాటిల్లుతుందని భక్తులకు రామకోటి కార్యాలయంలో మంగళవారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. అనంతరం మట్టి గణపతులను రామకోటి కార్యాలయంలో భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు రామకోటి రామరాజు దంపతులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 21 సంవత్సరాలనుండి ఏ ఆటంకము లేకుండా స్వయంగా తయారుచేసి భక్తులకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత వారం రోజుల నుండి మా కుటుంబ సభ్యులం అందరం కలిసి మట్టితో గణపతులను తయారు చేయడం మా అదృష్టం అని ఆనందాన్ని తెలిపారు గత 2 రోజుల నుండి రామకోటి కార్యాలయంలో భక్తులకు గణపతులను పంపిణి చేస్తున్నామన్నారు. ఇప్పటికి 2000 వేల మట్టి విగ్రహాలు పంపిణి చేశామన్నారు. భగంతునికి సేవకు మించిన భాగ్యం మరొకటి లేదన్నారు. అందరికి గణపతి ఆశీస్సులు కలగాలని కోరారు.

## మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

– కాంగ్రేస్ నేత నాయిని వెంకట్ గౌడ్ (గజిని)



**కొల్చారం (ప్రజాజ్యోతి) ఆగస్టు 26:** ఆదిదేవుడు విఘ్నేశ్వరుడు దీవెనలతో విగ్నాలన్ని తొలగిపోవాలని కోరుతూ మండల ప్రజలందరికి కాంగ్రేస్ నేత నాయిని వెంకట్ గౌడ్ (గజిని) వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం నాడు అయన మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినం పురస్క రించుకుని మండల ప్రజలందరికీ సకలశుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని గణనాథున్ని వెంకట్ గౌడ్ (గజిని) కోరుకున్నట్టు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాతో, అభివృ ద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తి శ్రద్ధలతో వినాయకున్ని ప్రార్థించి దేవ దేవుని అనుగ్రహం పొందాలని నాయిని వెంకట్ గౌడ్ (గజిని) స్పష్టం చేశారు.

## ఇల్లేందుల శ్రీనివాస్‌కు మట్టి గణపతిని అందజేసిన రామకోటి



**గజ్వేల్ ఆగస్టు 26 ప్రజా జ్యోతి** మట్టి గణపతులే శ్రేస్కారమణి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు మంగళవారం నాడు ప్రముఖ వ్యాపారవేత్త ఇల్లేందుల శ్రీనివాస్ గారికి మట్టి గణపతిని అందజేశారు. మట్టి విగ్రహాన్ని ప్రతిష్టించి పర్యావరాన్ని అందరు పరిరక్షించాలని కోరారు.

## విఘ్నేశ్వరుని దయతో విఘ్నాలన్ని తొలగాలి

మెదక్ మాజీ యం ఎమ్మెల్యే, యం పద్మ దేవేందర్ రెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి ) ఆగస్టు 26 :** విఘ్నేశ్వరుడి దయతో విఘ్నాలు తొలగాలి సకల కార్యక్రమాలకు ముందు ప్రథమంగా పూజించేది వినాయకుడిని వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి కోరారు. వినాయక చవితి సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి దయతో విఘ్నాలు తొలిగిపోవాలని,ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతి ప్రతిమలను పూజించాలన్నారు. మట్టి గణపతే మహాగణపతి అన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఒక స్వర్ణ యుగం: రాములు నేత



**జహీరాబాద్, ఆగష్టు 26(ప్రజా జ్యోతి న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అనేక రకాల ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జహీరాబాద్ పట్టణంలోని 11వ వార్డులో గల 44వ చౌక ధరల పంపిణీ కేంద్రంలో 11వ వార్డు ప్రజలకు సుమారు 180 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. చాలా రోజుల నుండి రేషన్ కార్డుల పంపిణీ లేనందుకు రేషన్ కార్డుల్లో చిన్నపిల్లల పేర్లు నూతన వధువుల పేర్లు చేర్పించలేని పరిస్థితులలో ఇదివరకే కార్డు లేని వ్యక్తులు అనేక రకాల ఇబ్బందులు పడ్డారు. ప్రజా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డులు అందివ్వడానికి ముందుకు విచ్చేసిన ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని అన్ని మారుమూల ప్రాంతాల్లో పేద ప్రజలకు రేషన్ కార్డు పంపిణీ చేయడం జరిగింది. ఇందుకు ప్రజలు ఆనందం వ్యక్తం చేసి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ కి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ గిరిధర్ రెడ్డి కి జహీరాబాద్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఏ. చంద్ర శేఖర్ కి సీనియర్ నాయకులు డా.సిద్ధము ఉజ్వల్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో 11వ వార్డ్ మాజీ కౌన్సిలర్ పి.రాములు నేత, సీనియర్ నాయకులు మాధవరెడ్డి నగేష్ వీరన్న అదేవిధంగా వార్డు ఆర్పీలు వరలక్ష్మి మాధవి వాడు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సీసీ కెమెరాల నిఘానిడలో వెంకట్రావుపేట గ్రామం

– మొట్టమొదటిగా సోలార్ సిస్టంతో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ప్రారంభించిన తొగుట సిఐ లతీఫ్, ఎస్ఐ రవికాంత్ రావు





**తొగుట ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):** పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకట్రావుపేట గ్రామంలో సోలార్ సిస్టంతో 04 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు రఘుపతి రావు, కనకాల నర్సింలు ,పెంటోజి, అంజయ్య గౌడ్, పంది రాజు, మిద్దె సంతోష్, కోటి, సూరజ్ సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది దాతలతో కలిసి సీసీ కెమెరాలు తొగుట సిఐ లతీఫ్ ఎస్ఐ రవికాంత్ రావు గ్రామ విపిఓ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తొగుట సిఐ లతీఫ్, మాట్లాడుతూ తొగుట సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు వివిధ సంఘాల నాయకులు సహకరించాలని సూచించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. నూతనంగా సోలార్ సిస్టంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ఇదే మొదటిదని తెలిపారు. సీసీ కెమెరాలు ఉన్నచోట నేరస్తులు నేరం చేయడానికి వెనుకడుగు వేస్తారని చెప్పారు. ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ రక్షణ కల్పించడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా ఎన్నో ముఖ్యమైన కేసులు చేదించడం జరిగిందన్నారు. మరియు సైబర్ నేరాల పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియా అవసరం మీదకే ఉపయోగించుకోవాలని తెలిపారు. గంజాయి ఇతర మత్తుపదార్థాల నిర్మూలనకు ప్రజల సహకారం చాలా ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా యువకులు విద్యార్థులు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. వారి ప్రవర్తనలో ఏమైనా మార్పు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని తెలిపారు.గ్రామంలో ఏవైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదంటే డయల్ 100 కాల్ చేసి తెలపాలని సూచించారు.ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉ ండి సేవలు అందిస్తామన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించిన దాతలను గ్రామ విపిఓ కానిస్టేబుల్ భానును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలు తొగుట పోలీస్ సిబ్బంది నాగరాజు, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 63 లక్షల గంజాయి పట్టివేత

– ముగ్గురిపై కేసు నమోదు – ఇద్దరి అరెస్ట్.. రెండు కార్లు స్వాధీనం
– ఏవోబి నుంచి మహారాష్ట్రకు తరలి వెళ్తున్న గంజాయి
– సంగారెడ్డిలో స్వాధీనం





**సంగారెడ్డి, ఆగస్టు 26 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి:** ఆంధ్ర ఒరిస్సా బార్డర్ నుంచి రెండు కార్లలో 122.85 కేజీల గంజాయిని తరలిస్తుండగా సంగారెడ్డి డిటిఎఫ్ టీం సోమవారం పట్టుకున్నారు. కార్లలో పైన చూస్తే.. ఏ రకమైనటువంటి గంజాయి కనిపించదు. కానీ కారు డిక్కీలోనూ కారు బాడీ కింద ప్రత్యేకమైనటు వంటి అరలు చేయించి గంజాయిని సరఫరా చేస్తున్న విషయాన్ని డిటిఎఫ్ సిఐ దుబ్బాక శంకర్, నజీర్ పాషా సిబ్బంది కలిసి చేదించారు. ఒక కారులో 69.5 కేజీలు, మరో కారులో 53.3 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అబ్దుల్ వహాబ్ సయ్యద్ మహారాష్ట్రకు చెందిన వ్యక్తి తో పాటు ఉ మాకాంత్ సబర్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. చాంద్ మహమ్మద్ అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు ఎక్సైజ్ మెదక్ డిప్యూటీ కమిషనర్ జ్. హరి కిషన్ సంగారెడ్డిలోని ఎక్సైజ్ ఎక్సైజ్ సూపరిడెంట్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. డిటిఎఫ్ టీం సభ్యులతో పాటు సంగారెడ్డి ఎక్సైజ్ సూపర్డెంట్ నవీన్ చంద్ర ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్ కొనసాగింది.పెద్ద మొత్తంలో గంజాయిని పట్టుకున్నటువంటి సంగారెడ్డి డిటిఎఫ్ టీం ను ఎక్సైజ్ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం అభినందించారు.

# భల విద్యార్థుల కళ... మట్టితో విఘ్నేశుడు

– ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** మనం చేసుకుని పండగల వెనుక ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్కరూ ప్రకృతితో మమేకం అవ్వడం కొరకే. కానీ ఆధునిక పోకడలు పర్యావరణ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా వినాయక చవితి ఉత్సవాల్లో ఉపయోగిస్తున్న ప్లాస్టర్ పారిస్'తో తయారు చేస్తున్న విగ్రహాలు పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. దీనివలన జీవకోటి ప్రాణులకు, మనవాలి మనుగడకు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఎంతైనా ఉంది. అందుకొరకు పర్యావరణ కాలుష్యాన్ని సంరక్షించే విధంగా మట్టితో చేయబడిన వినాయకుడిని పూజించేందుకు విద్యార్థులు వారి కళ ప్రతిభను కనబరిచారు. మంగళవారం నర్సాపూర్ మండలంలోని మహ్మదాబాద్ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు మట్టి వినాయకులను తయారుచేసి వారి సత్తాను చాటారు. నేడు వినాయక చతుర్థి సందర్భంగా మట్టితో తయారుచేసిన విఘ్నేశ్వరుని పూజించేందుకు సిద్ధం చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతను తెలియజేసేందుకు గణనాథులను రూపొందించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. గణనాథులను తయారుచేసిన విద్యార్థులు ప్రశాంత్, దినేష్, నవీన్, కార్తీక్, అవినాష్, రామ్ చరణ్, విశాల్, కార్తీక్, నితిన్, సాయి కిరణ్ కనువిందుగా కనబరిచే విధంగా అందరి హృదయాలను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల కళా నైపుణ్యాలు మెప్పు పొందే విధంగా ఉన్నందుకు ఆశమ పాఠశాల హెచ్ డబ్ల్యు ఓ దర్శన్ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులు సుధాకర్, రేణుక, బిక్షపతి, మంజియా, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన

– మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ గౌడ్



**వెల్దుర్తి ప్రజా జ్యోతి ఆగస్టు 26** మాసాయిపేట గ్రామంలో రైతులకు నానో యూరియా వాడకంపై మంగళవారం ఏవో రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ నానో యూరియా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేయబడినటువంటి ప్రత్యేక రకమైన ద్రవరూపమైన ఎరువు అన్నారు. దీనివల్ల మొక్కల రంధ్రాల ద్వారా పోషకాలు నేరుగా మొక్కలోకి వెళ్లడం, పంటలు దిగుబడిపై గణనీయమైన సానుకూల ప్రభావం చూపే అవకాశం ఉ ందని, క్షేత్రస్థాయిలో రైతులు మోతాదుకు మించి ముఖ్యంగా రసాయన ఎరువులు అయినటువంటి యూరియాను, మోతాదుకు మించి వాడడం ద్వారా నేల కాలుష్యంతో పాటుగా రైతులకు పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయని, అదే విధంగా సాంప్రదాయ పద్ధతిలో గుళికల రూపంలో వేసినటువంటి ఎరువుల్లో కేవలం 30 నుంచి 40 శాతం మాత్రమే పంట తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మిగతా ఎరువులు వృధాగా పోయే అవకాశం ఉంటుందని, ఈ నానో టెక్నాలజీ ద్వారా తయారు చేసిన నానో యూరియా విధానంలో పత్ర రంధ్రాల ద్వారా నత్రజని ఎరువులు మొక్కలకు 70 నుంచి 80 శాతం సంగ్రహించడం ద్వారా చెరువుల వినియోగ సామర్థ్యం పెరిగి రైతుకు పంట దిగుబడిలో మంచి ప్రభావం చూపుతోందన్నారు. ముఖ్యంగా రైతుకు అతి తక్కువ ఖర్చుతో ఈ ద్రవరూప ఎరువులు వాడడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో రాజశేఖర్ గౌడ్, ఏఈఓ రజిత మరియు రైతులు బాలయ్య,దర్శనం, రమేష్, నాగులు అంజయ్య, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బెతెల్ గాస్పల్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు అందజేత



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 26 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీలో బెతెల్ గాస్పల్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు విభాగాల్లో పోటీలను నిర్వహించారు. ఈ క్రమంలో పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు హయత్ నగర్ బెతెల్ గాస్పల్ సంస్థ నిర్వాహకులు క్రిస్ అక్క, శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వారి చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతు లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు చదువులో మరింతగా రాణించాలనే ఉద్దేశంతో ప్రతిరోజు 30 మంది విద్యార్థులకు ప్రతిరోజు ఉచితంగా ట్యూషన్ ఏర్పాటు చేయడంతోపాటు.భావి భారత పౌరులుగా ఎదిగే విద్యార్థులకు తమ వంతు ఉడతా భక్తిగా నిత్యం భోజన సదుపాయం కల్పించామన్నారు. విద్యార్థులను చదువుతోపాటుగా ఆటపాటల్లో ఆసక్తి పెంపొందించేందుకు ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న హయత్ నగర్ బెతెల్ గాస్పల్ సంస్థ నిర్వాహకులకు విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీవాసులు అభినందనలు తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో టీచర్స్ తరుణ్, ఆడమ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో కల్మికియా ప్రతినిధి బృందం

**– సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంబంధాల బలోపేతం లక్ష్యం**
**– కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్‌తో భేటీ**

**శేరిలింగంపల్లి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి) :** భారత్, రష్యా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలపర్చేందుకు కల్మికియా రిపబ్లిక్ అధినేత బాటు ఖసికోవ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం భారత్ పర్యటనకు వచ్చింది. ఈ పర్యటన ఉభయ దేశాల మధ్య ఉన్న విలువలు, సాంస్కృతిక సంబంధాలు, ప్రపంచ శాంతి, భద్రత కోసం ఉమ్మడి దృక్పథాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ సందర్భంగా న్యూఢిల్లీలో కేంద్ర పర్యాటక, సాంస్కృతి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్‌తో భేటీ అయ్యారు. సాంస్కృతిక, ఆధ్యాత్మిక అంశాలపై చర్చించారు. 2026 ఏప్రిల్‌లో జరగబోయే ట్యూలిప్ ఫెస్టివల్ సందర్భంగా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పర్యాటక ఆకర్షణలను ప్రదర్శించే ఇండియా డేస్ కల్మికియాలో నిర్వహించేందుకు ఇద్దరూ అంగీకరించారు. 2025 సెప్టెంబర్‌లో ఎలిస్తాలో జరగబోయే మూడవ అంతర్జాతీయ బౌద్ధ ఫోరమ్‌లో పాల్గొనాలని గజేంద్ర సింగ్ శేఖావత్ ను ఆహ్వానించారు.ఈ ఫోరమ్‌లో చారిత్రాత్మక భారత జాతీయ మ్యూజియం నుంచి శాక్యముని బుద్ధుని పవిత్ర అవశేషాలను కల్మికియాకు తీసుకురాబోతున్నారు. రష్యా చరిత్రలో ఇదే మొదటిసారి. ఒక వారం పాటు ప్రత్యేక ప్రదర్శనలో భక్తులు ఈ అవశేషాలను దర్శించే అవకాశం కలగనుంది. వ్లాదిమిర్ పుతిన్ ఆశీస్సులతో జరుగుతున్న ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ఉన్న బౌద్ధ సమాజాలను, ఆధ్యాత్మిక అన్వేషకులను ఏకతాటిపైకి తెస్తుంది. ఈ సందర్భంగా కల్మికియా రిపబ్లిక్ అధినేత బాటు ఖసికోవ్ మాట్లాడుతూ భారతదేశం నుంచి శాక్యముని బుద్ధుని పవిత్ర అవశేషాలను కల్మికియాకు ఆహ్వానించడం అపూర్వమన్నారు. సుమారు 30 దేశాల నుంచి 1,000 మందికి పైగా ప్రతినిధులు, ఆధ్యాత్మిక గురువులు ఈ ఫోరమ్‌లో పాల్గొననున్నారని పేర్కొన్నారు. ఇది బౌద్ధ సంప్రదాయాలే కాక, ప్రపంచ శాంతి, సాంస్కృతిక మైత్రిని బలోపేతం చేసే వేదికగా నిలుస్తుందని తెలిపారు. భారతదేశం శాక్యముని బుద్ధుని ప్రతిష్ఠించిన విగ్రహాన్ని బహుమతిగా అందించనుందన్నారు. ఈ విగ్రహం రష్యాలో ఆధ్యాత్మిక శక్తి కేంద్రంగా ప్రపంచ సాంస్కృతిక హబ్‌గా రూపుదిద్దుకుంటున్న ఎలిస్తా బౌద్ధ పార్క్‌లో ప్రతిష్ఠించబడనుందని తెలిపారు. భారత, రష్యాల మధ్య దశాబ్దాలుగా ఉన్న పరస్పర విశ్వాసం, మద్దతుతో బలపడిన ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతోందన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ మాట్లాడుతూ ఈ సంబంధం నిజంగా మనస్సుకు మనస్సు కలిసిన బంధమన్నారు. కష్ట కాలాల్లో రష్యా ఎప్పుడూ భారతదేశానికి అండగా ఉంటుందని ఆయన గుర్తు చేశారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు -రవీందర్ యాదవ్

**– కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలి**
**– భక్తి శ్రద్ధలతో వినాయకున్ని ప్రార్థించి దేవ దేవుని అనుగ్రహం పొందాలి**



**శేరిలింగంపల్లి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి) :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలని గణనాథున్ని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ప్రార్థించారు.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తి శ్రద్ధలతో వినాయకున్ని ప్రార్థించి దేవ దేవుని అనుగ్రహం పొందాలని ఆయన తెలిపారు. భక్తి శ్రద్ధలతో ప్రతి ఒక్కరు వినాయకుడిని పూజిస్తారని అన్నారు.వినాయక మండపాల వద్ద ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యుత్ వైర్లు ఉన్న ప్రాంతాల్లో నిర్లక్ష్యం చేయకుండా నిర్వాహకులు చూసుకోవాలన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలతో వేడుకలను నిర్వహించాలని సూచించారు.వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ మళ్ళీ సీఎం అవుతారని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# గణేషు బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ కమిషనర్ ప్రశాంత్‌కి వినతి పత్రం



**శేరిలింగంపల్లి,ఆగస్టు26 (ప్రజాజ్యోతి) :** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి ని కలిసి ఖాజాగూడలో పెద్ద చెరువు వద్ద సుందరి కరుణ పనులు జరుగుతున్న నేపథ్యంలో అక్కడ ఒక కోనేరు నిర్మించి గణేష్,బతుకమ్మ వద్ద నిమజ్జన ఏర్పాట్లు చేయాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు కైతాపురం జితేందర్, నక్క శివ కుమార్,కైలా రవీందర్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు.

# తెలంగాణలోని వ్యాపారాలు, సంస్కృతిపై దాడి చేస్తూన మార్వాడిలు

**– ఊపాధి కోల్పోతున్న కులవృత్తులైన స్వర్ణకారుల, పద్మశాలి, చేనేత, స్వీట్స్, హార్డ్వేర్, కిరాణం వ్యాపారులు**
**– జాతియా అంబేద్కర్ అవార్డు గ్రహీత మంచన పల్లి శ్రీనివాస్**



**పరిగి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మొండ మార్కెట్లో దళిత యువకుడైన సాయికిరణ్ పై దౌర్జన్యంగా దాడి చేసిన మార్వాడీలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి, అడ్డుకున్న ముదిరాజ్, యాదవ బిడ్డల పైన దాడి చేసిన మార్వడి వారిని ప్రభుత్వం చట్టం ప్రకారం వారిని వెంటనే అరెస్టు చెసి శిక్షించాలని అంబేద్కర్ విజ్ఞాన వేదిక వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జాతియా అంబేద్కర్ అవార్డు గ్రహీత మంచన పల్లి శ్రీనివాస్ మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. మొండ మార్కెట్లో నడిరోడ్డు పైన పెట్టిన కారును పక్కకు తీయమని మర్యాదగా మాట్లాడుతుంటే దౌర్జన్యంగా సాయికిరణ్ అనే దళిత యువకుడ్ని కులం పేరుతో దూషిస్తూ, అతని పన్ను ఇరగకొట్టి, దాడి చేసిన మార్వాడీలపై వెంటనే ఎస్సీ/ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి అరెస్టు చెయ్యకుండా ఇన్ని రోజులు ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని నీరుగార్చే విధంగా 41 సి.ఆర్.పి ప్రకారం నిందుతులకు బెల్ ఇవ్వడం రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రభుత్వం, పోలీస్ వ్యవస్థ ఉండడం సరైంది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు ఎన్నో ఉద్యమాలు మర్వాడికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న మార్వాడి, గుజరాతి, రాజస్థాన్ కు చెందిన కొన్ని తెగలు బ్రతుకు దెరువు కోసం మన ప్రాంతానికి వచ్చి ఇక్కడి భాష, సంస్కృతి, సాంప్రదాయాలను దెబ్బతీస్తూ ఇక్కడ అన్ని రంగాల్లో దొంగ దారులో నాసిరకమైన ఉత్పత్తులతో వ్యాపారం చేస్తూ తెలంగాణ కులవృత్తులైన స్వర్ణకారుల (గోల్డ్ స్మిత్), పద్మశాలి (చేనేత), స్వీట్స్, హార్డ్వేర్, కిరాణం అనేక చేతివృత్తులను దెబ్బతీస్తూ ఈ ప్రాంత భాష, సంస్కృతి పై దాడి చేస్తూన మార్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందు కోసం తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ఏండ్లుగా కులవృత్తులను నమ్ముకొని జీవనం సాగిస్తున్న వారు, మార్వాడీల వ్యాపారం ద్వారా నష్టపోతున్న బలమైన సామాజిక వర్గాలు, కులవృత్తులు, ఈ తెలంగాణా రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయా పార్టీలకు ఒక్క అల్టిమేటం ఇవ్వవలసిన అవసరం ఉందని, మీరు ఈ తెలంగాణా వ్యాపారుల వైపా లేక మార్వాడీల వ్యాపారుల వైపా అని ప్రశ్నించారు. మాకు సపోర్ట్ చెయ్యకుంటే తెలంగాణా ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున్న మీ పార్టీలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని తెలిపారు. ఇందు కోసం మన తెలంగాణ రాష్ట్రంలో ఇంకా కొన్ని రాజకీయ పార్టీలు మార్వాడీలు ఇచ్చే చందాలు, ఓట్ల కోసం ఈ ప్రాంత ప్రయోజనాలను పక్కకు పెట్టి వారికి సపోర్ట్ చేసే వివిధ రాజకీయ పార్టీలు ఇప్పుడైనా కళ్ళు తెరవాలని లేదంటే తెలంగాణ ప్రజలకు హైదరాబాదులో హక్కులు లేకుండా మరో కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చాలని డిమాండ్ చేస్తారు వాళ్ళు కాబట్టి ఈ ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ వాళ్ల దోపిడి, దౌర్జన్యాలను యావత్ తెలంగాణ ప్రజానికం ఎప్పటికప్పుడు పసిగట్టి అరికట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని గుర్తు చేస్తున్నాం మని అన్నారు. మన కులవృత్తులు, చేతివృత్తులు, వ్యాపారాలు దెబ్బతిని మనవాళ్లు రోడ్లమీద పడతా ఉంటే మార్వాడి లు ఇచ్చే ఎంగిలి మెతుకుల కోసం సపోర్ట్ చేసే ఏ రాజకీయ పార్టీకైనా రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అవసరమైతే పెద్ద ఎత్తున ఉద్యమాలు కూడ రావాలని మా దళితుల పైన దాడి చేస్తే బీసీ, రెడ్డి, మైనార్టీల పైన కుడా ఎస్సీ, ఎస్టీ, చట్టం ప్రకారం అరెస్టు చెయ్యాలని గతంలో పోరాటం చేసినము, ఇప్పుడు కూడ పోరాటం చేస్తామని, మాకు అప్పుడు, ఇప్పుడు పౌరసమాజం అండగా ఉందని ఇప్పుడు కూడ మాకోసం, అండగా ఉన్న వారిని కొందరు నాయకులు, మతం పేరుతో విమర్శించడం సరైనది కాదని అన్నారు. మార్వాడీల పైన ప్రేమ ఉంటే ఉండని మీరు వారికి సపోర్ట్ చెయ్యండి కానీ దీన్ని మళ్లీ మతం పేరుతో హిందూ, ముస్లిమ్ సమస్యగా మార్చి రాజకీయం చెస్తే సహించేది లేదని అన్నారు.

# పర్యావరణ సమతుల్యత కోసం మట్టి గణపతిని పూజిద్దాం

**– జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ – కలెక్టరేట్‌లో మట్టి గణపతుల పంపిణీ**





**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 26(ప్రజాజ్యోతి) :** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో వినాయక చవితి వేడుకను పురస్కరించుకుని మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సుధీర, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరిలతో కలిసి అధికారులకు, ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 12000 మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి "గణపతి విగ్రహాలను చెరువుల మట్టితో తయారు చేసి చెరువు లోనే నిమజ్జనం చేద్దాం" పోస్టర్‌ను విడుదల చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను కాలుష్య నియంత్రణ మండలి ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ సిధార్థ, జిల్లా శిశు సంక్షేమ అధికారి కృష్ణ వేణి, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డిపిఆర్ఓ చెన్నమ్మ, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# చామ చంద్రశేఖర్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

**ప్రభుత్వ బడుల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి – ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్**





**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 26 (ప్రజాజ్యోతి) :** పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరు గ్రామంలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు చామ చంద్రశేఖర్ రెడ్డి సహకారంతో స్టేషనరీ ఐటమ్స్(పెన్నులు,షార్ప్నర్,ఎరాజర్) ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ ఆయన చేతుల మీదుగా బీజేవైఎం నాయకులు బంగారు శశి, కుంట్లూరు పూర్వ విద్యార్థి, అడ్వకేట్ చుంచు బాల్ రెడ్డిలతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ బడుల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్య అందుతుందన్నారు. ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన చామ. చంద్రశేఖర్ రెడ్డి అభినందనీయుడని, ఆయనను ఆదర్శంగా తీసుకుని ఇతరులు విద్యార్థులకు తమ తోడ్పాటు అందించాలన్నారు.ప్రభుత్వ బడుల్లో విద్యనభ్యసించిన ఎందరో విద్యార్థినీ విద్యార్థులు అన్ని రంగాల్లో తమ ప్రతిభను కనబరుస్తూ ఉన్నత స్థాయిలో రాణిస్తున్నారన్నారు. అనంతరం బీజేవైఎం యువ నాయకుడు బంగారు శశి, కుంట్లూరు పాఠశాల పూర్వ విద్యార్థి, అడ్వకేట్ చుంచు. బాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు స్టేషనరీ ఐటమ్స్ అందించడం ఆత్మసంతృప్తి అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు అరుణ సురేఖ, రామ్మోహన్ రెడ్డి, మురళీకృష్ణ, భాగ్య, శిరీష, రమాదేవి, అటెండర్ అన్వర్ భాయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయకులు పంపిణీ



**శేరిలింగంపల్లి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి) :** సిరి లింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ వినాయక చవితి పర్వదినాన్నీ పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన మట్టి వినాయక ప్రతిమల పంపిణీ చేయడం ప్రశంసనీయమని మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం రోజు మియాపూర్ డివిజన్ పరిధిలోని వివిధ అపార్ట్మెంట్ లలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ మిరియాల ప్రీతం తమ ట్రస్ట్ ద్వారా ప్రతి సంవత్సరం మట్టి వినాయకులు పంపిణీ కార్యక్రమం చాలా అద్భుతంగా నిర్వహిస్తారనీ తెలిపారు. మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు చేసిన వాళ్ళమవుతామని భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండడానికి కాలుష్య రహిత సమాజాన్ని ఏర్పాటు చేసే బాధ్యత మనందరికీ ఉందని పేర్కొన్నారు. పిఓపి వినాయక విగ్రహాలు వాడటం వల్ల నీటి కాలుష్యం బాగా వ్యాప్తి చెందుతుందని మట్టి విగ్రహాలని అందరూ పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సారా శ్రీను, రాము, కొంచ శివరాజ్ ముదిరాజ్, నరేష్ చారి, వివేక్, నిష్కల్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాల పంపిణీలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరముగా విఫలం



**శేరిలింగంపల్లి, ఆగస్ట్ 26 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగరావు మాట్లాడుతూ.... వినాయక చవితి సందర్భంగా పర్యావరణ హితమైన మట్టి విగ్రహాల పంపిణీకి గతంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చిందని ప్రతి డివిజన్‌కు కనీసం 1000నుండి 2000 వరకు మట్టి వినాయక విగ్రహాలు అందజేయడం ద్వారా ప్రజలలో పర్యావరణ అవగాహన పెంపొందించారని కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మంచి సంప్రదాయాన్ని పూర్తిగా విస్మరించిందని స్వయానా ముఖ్యమంత్రి గారే మున్సిపల్ శాఖ మంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం పరిపాలనా వైఫల్యం కారణంగా ఈసారి ప్రతి డివిజన్‌కు కేవలం 200 విగ్రహాలకే పరిమితం చేశారని ఇది ప్రజల ఆత్మీయ విశ్వాసాలను అవమానపరచడమే కాకుండా పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలకు పెద్ద దెబ్బతీసిందని ప్రజలకు లభించాల్సిన సౌకర్యాలను కత్తిరించడం పర్యావరణహిత కార్యక్రమాలను అణగదొక్కడం ప్రస్తుత ప్రభుత్వ తీరును బహిర్గతం చేస్తోందని రేవంత్ రెడ్డి మాటలకే పరిమితమై ప్రజా ప్రయోజనాల పరిరక్షణలో పూర్తిగా విఫలమయ్యారని ప్రజా ప్రయోజనాలను నిర్లక్ష్యం చేస్తున్న ఈ ప్రభుత్వ వైఖరిని ప్రజలు తప్పకుండా గమనిస్తున్నారని అన్నారు.

# శ్రావణమాసం ముగింపు సందర్భంగా శ్రీ జుంటుపల్లి రామస్వామి దేవస్థానం హుండీ లెక్కింపు





**యాలాల్ ఆగస్టు 26 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా మండలం శ్రీ సీతారామస్వామి దేవస్థానం హుండీ లెక్కింపు కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. శ్రావణమాసం మూడు నెలల రోజులు భక్తులు సందర్శించుకుని హుండీలో వేసిన కానుకలను లెక్కలను తీయడం జరిగింది ఈ సందర్భంగా ఈవో రాజేందర్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ శ్యాంసుందర్రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 90228 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులు వేసిన కానుకలను దేవాలయ అభివృద్ధి కోసం వినియోగించడం జరుగుతుందని తెలిపారు. అనంతగిరి ఆలయ ఈవో నరేందర్ పర్యవేక్షణలో హుండీ లెక్కించారు,ఈ కార్యక్రమంలో ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు రాఘవేందర్ రావు,భజన భక్తులు ఆశన్న సుదర్శన్ గౌడ్,భీమయ్య ప్రకాష్ గౌడ్ ఆలయ అర్చకులు వదిరాజ్ పంతులు పాల్గొన్నారు.

# పిస్ కమిటీ సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు





**పరిగి, ఆగష్టు 26 (ప్రజాజ్యోతి) :** వినాయక చవితి పండుగ సందర్భంగా పరిగి పట్టణ కేంద్రంలోని లక్ష్మీ నరసింహ బాంక్వేట్ హాల్లో మంగళవారం డియస్పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ వెంకటేశ్వరి, ఎంపిడిఓ ఎం.ఏ కరీం, ముఖ్యఅతిథిలుగా అలాగే పరిగి బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు సజావుగా జరుపుకోవడా నికి అన్ని విధాలుగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ తరుపున పార్టీ నాయకులు అందరూ కలిసి పోలీస్ శాఖ కు సహకరిస్తాం అని తెలిపారు. అదేవిధంగా ప్రజలకు పూర్తి స్థాయిలో రక్షణ చర్యలు తీసుకోవాలని పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పీస్ కమిటీ సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, మాజీ ఎంపిపి అరవింద్ రావు, సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రవికుమార్, రవీందర్, మీర్ తాహేర్ అలీ, మునీర్, మస్జిద్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ మోయిజ్, ఎస్ఐ మోహన్ కృష్ణ, పరిగి పీస్ కమిటీ సభ్యులు తోపాటు ప్రముఖులు, పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని శ్రీ చైతన్య 9వ తరగతి సీజ్



**పరిగి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని శ్రీ చైతన్య ప్రైవేటు పాఠశాల 9వ తరగతిని నిర్వహించడానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకున్న నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న 9వ తరగతిని సీజ్ చేయాలని సోమవారం సిపిఎం, ఎస్ఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పరిగి మండల విద్యాధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. దీనికి సంబంధించిన కథనాలు ప్రజాజ్యోతి పత్రిక తో పాటు వివిధ పత్రికలు వెలుగులోకి రావడంతో ఈ ధర్నాకు స్పందించిన జిల్లా విద్యాధికారి పరిగి మండల విద్యాధికారికి అట్టి తరగతిని సీజ్ చెయ్యాలని ఆదేశాలు జారి చేసిన వేంటనే మంగళవారం శ్రీ చైతన్య పాఠశాలలో అనుమతులు లేకుండా నడుస్తున్న 9వ తరగతిని సీజ్ చెయ్యడం జరిగింది. శ్రీ చైతన్య పాఠశాలలో 9వ తరగతి నిర్వహణ ఇకపై కొనసాగదని ఈ విషయం విద్యార్థుల తల్లిదండ్రులకు వెంటనే తెలియజేయాలనీ, విద్యార్థుల ఈ విద్యా సంవత్సరం చదువుకు ఆటంకం కలగకుండా విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యంతో వెంటనే సంప్రదించాలని ఎంఇఓ యం గోపాల్ తెలిపారు.

# మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం

**– శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్పలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేసిన కార్పొరేటర్.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... పర్యావరణానికి హాని కలగకూడదని మట్టితో చేసిన విగ్రహాల వలన నీటి కాలుష్యం, వాతావరణ కాలుష్యం జరుగుతుందని ప్రతిఒక్కరూ మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని అన్నారు.గణనాథుడు మిమ్మల్ని అన్నివేళలా దీవించాలి అని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గం, డివిజన్ వాసులందరికి ముందస్తుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, బస్వయ్య, సుజాత, చంద్రకళ, రోజా, కళ్యాణి, కుమారి, లక్ష్మి, గౌసియా, కుటుంబరావు, మోహన్ రావు, కుమార్, హనుమంత్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 26,(ప్రజాజ్యోతి)**
భగత్ నగర్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంఘం అధ్యక్షుడు కొల్లూరి హరిప్రసాద్ కాలనీవాసులకు మట్టి వినాయక ప్రతిమలు



పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకై ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేయాలని కోరారు. అంతేకాకుండా మండపాలలో మన సనాతన ధర్మాన్ని చాటి చెప్పే విధంగా పాటలు నృత్యాలు ఉండాలని తెలియజేసారు. కార్యక్రమంలో కాలనీవాసులు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో మట్టి వినాయకుల ఉచిత పంపిణీ

**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 26, (ప్రజాజ్యోతి)**
కరీంనగర్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మట్టి వినాయకుల



ప్రతిమలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి చింతల కిషన్ పటేల్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడారు. భక్తులందరికీ మట్టి వినాయకుల ప్రతిమలు అందజేస్తూ పర్యావరణహితమైన పండుగలను జరుపుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.పర్యావరణాన్ని కాపాడుకోవాలనే శుభ సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కాచం రాజేశ్వర్, కోశాధికారి బొల్లం శ్రీనివాస్, సంకష్టకన్వీనర్,డైరెక్టర్ రాచమల్ల భద్రయ్య, డైరెక్టర్స్ నల్ల మహేందర్, తొడుపునూరి తిరుపతి పాల్గొన్నారు.

# మట్టి వినాయకులనే పూజిద్దాం

### పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం
### ప్రధానోపాధ్యాయులు ఈదులపల్లి నరసింహారావు

మంథని/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఆగస్టు 26:
పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలు శ్రేయస్కరమని



ప్రధానోపాధ్యాయులు ఈదులపల్లి నరసింహారావు పేర్కొన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా ఆరెంద ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణ, విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు గాను ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థులచే మట్టి విగ్రహాలను తయారు చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మట్టి వినాయకుడి ప్రతిమలు తయారు చేశారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ వినాయక విగ్రహాల ప్రతిష్టాపనలో మట్టి వినాయక ప్రతిమలనే ప్రతిష్టించాలని కోరారు. దీని వల్ల పర్యావరణాన్ని పరిరక్షించినవారమవుతామని పేర్కొన్నారు. మట్టితో వినాయకుని ప్రతిమలు చేసిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు తమ తమ ఇండ్లలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని లు సువార్త, మమత, పద్మజ, శ్రీలత, ప్రమీల ఉపాధ్యాయుడు గౌసుద్దీన్ సి ఆర్ పి మల్లన్న, అమన్ , విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలను పూజించండి

**చొప్పదండి, ఆగస్టు 26(ప్రజా జ్యోతి):**
చొప్పదండి లోని గీతా విద్యాలయంలో మంగళవారం విద్యార్థులు బంకమట్టితో వినాయక విగ్రహాలను తయారుచేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా





ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రాసమడుగు లింగారావు మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే రసాయన పదార్థాలతో తయారు చేసే విగ్రహాలు కాకుండా బంకమట్టితో లేదా పిండితో తయారుచేసే విగ్రహాలనే ఆరాధించాలని విద్యార్థులకు, తల్లిదండ్రులకు తెలిపారు. దీనివల్ల పర్యావరణానికి మేలు జరిగి మానవాళి, ఇతర పశుపక్షాదులు ఆనందంగా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గుర్రం ఆనంద రెడ్డి, ప్రిన్సిపాల్ తాళ్లపల్లి కనకయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేశారు. వాటిలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి బహుమతి ప్రధానం చేశారు. హెచ్ ఏం మాట్లాడుతూ మట్టి వినాయకులను వాడడం వల్ల పర్యావరణానికి కలిగే ప్రయోజనాలను వివరించారు. విద్యార్థులు పట్టణంలో తిరిగి వినాయకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలి

### ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు పాటించాలి
### సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 26, (ప్రజాజ్యోతి)
ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు ఎవరైనా సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం ప్రైవేట్ ఆసుపత్రిల నిర్వాహకులకు “క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి.ఎన్.డి.టి చట్టం”పై వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అత్యవసర మార్గాలు, లిఫ్టులు ఉన్నచోట అదనపు మెట్ల మార్గాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. 10 మంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉంటే ఐసీసీ కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రైవేటు అంబులెన్సును వారి ఆసుపత్రుల్లోనే నిలుపుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద నిలిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ శాఖకు చెల్లించాల్సిన ఆస్తి పనులను విధిగా చెల్లించాలని అన్నారు.సిజేరియన్ కాన్పులలో కరీంనగర్ ముందుండడం బాధాకరమైన విషయమని అన్నారు. అనవసరంగా సిజేరియన్లు చేయకూడదని, సాధ్యమైనంత వరకు నార్మల్ డెలివరీలకు ప్రయత్నించాలని సూచించారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు



వంటివి వెలుగు చూస్తే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సాధారణ డెలివరీలలో ప్రభుత్వ ఆసుపత్రులు ముందు వరుసలో ఉన్నాయని తెలిపారు. గత ఏడాదిన్నర కాలంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 12 శాతం డెలివరీలు పెరిగాయని తెలిపారు.ప్రతినెలా ఆన్లైన్లో సమర్పించాల్సిన ఓపి, ఐపి తదితర నివేదికలను 5వ తేదీ లోపు సమర్పించాలని అన్నారు. అన్ని ప్రైవేట్ హాస్పత్రిలోనూ ఆరోగ్య మహిళ ఉచిత వైద్య సేవలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా లభించే మందుల వివరాలు డిస్ప్లే చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నరేష్, ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాహకులు, వైద్యులు పాల్గొన్నారు.

# విదేశీ ఉపాధికి భరోసాగా టామ్ కామ్

**టామ్ కామ్ పై విద్యార్థులు సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలి**

**విదేశీ ఉపాధి అవకాశాల పట్ల ఆసక్తి గల వారికి అయ్యే ఖర్చులో 20% జిల్లా నుంచి సబ్సిడీ**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**టామ్ కామ్ కోర్సుల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి(ప్రజాజ్యోతి), ఆగస్టు 26:
విదేశీ ఉపాధి కు భరోసా గా టామ్ కామ్ పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టామ్ కామ్ కోర్సుల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, టామ్ కామ్ సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా విదేశాలలో సరైన ఉపాధి అవకాశాలు మన యువతకు అందించడం జరుగుతుందని అన్నారు. టామ్ కామ్ సంస్థ విదేశీ నియామక దారులతో అనుసంధానం చేసి అవసరమైన డాక్యుమెంటేషన్,



ప్లేస్మెంట్ శిక్షణ వంటి సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా అందే ఉపాధి అవకాశాలు, వాటికి కావాల్సిన నైపుణ్యం, విద్యార్హతలు , అందే ఆదాయం, అక్కడ వసతి ఇతర వివరాలు సంపూర్ణంగా విద్యార్థులు తెలుసుకోవాలని, తమకు ఉన్న ప్రతి సందేహాన్ని ట్రైనర్ల నుంచి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జపాన్ లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ ( 14%-%16 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీ లో ఎలక్ట్రీషియన్ ( 32.76%-% 34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఫిజీ %-% ఫిట్టర్ / ఎలక్ట్రిషియన్ / సర్వీస్ టెక్నీషియన్ ( 6%-%10 లక్షలు వార్షిక ప్యాకేజ్) గ్రీస్ %-% హౌస్‌కీపింగ్ / వెయిటర్ / ఎలక్ట్రిషియన్ / మేసన్ ( 12 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇతర అవకాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు.విదేశీ ఉద్యోగ అవకాశాలను అంది పుచ్చుకునేందుకు ఆసక్తి గల యువతీ యువకులు తమ రెస్యూమ్ ను టామ్ కామ్ సంస్థ కు పంపి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు. విదేశాలలో ఉపాధి పొందేందుకు ఆసక్తిగల పెద్దపెల్లి జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు డాక్యుమెంటేషన్, ప్లేస్మెంట్, శిక్షణ కోసం అవసరమయ్యే ఖర్చులో 20 శాతం వరకు పెద్దపల్లి జిల్లా యంత్రాంగం నుంచి సబ్సిడీగా అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. టామ్ కామ్ సంస్థ అందించే వివిధ కోర్సులు ఉపాధి అవకాశాలపై యువత సంపూర్ణ అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పెద్దపెల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు టామ్ కామ్ సంస్థ అందించే విదేశీ ఉద్యోగ అవకాశాలు తదితర అంశాల పై ట్రైయినర్లు సంపూర్ణ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో టామ్‌కామ్ మేనేజర్ శ్రీమతి ఎస్. షబ్నా, జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు, జిల్లా పరిశ్రమల అధికారి ఏ.కీర్తి కాంత్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.


# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు వెంటనే ఎరువులు అందించాలి

**ఆరు గ్యారెంటీలు అమలులో అట్టర్ ఫ్లాప్ ప్రభుత్వం**

**ఎప్పటికైనా తెలంగాణ కు కేసీఆర్ యే శ్రీరామ రక్షా**

**జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**

**జగిత్యాల, ఆగస్టు 26(ప్రజాజ్యోతి):**
జగిత్యాల జిల్లాలో యూరియా కొరత పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పార్టీ శ్రేణులతో కలిసి తహసీల్ చౌరస్తా లో ధర్నా చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో పాలన సాగిస్తున్న బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండు రైతుల పట్ల ద్వంద వైఖరి ప్రదర్శిస్తున్నాయని జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆరోపించారు.తెలంగాణ లో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం కోతల ప్రభుత్వం తప్ప, చేతల ప్రభుత్వం కాదన్నారు. యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లు




వ్యవహారిస్తుందని ఆరోపించారు. హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పాదయాత్ర చెయ్యడం విడ్డురంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలు తెలుసుకుంటూ పాదయాత్ర చేయ్యాలన్నారు. ఆరు గ్యారంటీ ల ఊసే లేదని, 420 హామీలతో తెలంగాణ ప్రజల్ని నిండా ముంచిందన్నారు. పాదయాత్ర లో తులం బంగారం, స్కూటీలు, నిరుద్యోగ భృతి, పెంచిన పెన్షన్ ఏ ఒక్కటి హామీ అమలు కాలేదన్నారు. రైతు భరోసా, రుణమాఫీ అమలులో ప్రభుత్వం విఫలం అయ్యిందని ఆరోపించారు. నువ్వు కొట్టు, నేను ఏడుస్తా అన్నట్లుగా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలా వైఖరి ఉండడం బాధకారం అని అన్నారు. తెలంగాణ మళ్ళీ పునర్వభవం కావాలంటే బీఆర్ఎస్ అధికారం లోకి రావాలని, ఏనాటికైనా తెలంగాణ కు కేసీఆర్ యే శ్రీ రామ రక్షా అని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ రాయికల్ సారంగాపూర్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు బర్కం మల్లేష్ తెలు రాజు పట్టణ ఉప అధ్యక్షుడు వొళ్ళం మల్లేశం ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు మాజీ జడ్పీటీసీ లు మహేష్ కొలుముల రమణ మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ మాజీ సర్పంచ్ లు బుర్ర ప్రవీణ్ గౌడ్, లక్ష్మణ్ రావు,ఎల్లా రాజన్న గంగాధర్ అంజన్న వెంకటేష్ మాజీ ఏయంసీ వైస్ చైర్మన్ ఆసిఫ్ ఉప సర్పంచ్ పద్మ తిరుపతి నాయకులుశీలం ప్రవీణ్ కమలాకర్ రావు వెంకటేశ్వర్ రావు గంగారెడ్డి మల్లేష్ హరీష్ అనురాధ నక్క గంగాధర్ గాజుల శ్రీనివాస్ వోల్లల గంగాధర్ నిరంజన్ అది రెడ్డి శ్రీపాల్ మోహన్ పుదరి శ్రీనివాస్ భాస్కర్ నాయక్ బాలే చందు ప్రతాప్ ప్రణయ్ భగవాన్ భారత్ బోగు సత్తయ్య యోహన్ సాయి వెంకట్ ముత్యం చాంద్ కిషన్ రవి ఫహద్ వహీద్ రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం పర్యవరాన్ని కాపాడుకుందాం

**జగిత్యాల టౌన్,ఆగస్ట్ 26, (ప్రజాజ్యోతి)**
జగిత్యాల పట్టణములోని తక్షీల ఉన్నత పాఠశాల విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు చేపట్టిన ఓ గొప్ప కార్యాచరణలో భాగంగా,తక్షిల ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం రోజున పర్యావరణహిత గణేష్ చతుర్థి వేడుకల ర్యాలీ నిర్వహించారు.ఈ పాఠశాల స్టూడెంట్స్ లెడ్



మూవ్‌మెంట్ లో భాగంగా, 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉన్న విద్యార్థులు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల నుండి మట్టి విగ్రహాల వైపు మారాలని ప్రజలకు పిలుపునిస్తూ ఉత్సాహంగా ర్యాలీ చేశారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌కు వద్దు, మట్టి గణేశుడికి స్వాగతం! అనే నినాదాలతో విద్యార్థులు పట్టణం వీధుల గుండా నినదిస్తూ, ప్లకార్డులను ప్రదర్శించారు. వారు మట్టితో తయారు చేసిన గణేశ విగ్రహాలను మాత్రమే ఎంచుకోవాలని స్థానిక ప్రజలను కోరారు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాల వలన పర్యావరణంపై చూపే హానికరమైన ప్రభావాలను వివరించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌లో ఉండే రసాయనాలు నీటిలో సులభంగా కరిగిపోవు, నిమజ్జనం తర్వాత అవి నీటి వనరులను కలుషితం చేసి, జలచరాలకు హాని కలుగ చేస్తాయి అని వివరించారు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా, విద్యార్థులు తమ నిబద్ధతను చాటుతూ జగిత్యాలలోని పౌరులకు చిన్న మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ ఆలోచనాత్మకమైన వారి సందేశానికి మరింత బలాన్నిచ్చింది, ఈసంవత్సరంబాధ్యతాయుతమైన పద్ధతులను అనుసరించడానికి సమాజాన్ని ప్రోత్సహించింది ఈ కార్యక్రమాన్ని ప్రజలు సాదరంగా ఆహ్వానించారు, ఇది మంచి ప్రభావాన్ని సృష్టించి, ఈసారి స్పృహతో కూడిన నిర్ణయం తీసుకోవడానికి చాలామందికి ప్రేరణనిచ్చింది.టాక్సిలా ఉన్నత పాఠశాల నుండి ప్రారంభమైన ఈ విద్యార్థి నాయకత్వంలోని ఉద్యమం, యువ మనసులు ఎలా సానుకూల మార్పును తీసుకురాగలవో తెలియజేస్తుంది సంప్రదాయాన్ని పర్యావరణ బాధ్యతతో కలిపి, వారు ప్రతి ఒక్కరూ గణేశుడిని పూజిస్తూనే భూమాతను కూడా రక్షించాలని కోరుతున్నారు.

# విద్యార్థులను పరామర్శించిన జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావా వసంత సురేష్

**జగిత్యాల టౌన్,ఆగస్టు 26, (ప్రజాజ్యోతి)**
జగిత్యాల పట్టణం భవన్ నగర లోని గర్ల్స్ సోషల్ వెల్ఫేర్





రెసిడెన్షియల్ స్కూల్లో 100 మంది పైగా విద్యార్థినీలు జ్వరంతో బాధపడుతున్నారనే విషయం తెలుసుకొని స్కూల్ కి వెళ్లి విద్యార్థులను పరామర్శించి ధైర్యం చెప్పిన జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావా వసంత సురేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం పై ఈ ప్రభుత్వనికి కనీస సోయి కూడా లేదని అన్నారు.వైద్యాధికారులతో మాట్లాడి హెల్త్ క్యాంపు నిర్వహించాలని అన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని అన్నారు. గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో తల్లిదండ్రులు పిల్లల్ని స్కూలుకు పంపాలంటే భయపడుతున్నారని అదే బిఆర్ఎస్ ప్రభుత్వంలో అడ్మిషన్స్ ఫుల్ అయ్యేవి అని అన్నారు.ఇకనైనా ప్రభుత్వం స్పందించి పిల్లలకు విద్య తో పాటు మెరుగైన వైద్యం మరియు ఆహారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో వణికిస్తున్న వైరల్ ఫీవర్స్

**నేలకొండపల్లి, ప్రజా జ్యోతి :**
ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలో వైరల్ ఫీవర్స్ విజృంభిస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రికి రోగుల తాకిడి



పెరిగింది.సోమవారం మంగళవారం ఒక్కరోజే 500 పైగా ఓపీలు నమోదయ్యాయి.వీరిలో 23 మందిని జ్వరం తీవ్రంగా ఉండటంతో అడ్మిట్ చేశారు.వసతి గృహాల విద్యార్థులు సైతం జ్వరాలతో ఆసుపత్రిలో చేరడం ఆందోళన కలిగిస్తోంది.వాతావరణం మార్పులు కారణంగా సోమవారం,మంగళవారం ఒకేఒక్కరోజు, 500.లకు,పైగా,ఓపీలు,న మోదయ్యా.గ్రామాలలో,పారిశుధ్యం,లోపంవల్లే సీజన్లో,వ్యాధులు విభజిస్తున్నానని. అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకొని దోమల స్ప్రే అలాగే మొన్నటి కురిసిన వర్షాలకు గుంతల నిలవ ఉన్న నీరులో బ్లీచింగ్ చెల్లించి,పారిశుద్ధం,పనులు,చేపట్టవలసిందిగా గ్రామస్తులు కూర్చున్నారు.

## ఘనంగా మదర్ తెరిసా జయంతి వేడుకలు

**సత్తుపల్లి, ఆగస్టు26(ప్రజా జ్యోతి):**
మదర్ తెరిసా జన్మదిన వేడుకలను పట్టణంలో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో



మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఐక్య మత్యానికి దారి చూపగలిగేది పవిత్రమైన ప్రేమ అంటూ, ఎందరో అనాధలకు ప్రేమ పంచిన ఆమె సేవలను కొనియాడారు. ప్రపంచ దేశాలు ఆమె జయంతిని ఘనంగా జరుపుకుంటు న్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, గాదె చెన్నారావు, దొడ్డ శ్రీనివాసరావు, కుమారి,చల్లగుళ్ళ కృష్ణయ్య,మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, గఫార్ కాంగ్రెస్ నాయకులు ఉ న్నారు.

## హేసిఏ వన్డే క్రికెట్ లీగ్స్‌లో మెరిసిన ఏజెన్సీ ఆణిముత్యం నక్కా రిత్విక్

**భద్రాచలం, ఆగష్టు 26,ప్రజాజ్యోతి :**
భద్రాచలం పట్టణానికి చెందిన యువ క్రికెటర్ నక్కా రిత్విక్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హేసిఏ) ఆధ్వర్యంలో ఘట్‌కేసర్‌లో జరిగిన వన్డే లీగ్ టోర్నమెంట్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి అందరి ప్రశంసలు అందుకున్నారు.చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న రిత్విక్, ఈ టోర్నమెంట్‌లో తన బ్యాటింగ్ నైపుణ్యాన్ని చాటుకున్నాడు. కేవలం 134 బంతుల్లో 116 పరుగులు సాధించి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ ఇన్నింగ్స్‌లో 16 ఫోర్లు, ఒక సిక్స్‌తో ప్రేక్షకులను అలరించాడు. అతడి అద్భుతమైన ఆటతీరు చూసి కోచ్‌లు,



నిర్వాహకులు, తోటి క్రీడాకారులు ప్రశంసించారు.ప్రస్తుతం పట్టణంలోని క్రాంతి విద్యాలయంలో 9వ తరగతి చదువుతున్న రిత్విక్ సాధించిన ఈ విజయం పట్ల అతని పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల చైర్మన్ సోమరౌతు శ్రీనివాస్, రిత్విక్‌ను అభినందించారు. అతనికి శిక్షణ ఇచ్చి, ఇంతటి ప్రతిభావంతుడిగా తీర్చిదిద్దిన చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ కోచ్ కుప్పాల శరణ్ తేజను కూడా అందరూ అభినందించారు. భవిష్యత్తులో రిత్విక్ మరిన్ని విజయాలు సాధించి, క్రికెట్‌లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## సిసి వేదిస్తుందని ఎమ్మెల్యేకు వినతిపత్రం

**ఇల్లందు, ఆగస్ట్ 26, ప్రజాజ్యోతి:**
ఇల్లందు మండల విఓఏలను సిసి వేదిస్తుందని మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం అందజేశారు. 21పిట్, సీఎస్పి బస్తీ, సంజయ్ నగర్ సిసి స్వర్ణలత విఓఏలపై



పని భారం, బత్తిడి, వ్యక్తిగతంగా ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యేకు తెలిపారు. ముఖ్యంగా తమ పనులను ఆన్లైన్ చేసిన కానీ గ్రేడింగ్ మార్చి 2 క్లస్టర్స్ నుంచి 12 మందిని ఇబ్బందులు గురిచేయడం జరుగుతుందని ఆరోపించారు. సదరు సిసికి మరొకరు నరసింహారావు సహకరిస్తున్నట్లు విమర్శించారు. తమను ఇబ్బందులకు గురి చేస్తూ, వేతనాలు రాకుండా చేస్తున్న సిసి, సిసికి సహకరిస్తున్న వారిని వేరే మండలాలకు బదిలీ చేయాలని కోరారు. ఎమ్మెల్యే స్పందించి పీడీతో మాట్లాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, నవ్య, పృథ్వీరాజ్, జె శాంతమ్మ, కె పద్మ, పాపారావు, లత, బి సునీత, మోతిలాల్, పలువురు విఓఏ లు తదితరులు పాల్గొన్నారు.

# పిసిపిఎన్డిటి ఆక్ట్ అడ్వైజరి కమిటి సమావేశం

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** జిల్లా వైద్యం ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 11 గంటలకు డి.ఎం.హెచ్.ఓ. చాంబర్ లో పి.సి.పి.ఎన్.డి.టి. ఆక్ట్ 'జిల్లా అడ్వైజరి కమిటీ ' సమావేశాన్ని ప్రోగ్రాం కన్వీనర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి కమిటీ సభ్యులను వుద్దేశించి మాట్లాడారు. సేవ్ గర్ల్ చైల్డ్" అంటే పుట్టిన బాలికలను రక్షించడం మాత్రమే కాదు ప్రతీ గర్భిణీ స్త్రీ స్వేచ్ఛగా,స్వతంత్రంగా ప్రసవం అయ్యేలా అన్ని జాగ్రత్తలు తీసుకుందామని, ముఖ్యంగా ఆడపిల్ల స్వేచ్ఛగా పుట్టాలి, గౌరవంగా పెరగాలి,జ్ఞానంతో ఎదగాలి,ఆడపిల్లలేని సమాజం ఊహించలేమని,ఆడపిల్లలే జాతికి, సృష్టికి మూలకారకులు అని, జిల్లాలో అందరం కలిసి పుట్టబోయే ఆడపిల్లల శాతం తగ్గకుండా సీరియస్ గా మానిటరింగ్ చేయాలనీ,బృణహత్యలు,అబార్షన్లు, లింగ నిర్ధారణ చేస్తున్న వ్యక్తులు సంస్థలు, ఫెసిలిటీస్ పై గట్టి నిఘా పెట్టాలని, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఏ.ఎన్.ఏం., అంగన్వాడీ టీచర్లు,ఆశ కార్యకర్తలకు గర్భస్థ పూర్వ మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల చట్టంపై పూర్తి స్థాయిలో శిక్షణనిచ్చి అవగాహన కల్పించి అబార్షన్లు, బృణహత్యలు జరగకుండా కట్టడి చేద్దామని, ఈ విషయంలో ప్రతీ నెల మనం చేసిన కార్యక్రమాలపై సమీక్ష చేసుకుందామని, డి.పి.ఆర్.వో.ప్రత్యేక చొరవ తీసుకోని 'సేవ్ గర్ల్ చైల్డ్, బేటీ బచావో, బేటీ పడావో ' కార్యక్రమాలపై మానవీయ కథనాలను విలేకరులతో రాయించాలని,అబార్షన్లు,బృణ



హత్యలు లకు వ్యతిరేఖంగా విలేకరులు కలం జులిపించాలని కోరారు. ఆడపిల్లను రక్షించడానికి కొందరు మంచివారు గర్భిణీ స్త్రీకి ప్రసవానికి ముందు,ప్రసవం తర్వాత సహాయం అందిస్తున్నవారికి, ఆడపిల్ల పుట్టడానికి చేయూతనిస్తున్న వారిని అభినందించాలని, ఆడపిల్ల ఉంటేనే సమాజం మానవత్వంతో వుంటుందని జిల్లా వైద్యం ఆరోగ్యాశాఖాధికారి డా.బి.కళావతి బాయి తెలిపారు.లింగ ఆధారిత వివక్ష, బాలిక శిశుహత్యలు వంటి సామాజిక సమస్యలను అరికట్టి, బాలికల విద్య, ఆరోగ్యం, సమానత్వాన్ని ప్రోత్సహించే అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, 'బేటీ బచావో,బేటీ పఢావో' వంటి కార్యక్రమాల ద్వారా బాలికల సాధికారతకు కృషి చేద్దామని డి.డబ్ల్యు.ఓ. కే. రాం గోపాల్ రెడ్డి తెలిపారు. బాలికలు పుట్టడానికి ముందే వివక్షను ఎదుర్కొంటున్నారని,పుట్టే,జీవించే,పెరిగే హక్కులు అందరితో పాటు సమాన హక్కులున్నాయని, స్కానింగ్ సెంటర్లపై, అబార్షన్లు చేస్తున్నా వారిపై ప్రత్యేక నిఘా పెట్టామని ,గర్భస్థ పూర్వ మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల చట్టం ప్రొహిబిషన్ ఆఫ్ సెక్స్ సెలెక్షన్ చట్టాన్ని అతిక్రమిస్తే చట్టం ప్రకారమే సెంటర్లను సీజ్ చేస్తామని ఎం.సి.హెచ్. ప్రోగ్రాం ఆఫీసర్ డా.చందు నాయక్ తెలిపారు.డి.సి.హెచ్.ఎస్.డా. రాజశేఖర్,హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ పిడియాట్రిక్స్ డా.బి.బాబురత్నాకర్, ప్రోగ్రాం ఆఫీసర్ డా.వెంకటరమణ,డి.పి.ఆర్.వో.గౌస్,డి.సి.పి.వో.విష్ణువందన, డెమో సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ డైరెక్టర్ కే. శ్రీనివాస్ రావ్, జాగ్రతి స్వచ్ఛంద సేవా సంస్థ కుముదిని,హెల్త్ ఎడుకేటర్ అన్వర్,డి.ఎం.సి.సయ్యద్ సమీనా,హెల్త్ సూపర్వైజర్ నర్సయ్య, డి.ఈ.వో.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న

### త్రివేణిలో మదర్ తెరిసా జయంతి

### మదర్ తెరిసా జయంతి సందర్భంగా ఛారిటీ కార్యక్రమాలు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి:**
మంగళవారం స్థానిక మిషనరీస్ ఆఫ్ చారిటీస్ స్థాపించి దీనులకు సేవ చేసిన భారతరత్న మదర్ తెరిసా జయంతి సందర్భంగా త్రివేణి పాఠశాలలో విద్యార్థులు తెచ్చిన పళ్ళు ,బ్రెడ్,బిస్కెట్స్ మొదలైన వాటన్నిటిని ఒకచోట చేర్చి ఖమ్మం నగరంలో గల వివిధ అనాధ శరణాలయాలకు వృద్ధాశ్రమాలకు పంపించడం జరిగింది. ఇక్కడ విద్యార్థుల ద్వారా సేకరించబడిన పండ్లు ఇతర ఆహార పదార్థాలను వృద్ధులకు పంపిణీ చేశారు.పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ చెప్పే మాటలు కంటే చేసే పనుల



వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుందని సాయం చేయాలనేటువంటి మాటలతో కాక చేతలలో దానిని చూపించాలని విద్యార్థులు మానవ సేవను అలవాటు చేసుకున్నట్లయితే అది మాధవ సేవ అని అన్నారు.ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు



సేవా గుణాన్ని కలిగి ఉండాలని దీనుల పట్ల జాలి దయ కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చారిటీలో భాగంగా జై జవాన్ జై కిసాన్ కార్యక్రమానికి గవర్నర్ కి ఒక లక్ష రూపాయలు విరాళం అందచేసిన విషయం గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు గారు పాఠశాల సిఆర్ఓ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాల పంపిణీ

**ఇల్లందు, ఆగస్ట్ 26, ప్రజాజ్యోతి:**
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా సింగరేణి జియం కార్యాలయంలో మంగళవారం మట్టి విగ్రహాలను ఎస్ఓటూ జియం రామస్వామి ఉద్యోగులకు వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికి సకల శుభాలనిచ్చే విజయ విఘ్నేశ్వరుడికి మన పురాణాలు శాస్త్రాల ప్రకారం మట్టి విగ్రహాలనే వినాయక నవరాత్రి ఉత్సవాలలో పూజించాలని, అలాగే పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలన్నారు. మట్టి వినాయక విగ్రహాల పుజలతోనే పుణ్య ఫలం లభిస్తుందని పండితులు పేర్కొంటున్నారని తెలిపారు. ప్రతి కుటుంబం మట్టి వినాయక విగ్రహాలతో పూజ చేయాలని సూచించారు. మట్టి వినాయక విగ్రహాలను ప్రత్యేకంగా తెప్పించి కార్మిక వాడలు, పట్టణంలోని వివిధ స్థలాలలో పంపిణి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎజియం (ఐఇ) గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహారాజు, ఏరియా సేఫ్టీ జాకీర్ హుస్సేన్, డీజిఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, డీజియం (సివిల్) రవి కుమార్, అధికారులు రామమూర్తి, యస్. దిలీప్ కుమార్, రామదాస్, శ్యాం ప్రసాద్, అజయ్, ఎన్. సతీష్ కుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఉల్లాస్ నవభారత్ సాక్షరతా శిక్షణలో మహిళలు అక్షరాస్యులు కావాలి

### మండల అభివృద్ధి అధికారి కావూరి మహాలక్ష్మి

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 26, ప్రజా జ్యోతి:**
అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి మండలంలో జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు ఉల్లాస్ నవభారత్ సాక్షరతా శిక్షణా కార్యక్రమం అన్నపురెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించబడింది. ఈ శిక్షణా శిబిరాన్ని మండల అభివృద్ధి అధికారి కావూరి మహాలక్ష్మి సందర్శించారు. శిక్షకులను ఉద్దేశించి మాట్లాడుతూ %-% అన్నపురెడ్డిపల్లి మండలంలో ఉన్న మహిళలు అందరూ సంపూర్ణ అక్షరాస్యత సాధించే విధంగా





శిక్షణార్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాల విద్యా అవకాశం పొందని 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని మండల విద్యాధికారి ఉ ఒడేటి ఆనంద కుమార్ తెలిపారు. ఈ శిక్షణలో పది గ్రామ పంచాయతీల నుండి పది మంది ఉపాధ్యాయులు, పది మంది స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జి. రామ్మోహన్, బి. మోహన్ వనరుల వ్యక్తులుగా సేవలందించారు. అన్నపురెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. వెంకటేశ్వరరావు, మండల ఏపీఎం ఎం. నాగేశ్వరరావు, కాంప్లెక్స్ వనరుల వ్యక్తులు శిరీష, నాగమణి, సిసిఓ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని మహిళలు అర్థికంగా ఎదగాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
స్థానిక మహిళలు లాభసాటి వ్యాపారాలను ప్రారంభించి



ఆర్థికంగా బలోపేతం కావాలని, మరొకరికి ఉపాధి కల్పించే విధంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం ఖమ్మం నగరం టేకులపల్లి లోని దుర్గాబాయి మహిళా, శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణంను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు.మహిళా ప్రాంగణం పరిసరాలను కలియ తిరిగిన కలెక్టర్, ప్రాంగణానికి కావలసిన మౌళిక సదుపాయాల గురించి మహిళా ప్రాంగణం మేనేజర్ ను అడిగి తెలుసుకున్నారు. మహిళలకు అందిస్తున్న వృత్తి విద్యా కోర్సులు,ఉపాధి శిక్షణ టైలరింగ్,మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ శిక్షణ, ఏఎన్ఎం నర్సింగ్, స్పోకెన్ ఇంగ్లీష్,టైపింగ్,ట్యాలీ,అకౌంటింగ్,కంప్యూటర్,డీసీఏ, డీటీపీ, డ్రైవింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్స్, తదితర కోర్సులు, టీచింగ్ రూమ్స్, వసతి గృహం, డైనింగ్ హాల్ లను పరిశీలించారు.గ్రామీణ ప్రాంత మహిళలకు వ్యవసాయ రంగంలో వినూత్న పద్దతుల ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు, స్వయం ఉపాధికి అందిస్తున్న డ్రోన్ శిక్షణను కలెక్టర్ పరిశీలించారు. డ్రోన్ పైలెట్ శిక్షణ వివరాలను మహిళలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే నేపథ్యంలో మన తెలంగాణ రాష్ట్రం ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదిగి దేశాభివృద్ధికి మనం తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ 2047 పాలసీతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మహిళల వర్క్ ఫోర్స్ పెరగడం చాలా కీలకమని అన్నారు. ఆర్థిక వ్యవస్థలో మహిళలను భాగస్వామ్యం చేయడం వల్ల ప్రగతి చాలా రెట్లు పెరుగుతుందని అన్నారు. వ్యాపారవేత్తలుగా మహిళలు ఎదిగితే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు.వయస్సుతో



సంబంధం లేకుండా శిక్షణ తీసుకుంటున్న మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.నర్సింగ్, కంప్యూటర్ విద్య,టైలరింగ్‌లో శిక్షణ పొందుతున్న మహిళలతో పలు అంశాలు చర్చించానని, ఇక్కడ డ్రోన్ వాడకంపై కూడా శిక్షణ అందించడం అభినందనీయమని అన్నారు.వ్యవసాయ రంగం ఖమ్మం జిల్లా ఆర్థిక వ్యవస్థకు కీలకమని, 6 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, సంవత్సరానికి సరాసరి 10 లక్షల ఎకరాలు సాగు అవుతాయని అన్నారు. ప్రస్తుతం రైతులకు కూలీలు దొరకడం లేదని,వ్యవసాయ రంగం యాంత్రికరణ వైపు వెళుతూందని, డ్రోన్ వినియోగిస్తే ఒక ఎకరం భూమిలో పురుగు మందు పిచికారీ 15 నిమిషాల్లో చల్లవచ్చని అన్నారు.ప్రస్తుతం డ్రోన్ ద్వారా మందులు పిచ్చికారీ చేయడానికి ఎకరానికి 500 రూపాయల వసూలు చేస్తే మన జిల్లాలో సంవత్సరానికి 150 కోట్ల వరకు గరిష్టంగా వ్యాపార అవకాశాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. డ్రోన్ వాడకం వల్ల ఒక రోజు దాదాపు 15 వేల వరకు సంపాదించవచ్చని, నెలలో 20 రోజులు పని చేస్తే కలెక్టర్ కంటే 3 రెట్లు ఎక్కువ సంపాదించవచ్చని అన్నారు.నానో యూరియా వాడకం డ్రోన్ ద్వారా సాధ్యం అవుతుందని,రాబోయే రోజుల్లో డ్రోన్ వినియోగం పెరుగుతుందని అన్నారు. టీవీ, సెల్ ఫోన్ లాగా డ్రోన్ కూడా రాబోయే రోజుల్లో సర్వ సాధారణం అవుతుందని అన్నారు. డ్రోన్ శిక్షణ తర్వాత అభ్యర్థులు తాము ఉపాధి పొందుతూ భవిష్యత్తులో మరొకరికి ఉపాధి అందించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.వ్యాపార రంగంలో లాభార్జనే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని,కష్టమర్లలో నమ్మకం కలిగించాలని,వ్యాపారం చేసే సమయంలో మనకు దానిపై సంపూర్ణ అవగాహన ఉండాలని, ఆ దిశగా మన నైపుణ్యతను పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత,సిబ్బంది సరస్వతి,స్పందన,మల్లిక,విజయ్ కుమార్,సుధీర్,సుకన్య, మౌనిక,లాలయ్య,జయ,శారద, అనిత, దుర్గారావు,శాంతమ్మ, కళ్యాణి తదితరులు ఉన్నారు.

## స్థానిక ఎన్నికలపై కసరత్తు

**మొదటిపేజీ తరువాయి..**

కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణకు ఆదేశించింది. ఇదిలావుంటే తెలంగాణ కేబినెట్ సమావేశం ఆగస్టు 29న మద్యాహ్నం 3:30గంటలకు జరగనుంది. సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ అధ్యక్షతన ఈ భేటీ- జరగనుంది. బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీ సమావేశాల తేదీ ఖరారు, సర్పంచ్ ఎన్నికలు,కాళేశ్వరం నివేదికపై ప్రధానంగా ఈ భేటీ-లో చర్చించనున్నారు. ముఖ్యంగా అందరు ఎదురు చూస్తోన్న పంచాయతీ ఎన్నికల నిర్వాహణపై ఈ కేబినెట్ భేటీలో క్లారిటీ రానుంది. సెప్టెంబర్ 30 లోపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతంరిజర్వేషన్లు కల్పించే బిల్లు, పంచాయతీ రాజ్ చట్ట సవరణ ఆర్డినెన్స్ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండటంతో రిజర్వేషన్లపై ఇప్పటికే న్యాయ నిపుణుల సలహా తీసుకుంది సబ్ కమిటీ-. ఆగస్టు 28 లోపు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనుంది . సబ్ కమిటీ- ఇచ్చే నివేదికపై కేబినెట్ లో చర్చించి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనుంది.

## 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

**మొదటిపేజీ తరువాయి..**

సంస్థల ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే బిసి రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై మరోమారు చర్చించే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాల్లో కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు- తెలుస్తోంది. ఈ సమావేశాల్లోనే సభ్యులందరికీ కమిషన్ రిపోర్ట్‌ను ప్రభుత్వం అందించనుంది. కాగా, అసెంబ్లీ సమావేశాలు 5 రోజుల పాటు- నిర్వహించే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. అయితే దీనిపై అధికార ప్రకటన వెలువడాల్సి ఉంది.

## బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర

**మొదటిపేజీ తరువాయి..**

పలువురు మంత్రులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఆర్జేడీనేత తేజస్వి యాదవ్, ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులతో పాటు నేతలంతా కారు పైకప్పుపై కూర్చుని ప్రజలకు అభివాదం చేశారు.



ఒకరోజు విరామం తీసుకున్న వోట్ అధికార్ యాత్ర మంగళవారం తిరిగి ప్రారంభమైంది. ఆదివారం అరారియాలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీమాట్లాడుతూ..బీహార్‌లోని అన్ని భారత కూటమి నియోజకవర్గాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఐక్యంగా పనిచేస్తున్నాయన్నారు. మంచి ఫలితాలుంటాయని చెప్పారు. ప్రతిపక్ష కూటమిలోని అన్ని నియోజకవర్గాలు ఐక్యంగా పనిచేస్తున్నాయి. మేం సైద్ధాంతికంగా,రాజకీయంగా కలుపుకుపోతున్నామన్నారు. పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ పోతున్నామన్నారు. బీహార్ ఎన్నికల సందర్భంగా ఇండియా కూటమి త్వరలో మేనిఫెస్టోను విడుదల చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు.

## ఓట్ చోరీపై ఎందుకు చర్చించలేదు

హైదరాబాద్,ఆగస్ట్26(ప్రజాజ్యోతి): ఓ కార్పొరేటర్ లా బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఓటు- చోరిపై పార్లమెంట్ లో చర్చకు పట్టుబట్టామని అన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై చామల కౌంటర్ ఇచ్చారు. ఓటు- చోరీ జరగకపోతే చర్చ ఎందుకు జరపలేదని ప్రశ్నించారు. బిహార్ లో 65 లక్షల ఓట్లు- తొలగించారని చెప్పారు. చర్చ జరిగితే ఎవరు దొంగ అనేది తెలుస్తుందని చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఓటు చోరీ గురించి టీ-పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడితే దానికి సంబంధం లేకుండా బండి సంజయ్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ ఓటు- చోరీ మీద క్లియర్‌గా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని గుర్తు చేశారు. బెంగళూరులో దొంగ ఓట్ల గురించి కూడా చెప్పామని పేర్కొన్నారు. దీనిపైన పార్లమెంట్లో చర్చ చేయాలని పట్టుపట్టామని చెప్పుకొచ్చారు. నిజంగా ఓటు చోరీ జరగకపోతే చర్చ జరపాలి కదా.. ఎందుకు జరపలేదని ఆయన ప్రశ్నించారు. మీరు కూడా హౌస్‌లోనే ఉన్నారు కదా అంటూ బండి సంజయ్‌ని నిలదీశారు. ఒకవైపు చర్చ కోసం తాము పట్టుబడుతుంటే.. మరోవైపు స్పెషల్ ఇంటెన్షన్ రివ్యూ ద్వారా బిహార్లో 65 లక్షల ఓట్లు- తొలగించారని చామల ఆగ్రహం వ్యక్తం చేశారు. బిహార్ రాష్ట్రంలో ఎలాంటి ప్రజా లెక్కలు నిర్వహించకుండా.. మైనారిటీ-, క్రిస్టియన్ల ఓట్లని తొలగించారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. బీజేపీకి ఆ ఓట్లు- పడవనే వాటిని తీసేశారని ధ్వజమెత్తారు. చర్చ చేస్తే దొంగలేవరో బయటపడుతుందని.. కనీసం చర్చ కూడా చేయకుండా ఇలాంటి మాటలు మాట్లాడుతారని మండిపడ్డారు.

# ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కలిసి శ్రమిద్దాం..

### జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం (కలెక్టరేట్), ఆగస్టు 26 (ప్రజాజ్యోతి): జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో మంగళవారం జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా రోడ్డు భద్రతకు సంబంధించి, తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత శాఖ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మోటారు వాహనాలు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రమాదాల భారిన పడిన వారి కుటుంబ సభ్యులు అనాధలవుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య తగ్గించడానికి పోలీసులు, ఆర్అండ్‌బీ, వైద్యశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి, జైలు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించేలా చూడాలన్నారు. వీటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పోలీసు శాఖను ఆదేశించారు.జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు రబ్బరు వేగ నియంత్రికలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని రవాణాశాఖను ఆదేశించారు. రహదారుల కూడళ్లు, ధాబాలు, రెస్టారెంట్లలో సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అన్ని శాఖలు కలిసి సమన్వయంతో శ్రమిద్దామని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ భద్రాచలం చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఈ ఈ కొత్తగూడెం వెంకటేశ్వర్లు, డిఈ నాగేశ్వరావు, ఎన్ పి డిసి ఎల్ ఎస్. ఇ, మహేందర్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఇల్లందు శ్రీకాంత్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్టీవో వెంకటరమణ, కొత్తగూడెం నేషనల్ హైవే డి ఈ శైలజ, మెడికల్ డిపార్ట్మెంట్ వీరబాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ వాహనరంగంలోకి మారుతి




**మొదటిపేజీ తరువాయి..**

ఇది ప్రత్యేకమైన రోజు. ఇక్కడ ఉత్పత్తి కానున్న కార్లు 100 దేశాలకు ఎగుమతి కానున్నాయని ఈ కార్యక్రమానికి ముందు మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇ-విటారా తొలికారు యూకేకు ఎగుమతి కానుంది. తొషిబా, డెన్సో, సుజుకీసంస్థల భాగస్వామ్యంతో ఆ ప్లాంట్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ తయారుకానున్నాయి. దాంతో 80 శాతం బ్యాటరీ దేశీయంగా సిద్ధం కానుంది. ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ తన తొలి విద్యుత్ కారు ఇ-విటారా జనవరిలో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఈ కారును 100కు పైగా దేశాలకు ఎగుమతి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా భారత్‌ను గ్లోబల్ ప్రొడక్షన్ హబ్‌గా తీర్చిదిద్దాలనుకుంటున్నట్లు సుజుకీ మోటార్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తొషిహిరో సుజుకీ అప్పుడు వెల్లడించారు. మారుతీ సుజుకీ ఇ-విటారా రెండు బ్యాటరీ ఆప్షన్లతో వస్తోంది. 49 కిలోవాట్ అవర్ బ్యాటరీతో వస్తున్న కారు 144 హెచ్‌పీ శక్తిని, 189 కప టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 61÷ఔర బ్యాటరీ 174 బీహెచ్‌పీని 189 కప టార్క్‌ను విడుదల చేస్తుందని తెలుస్తోంది. అతిపెద్ద బ్యాటరీ వేరియంట్ 500 కిలోమీటర్లకు పైగా రేంజ్ ఇస్తుందని కంపెనీ ప్రదర్శించిన వీడియోలో పేర్కొంది. భారత్‌లో ఇ-విటారా తయారీకి రూ.2,100 కోట్లు- వెచ్చించినట్లు- మారుతీ సుజుకీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ హిసాషి టకేయుచి గతంలో తెలిపారు. మారుతీ సుజుకీ ఈవీలు కొనుగోలు చేసేవారికి స్మార్ట్ హోమ్ ఛార్జర్, ఇన్‌స్టలేషన్ సపోర్ట్‌ను అందించనున్నట్లు- తెలిపారు. తొలిదశలో 100 ప్రధాన నగరాల్లో ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయాలను అందించనున్నట్లు- వివరించారు. ప్రతి 5-10 కిలోమీటర్లకు మారుతీ సుజుకీ ఛార్జింగ్ పాయింట్లను అందుబాటు-లోకి తేనున్నట్లు- చెప్పారు.

## వైష్ణోదేవి యాత్ర నిలిపివేత

**కొండచరియలు విరిగి ఐదుగురు దుర్మరణం**

జమ్మూ,ఆగస్ట్26(ప్రజాజ్యోతి): భారీ వర్షాలు మాతా వైష్ణోదేవి యాత్రకు ఆటంకంగా నిలిచాయి. సోమవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో వైష్ణోదేవి యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. తొలుత తీవ్రమైన వర్షపాతం కారణంగా హిమకోటి మార్గాన్ని మూసివేశారని, వాతావరణ పరిస్థితిలో మార్పులేకపోవడంతో కొద్ది గంటల సేపు యాత్రను సస్పెండ్ చేయాలని శ్రీమాతా వైష్ణోదేవి ఆలయ బోర్డు నిర్ణయించిందని అధికారులు తెలిపారు. జమ్ముకశ్మీర్ రాష్ట్రంపై వరుణుడు ప్రతాపం చూపిస్తున్నాడు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తీవ్రంగా కష్టాలు పడుతున్నారు.

## గవర్నర్లకు విచక్షణాధికారం

**మొదటిపేజీ తరువాయి..**

రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీం ధర్మాసనం అభిప్రాయంతో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఏకీభవించారు. బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. బిల్లులను 3 నెలల గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించాలంటూ గతంలో జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై దుమారం రేగింది. దీంతో రాష్ట్రపతి దౌపది ముర్ము 12 సందేహాలను లేవనెత్తారు. రాజ్యాంగంలో లేని అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఇవ్వగలదని అపెక్స్ కోర్టుకు 12 ప్రశ్నలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సీజైఐ బీఆర్ గవాయ్, న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్‌నాథ్, పీఎస్ నరసింహా, ఏఎస్ చందూర్‌కర్‌తో కూడిన రాజ్యాంగ ధర్మసనం మంగళవారం నాడు విచారణ జరుపుతోంది.

## ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుంది

**బీజేపీ మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు**

**జన్నారం,ఆగస్టు26(ప్రజాజ్యోతి)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని జన్నారం మండల బిజెపి అధ్యక్షుడు గుండవరపు మధుసూదన్ రావు అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు మంగళవారం రోజున మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ గా వెళ్లి తహశీల్దార్ రాజా మనోహర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి కేవలం కొందరి మాత్రమే చేసి రైతులను మోసం చేసిందన్నారు

ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్క రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మహిళలకు నెలకు 2500 ,కౌలు రైతులకు ఏడాదికి 12,500 కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం వంటి అనేక హామీలు ఇచ్చి పేద ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి మరియు 133 కెవి లైన్, మహాలక్ష్మి పథకం, నిరుద్యోగ భృతి మరియు మండలంలోని రోటి గూడ బండ ఒర్రె వద్ద కొత్తగా బ్రిడ్జి నిర్మించాలని, జన్నారం నుంచి కవ్వాల్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని, బాదం పెల్లి కల్వర్ట్, చింతగూడెం లక్ష్మీదేవి రోడ్డు, మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం, ఇరువైపులా డ్రైనేజీ ,అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చ వరకు బిజెపి పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కొంతం శంకరయ్య,మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్,జగన్,నాయకులు జిల్లా ఎస్టీ మోర్చ అధ్యక్షులు అజ్మీరా బద్రి నాయక్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్ యాదవ్,మండల ఎస్టీ మోర్చ అధ్యక్షులు బోడ తిరుపతి,ప్రధాన కార్యదర్శి ప్రహ్లాద్,జిల్లా నాయకులు గోలి చందు,శక్తి కేంద్రం ఇన్చార్జి భూక్యా సదాసింగ్,మాజీ మండల అధ్యక్షులు మందపల్లి వీరచారి,దేవునిగూడెం బూత్ అధ్యక్షులు కందుల రమేష్,పట్టణ అధ్యక్షులు రాగుల సూర్యం,రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967